నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

visit us @ http://epaper.suryaa.com
సంపుటి 12 | సంచిక 85
గురువారం | 24 జనవరి 2019 | హైదరాబాద్
| పేజీలు 12+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ విళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, హేమంత రుతువు, పుష్యమాసం, బహుళ పక్ష తిథి : చవితి రా.2.36, నక్షత్రం. పుబ్బ రా.11.54, వర్జ్యం ఉ.8.57 నుంచి 10.27 వరకు
రాహుకాలం: మ.1.30 నుంచి 3.00 వరకు, దుర్ముహూర్తం: ఉ.10.00 నుంచి 10.48 వరకు తిరిగి మ.2.48 నుంచి 3.36 వరకు, సూర్యోదయం : ఉ.6.38 గం; సూర్యాస్తమయం: సా.5.53

ప్రియాంకా గాంధీ వచ్చేశారు

సంబరాల్లో కాంగ్రెస్ శ్రేణులు

యూపి జనరల్ సెక్రటరీగా ఇందిర మనవరాలు



- జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ • ప్రియాంకా గాంధీకి యూపీ బాధ్యతలు • వచ్చే నెల బాధ్యతల స్వీకరణ • సింధియా, వేణుగోపాల్‌కూ పదవులు • ప్రతి దశలో తోడుగా ఉంటా • అభినందించిన భర్త రాబర్ట్ వాద్రా • భారత రాజకీయాల్లో ఎంతగానో ఎదురు చూసిన ఘడియ వచ్చేసింది • ప్రియాంక పొలిటికల్ ఎంట్రీపై ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకునే అవకాశం ఉంది • 'ప్రియాంక' ఆగమనంపై ప్రశాంత్ కిషోర్

వివరాలు లోపలి పేజీల్లో

కాంగ్రెస్ బడుగు బాట

- క్రొంగొత్త ఆశ • ఓబీసీల్లో ఆశలు పెంచుతున్న కాంగ్రెస్? • పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో బీసీలకు వరాలు • జనాభా ప్రకారం 52 శాతం ఇచ్చేలా వ్యూహం • రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదనను స్వాగతిస్తున్న బీసీలు • ఎస్సీ, ఎస్టీలకు లేని క్రీమీలేయర్ బీసీలకే ఎందుకు? • 7 దశాబ్దాల పాలనలో రాజ్యాధికారంలో దక్కని వాటా • రాజకీయ రంగంలో 14 శాతం దాటని ప్రాతినిథ్యం • అన్ని రంగాలలో వివక్షకు గురవుతున్న బడుగులు • చట్ట సభలలో రిజర్వేషన్లు పెంచాలని బీసీల డిమాండ్



దేశంలోని ఓబీసీలకు విద్యా, ఉద్యోగ రంగాలలో 52శాతం రిజర్వేషన్ అమలు చేసేలా కాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మంగా ముందుకు సాగుతున్నట్లు తెలుస్తున్నట్లు రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. ఒక వైపు అగ్రకుల పేదలకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ తీసుకున్న నిర్ణయానికి ధీటుగా కాంగ్రెస్ పార్టీ ఓబీసీలను తన ఖాతాలో వేసుకునేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు సమాచారం. బీజేపీ ఓటు బ్యాంకును దెబ్బతీసేలా కాంగ్రెస్ కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిసిన లీకుల సమాచారం బీసీల్లో ఆశలు రేపాయి.



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఒక వేళ కాంగ్రెస్ పార్టీ ఓబీసీల రిజర్వేషన్లు పెంచేందుకు సిద్ధపడితే.. వచ్చే ఎన్నికలల్లో తాము ఆ పార్టీకి అండగా ఉంటామని బీసీలు స్పష్టం చేస్తున్నారు. కాగా.. దేశానికి స్వాతంత్రం వచ్చి 7 దశాబ్దాలు గడిచిపోయినా.. బడుగులకు రాజ్యాంగ కల్పించిన హక్కులు దక్కడం లేదు. జనాభాలో అధిక శాతం గల బడుగు, బలహీన వర్గాల ప్రజలు విద్యా, ఉద్యోగ, రాజకీయ, పారిశ్రామిక, న్యాయ వ్యవస్థలో నేటికీ అట్టడుగు రంగాలలో కొనసాగడం పాలకుల కుట్రలకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వంలోని ఉద్యోగ రంగంలో 12 శాతం, రాజకీయ రంగంలో 14శాతం ప్రాతినిధ్యం దాటలేదంటే మనది ప్రజాస్వామ్య దేశమేనా అనే సందేహం కలుగ తప్పదు. బీసీల అనేక పోరాటాల ఫలితంగా విద్యా, ఉద్యోగ రంగాలలో బీసీలకు 27శాతం రిజర్వేషన్ ఫలితాలు దక్కుతున్నాయి. ఓబీసీ, ఎస్సీ, ఎస్టీలకు కలిపి మొత్తం 49.5శాతం రిజర్వేషన్లు అమలు చేయబడుతున్నాయి. తాజాగా

మోడీ ఎత్తులకు కాంగ్రెస్ పై ఎత్తులు

- 2019 ఎన్నికలల్లో అధికారంలో వస్తే ఓబీసీలకు 52 శాతం రిజర్వేషన్ • రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీం కోర్టు • ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం రిజర్వేషన్లు 49.5

టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలనే
కాపీ కొట్టిన బాబు



- చంద్రబాబువన్నీ ఆపద మొక్కులే
- ఆధిపత్య ధోరణి ప్రదర్శిస్తున్న కొన్ని మీడియాసంస్థలు
- ఇప్పటికైనా ఆభావన వీడితే మంచిది
- టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు • ఎమ్మెల్యే క్రాంతికిరణ్‌కు కేటీఆర్ ఘనసన్మానం

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడివన్నీ ఆపద మొక్కులేనని టీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ఎద్దేవా చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలను చంద్రబాబు కాపీ కొట్టారని విమర్శించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ఏం చేస్తే అవి తాను చేస్తే గెలుస్తానని చంద్రబాబు అనుకుంటున్నారన్న కేటీఆర్, చిత్తశుద్ధి లేని శివపూజలు చేస్తే ఏం ఒరిగేది లేదన్నారు. ఆంధ్రా ప్రజలు, అక్కడి జర్నలిస్టులు తెలివైనవారని, చైతన్యవంతులంటూ కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి ఐదేళ్లు అవుతున్నప్పటికీ కొన్ని పత్రిక, మీడియా సంస్థలు ఇంకా ఆ భావజాల అధిపత్యాన్ని ప్రదర్శిస్తూనే ఉన్నాయంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్‌ను తెలంగాణ

మిగతా 6లో



న్యూజిలాండ్‌పై ఘనవిజయం



- న్యూజిలాండ్‌లో బోణీ కొట్టిన టీమిండియా • కివీస్ చిత్తు • 157 పరుగులకు ఆలౌట్ అయిన న్యూజిలాండ్ • 4 వికెట్లు కూల్చిన కుల్దీప్ యాదవ్ • 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ధావన్ • ఐదు మ్యాచ్‌ల సీరీస్‌లో 1-0తో ఆధిక్యం • మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా మొహమ్మద్ షమీ

వివరాలు 12లో

పదిహేడేళ్లకే హిమాలయాల్లోకి

ఏటా ఐదు రోజులు అడవిలో ఒంటరి జీవితం : నరేంద్ర మోడీ

- నా వ్యక్తిత్వ నిర్మాణానికి ఇది ఎంతో ఉపయుక్తమయ్యేది • ఇందు కోసం స్వచ్ఛమైన నీరు ఉన్న నిర్మానుష్య ప్రాంతాన్ని ఎంచుకునేవాడిని • బిజీ జీవితానికి దూరంగా గడపడం హాయిగా ఉండేది

ఏటా దీపావళి సందర్భంగా ఐదు రోజుల పాటు అడవిలోని నిర్మానుష్య ప్రాంతంలో ఒంటరిగా గడిపేవాడినని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. యువకుడిగా ఉన్నప్పుడు తన వ్యక్తిత్వ నిర్మాణానికి ఈ చర్య ఎంతో ఉపయుక్తమయ్యేదని అన్నారు. ఓ సామాజిక మాధ్యమానికి ఇంటర్వ్యూ ఇచ్చిన మోడీ తన జీవితంలోని పలు ఆసక్తికర అంశాలను వెల్లడించారు. పదిహేడేళ్ల వయసులోనే రెండు సార్లు హిమాలయాలకు వెళ్లివచ్చినట్లు మోడీ తెలిపారు. 'ఈ తరానిది తీరికలేని జీవితం.



న్యూఢిల్లీ : కానీ ఈ జీవితానికి కాస్తంత విరామం ఇచ్చి కొంత సమయం మీతో మీరు గడిపితే అది జీవితానికి ఎంతో ఉపయోగపడుతుంది. అప్పుడే మీరు నిజమైన ప్రపంచంలో జీవించగలుగుతారు. మీ గురించి మీకు తెలుస్తుంది. నమ్మకం పెరుగుతుంది' అని యువతకు ఆయన సలహా ఇచ్చారు. 'నేను అడవిలోకి వెళ్లే ముందు స్వచ్ఛమైన నీరు లభించే ప్రాంతాన్ని ఎంచుకునే వాడిని. అక్కడ గడిపే ఐదు రోజులకు అవసరమైన ఆహారం తీసుకుని వెళ్లేవాడిని. అక్కడికి వెళ్లిన తరువాత మరో ప్రపంచంలోకి వెళ్లిపోయే వాడిని' అని తెలిపారు. దినపత్రికలు, రేడియో వంటి సదుపాయాలేవీ లేని ప్రాంతంలో ప్రశాంతమైన జీవితాన్ని గడపడం చాలా హాయినిచ్చేదని చెప్పారు. ఇలా జీవించినప్పుడు ఇతరులు మన గురించి ఏమనుకుంటున్నారో తెలుసుకోవచ్చని అన్నారు. అందరిలోనూ ఏదో ఒక ప్రత్యేకత ఉంటుందని, దానిని నిరూపించుకోవాలి తప్ప ఎవరో వచ్చి ఏదో చేస్తారని ఎదురు చూడడం

మిగతా 6లో

ఆర్థిక బాధ్యతలు పియుష్‌కు



- గోయల్‌కు తాత్కాలికంగా ఆర్థిక శాఖ • రాష్ట్రపతి ఉత్తర్వు జారీ
- వైద్య చికిత్స కోసం యుఎస్‌లో జైట్లీ

న్యూఢిల్లీ : రైల్వే శాఖ మంత్రి పీయూష్ గోయల్‌కు బుధవారం ఆర్థిక మంత్రిత్వశాఖ బాధ్యతలను అదనంగా అప్పగించారు. ఆర్థిక శాఖ మంత్రి అరుణ్ జైట్లీ వైద్య చికిత్స కోసం అమెరికాలో ఉన్న కారణంగా ఈ మార్పు చోటు చేసుకున్నది. ఫిబ్రవరి 1న మధ్యంతర బడ్జెట్‌ను ప్రతిపాదించేందుకు

మిగతా 6లో

అంతే ఇంతే!



రాహుల్ కన్నా ప్రియాంకను నమ్ముకోవడమే బెటరేమో



వేద ప్రతిధ్వని

- సంప్రదాయబద్ధంగా సహస్ర మహా చండీ యాగం • చతుర్వేదాలను పారాయణ చేస్తున్న రుత్విక్కులు • పాల్గొన్న కేసీఆర్ దంపతులు • చండీమాత పూజలు చేస్తున్న పండితులు

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: మూడవరోజు సహస్ర మహా చండీ యాగం ఉదయం 8 గంటలకు ప్రారంభమైంది. ముఖ్యమంత్రి కే చంద్రశేఖరరావు దంపతులు ఇతర కుటుంబ సభ్యులు చేరుకొని సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. మొదట రాజశ్యామల మంటపానికి చేరుకొని అమ్మవారికి తొలి పూజ చేశారు. మహాకాళి, మహాసరస్వతి, మహాలక్ష్మి పూజలు నిర్వహించారు. బ్రహ్మ స్వరూపిణి మంటపంలో పూజలు చేశారు. దివ్య వేదోక్త మంత్రపుష్పం సమర్పయామి అని వేదపండితుల మంత్రోచ్ఛరణ జరుపుతుండగా సీఎం దంపతులు అమ్మవారికి అభిషేకం చేశారు. నవగ్రహ పూజలు నిర్వహించారు. వేద పారాయణ చతుర్వేద పారాయణంమంటపం లో ప్రార్థనలు చేశారు. సూర్య నమస్కారాలు చేశారు . సహస్ర మహా చండీ పారాయణ మంటపంలో చండీమాత పూజలు నిర్వహించారు. మహారుద్ర మంటపంలో రుద్రహవనం, రుద్రపారాయణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు , పలువురు నాయకులు పాల్గొన్నారు.



ఏపీఎస్ఆర్టీసీలో సమ్మె సైరన్

- ఫిబ్రవరి 6 నుంచి బస్సులు బంద్
- సమ్మెలో పాల్గొననున్న 52 వేల మంది • నిర్ణయం తీసుకున్న కార్మిక సంఘాల జెఏసి • 15-20 శాతం ఫిట్‌మెంట్ కోరుతున్న సిబ్బంది
- ప్రజల ముందు ఇబ్బందులు

వివరాలు 6లో

వైఎస్ జగన్‌పై కేసులో
ఎన్ఐఏ చార్జిషీట్



- 22 పేజీలతో అభియోగపత్రం
- విచారణకు సిట్ సహకరించడం లేదని వాదన • ఎన్ఐఏ విచారణపై హైకోర్టులో కేసు నడుస్తుందన్న సిట్
- ఎన్ఐఏ మరో చార్జ్‌షీట్ వేసే చాన్స్

2లో

హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి : ఎస్కే జోషి

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: హరితహారం పేరుతో నాటుతున్న మొక్కలు, అభివృద్ధి చేస్తున్న అర్బన్ ఫారెస్ట్ పార్కులు ప్రకృతి పునరుజ్జీవనం కిందకు వస్తాయని, ఇందులో పాల్గొనే శాఖలు, సిబ్బంది వందశాతం కమిట్ మెంట్ తో పనిచేయాలని చీఫ్ సెక్రటరీ ఎస్.కే. జోషి పిలుపునిచ్చారు. ఈయేడాది వర్షాకాలంలో మొదలు పెట్టాల్సిన ఐదవవిడత హరితహారం రాష్ట్ర స్థాయి స్టీరింగ్ కమిటీ సమావేశం సచివాలయంలో చీఫ్ సెక్రటరీ అధ్యక్షతన జరిగింది. ప్రస్తుత తరంలో పాటు, రానున్న తరాలు కూడా ఆరోగ్యకరమైన వాతావరణంలో పెరగాలన్న మంచి ఆశయంతో ముఖ్యమంత్రి తెలంగాణకు హరితహారం మొదలుపెట్టారని, దానిని విజయవంతం చేయాల్సిన బాధ్యత సమాజంలో ప్రతీ ఒక్కరిపైనా ఉందన్నారు చీఫ్ సెక్రటరీ. అందుకే ఈయేదాది వంద కోట్ల మొక్కలు నాటే భారీ లక్ష్యాన్ని సీ.ఎం పెట్టారని అందుకనుగుణంగా శాఖలు, ఉద్యోగులు పనిచేయాలన్నారు. అటవీ, పంచాయితీ రాజ్, మున్సిపల్, జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ పరిధిలో నర్సరీల సంఖ్య పెంచటం, వంద కోట్ల మొక్కల పెంపకంపై శాఖల వారీగా చీఫ్ సెక్రటరీ ఆరాతీశారు. తెలంగాణ వాతావరణం, భూములకు అనుకూలమైన మొక్కలు నాటితేనే ఫలితాలు మెరుగ్గా ఉంటాయని, ఇండ్లలో పెంచే మొక్కలకు ఈ సారి అధిక ప్రాధాన్యతను ఇస్తూనే, నీడ, పండ్లనిచ్చే జాతి మొక్కలపై దృష్టి పెట్టాలన్నారు. రహదారుల వెంట నాటే పెద్ద మొక్కలను అటవీ శాఖ ప్రత్యేకంగా పెంచాలని సూచించారు. 12, 751 గ్రామ పంచాయితీలకు గాను, ఇప్పటికే 2,206 గ్రామాల్లో అటవీ శాఖ నర్సరీలు ఉన్నాయని, మిగతా 10,545 పంచాయితీల్లో 9,868 పరిధిల్లో నర్సరీల ఏర్పాటు వేగవంతం అయిందని పంచాయితీ రాజ్ ముఖ్య కార్యదర్శి వికాస్ రాజ్ వెల్లడించారు. అలాగే ప్రతీ పట్టణ ప్రాంతంలో కూడా వార్డులు, డివిజన్ కు ఒకటి చొప్పున నర్సరీల ఏర్పాటు పూర్తికావాలని, పెరిగిన కాలుష్య కారకాలను తట్టుకునేందుకు, పట్టణ ప్రాంతాల్లో పచ్చదనం పెంపుకు ఐదో విడతలో అత్యధిక ప్రాధాన్యతను ఇవ్వాలని చీఫ్ సెక్రటరీ చెప్పారు.



మోడీ ఎత్తులకు కాంగ్రెస్ పై ఎత్తులు

- 2019 ఎన్నికలలో తాము అధికారంలో వస్తే.. ఎన్నికల మేనిఫెస్టోలో ఓబీసీలకు 52 శాతం రిజర్వేషన్ ?
- రిజర్వేషన్లు 50 శాతానికి మించరాదన్న సుప్రీం కోర్టు
- ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం అమలు చేస్తున్న రిజర్వేషన్లు 49.5
- అగ్రకుల పేదలకు మరో పది శాతం రిజర్వేషన్ అమలు చేసిన కేంద్రం
- తాజాగా 59.5 శాతం దాటిన రిజర్వేషన్ శాతం
- మరో 25 శాతం రిజర్వేషన్ పెంచడం సాధ్యమేనా ?
- జనాభా ప్రాతిపదికన వర్తింప జేస్తామని ప్రకటించే అవకాశం
- ఎస్సీ, ఎస్టీ తరహాలో రిజర్వేషన్ల పెంపుపై కసరత్తు
- బీజేపీ ఓటు బ్యాంకు దెబ్బతీసేలా కాంగ్రెస్ వ్యూహం
- అగ్రకుల కోటాకు దీటుగా ఓబీసీలకు కాంగ్రెస్ వల
- వచ్చే సార్వత్రిక ఎన్నికలల్లో గెలుపే లక్ష్యంగా పావులు కదుపుతున్న కాంగ్రెస్



హైదరాబాద్, మేజర్ న్యూస్: వచ్చే 2019 సార్వత్రిక ఎన్నికలల్లో గెలుపే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పావులు కదుపుతున్నట్లు తెలిసింది. ప్రధాని నరేంద్ర మోడీ అగ్రకుల పేదలకు విద్యా, ఉద్యోగ రంగాలలో పదిశాతం రిజర్వేషన్ కల్పిస్తూ తీసుకున్న నిర్ణయానికి ధీటుగా..దేశ జనాభాలో అధిక శాతం గల బడుగు, బలహీన వర్గాలను తన ఖాతాలో వేసుకునేలా వ్యూహాలను రచిస్తున్నట్లు సమాచారం. ఓబీసీలకు 52శాతం రిజర్వేషన్ అమలు చేయడం సాధ్యం కాదని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎందుకంటే సుప్రీం కోర్టు రిజర్వేషన్లు 50శాతానికి మించి ఇవ్వరాదని గతంలోనే తీర్పునిచ్చింది. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు ప్రస్తుతం అమలు చేస్తోన్న రిజర్వేషన్లు 49.5శాతం. తాజాగా కేంద్ర ప్రభుత్వం అగ్రకుల పేదలకు 10శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తీసుకున్న నిర్ణయంతో మొత్తం రిజర్వేషన్లు 59.5శాతానికి పెరిగాయి. ఇక ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ఓబీసీలకు జనాభా ప్రకారం రిజర్వేషన్ల శాతం పెంచేందుకు ముందుకు సాగున్న నేపథ్యంలో భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఓబీసీ రిజర్వేషన్ల పెంపును బీసీలు స్వాగతిస్తుండగా.. వైరి వర్గాలు వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఓబీసీలకు మరో 25శాతం రిజర్వేషన్లు పెంచాలని భావిస్తే..మొత్తం రిజర్వేషన్ల శాతం 84.5శాతానికి పెరుగనున్నాయి. ఈ రిజర్వేషన్ల అమలు సాధ్యాసాధ్యాలపై కాంగ్రెస్ పార్టీ మల్లగుల్లాలు పడుతున్నట్లు తెలిసింది.

అగ్రకులాలలోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెడుతామని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు రెండు సభలలో ఆమోదించారు. అగ్రకులాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సిద్ధాంతానికి వ్యతిరేకం. రిజర్వేషన్లు పెట్టడానికి ప్రాతిపదిక సామాజిక వెనుకబాటుతనమే తప్ప ఆర్థిక ప్రతిపాదిక కాదు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలనం పథకం కాదు. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం అనేది రాజ్యాంగ మౌలిక విలువలకు సూత్రాలకు విరుద్ధమైన అంశం. సామాజిక వివక్షతకు చిన్నచూపుకు గురవుతున్న కులాలకు అధికారం ఇచ్చి సామాజిక హోదా పెంచాలనే లక్ష్యంతో పెట్టిన రిజర్వేషన్లు నేడు రాజకీయ నాయకుల చేతిలో గురితప్పింది. పవిత్ర ఆశయం దారి తప్పింది. రాజకీయ నాయకులకు ఓట్ల వర్షం కోసం వాడుకునే సాధనంగా దిగజారింది. పైగా ఇది సిద్ధాంత బలంతో పోరాడే బి.జె.పి లాంటి జాతీయ పార్టీ తన మౌలిక విలువలకు తిలోదకాలు ఇచ్చి కాదేదీ ఓట్ల కనర్హం అనడం తగదు. ఇది ఎదుగుతున్న సమాజాలో చేయవలిసిన పనికాదు. ఈ సున్నితమైన రిజర్వేషన్ల అంశాన్ని బి.జె.పి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుంది అనేది నిర్వివాదమైన అంశం. ఎందుకంటే, అసలు ఉద్యోగాల రికట్ మెంట్ లేదు. 14 లక్షల ఉద్యోగ ఖాళీలు ఉన్న భర్తీ చేయడం లేదు. ఇంకో కోణం నుంచి చూస్తే ఇది రిజర్వేషన్లు మౌలిక సిద్ధాంతం విరుద్ధమైన అంశం. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం వలన రిజర్వేషన్ల మౌలిక లక్ష్యాన్ని దెబ్బతీయడమే కాక, రిజర్వేషన్ల పరిధి విస్తరిస్తుంది. దీనివల్ల ప్రతిభకు అన్యాయం జరుగుతుంది. రిజావేషన్లకు ఒక ప్రతిపాదిక అంటూ లేకుండా పోతుంది. సమాజంలో అసంతృప్తి గురవుతున్న వర్గాలకు ఓట్ల కోసం ఏదో ఒక ఎర వేయడం ప్రభుత్వానికి ఉండవలసిన లక్షణం కాదు. సిద్ధాంతాల వాస్తవాల ప్రతిపాదిక కార్యక్రమాలు ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీలకు రిజర్వేషన్లు పెట్టడానికి సిద్ధాంతపరమైన పునాది ఉంది. కుల వ్యవస్థతో ముడిపడి ఉన్న మన భారతీయ సమాజం లో మొదట కులాన్ని నిర్మూలించడానికి ఎలాంటి నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు జరగలేదు. కనీసం కులాల మధ్య ఉన్న అంతరాలు నిర్మూలించడానికి చర్యలు తీసుకోలేదు. మొదట కులం నిర్మూలించి ఆ తర్వాత కుల వ్యవస్థతో వచ్చిన అసమానతలను రూపుమాపి అందరికీ ప్రతిభ అభివృఎద్ధితో కూడిన సమాన అవకాశాలు కల్పించి అవసరమైన ఆర్థిక సామాజిక మార్పును తీసుకు రావడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 71 సంవత్సరాల కాలంలో ఘోరంగా విఫలమయ్యాయి.

రిజర్వేషన్లను మానవీయ మరియు సామాజిక కోణం నుంచి చూడవలసిన అంశం. రాజ్యాంగ ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాలలో ప్రాతినిథ్యం లేని కులాలకు, అలాగే సామాజికంగా వెనుకబడినతనం ప్రతిపాదికగా రిజర్వేషన్లు పెట్టాలి. అనేక కమిషన్లు కుడా ఇదే భావన వ్యక్తం చేశాయి. అదే విధంగా డజన్ల కొద్ది సుప్రీంకోర్టు తీర్పులు, వందల కొలది హైకోర్టు తీర్పులు కూడా రిజర్వేషన్లకు సాంఘీక వెనుకబాటు తనాన్ని ప్రతిపాదకగా తీసుకోవాలని తీర్పులిచ్చారు. అలంటి ప్రతిపాదికల ఆధారంగా పెట్టవలసిన రిజర్వేషన్లను నేడు రాజకీయ నాయకులు విలువలకు లిలోదకాలు ఇచ్చి ఓట్లు దండుకోవడానికి దీనిని దుర్వినియోగం చేస్తున్నారు. అందులో భాగమే అగ్ర కులాలకు రిజర్వేషన్లు తెరమీదకు వచ్చాయి. అగ్ర కులాలలోని పేదవారికి రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికగా ఇస్తారు.? ఏ ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి వారి జనాభా ప్రకారం ప్రాతినిథ్యం లేదని ఇస్తారా ! లేక సమాజంలో అగ్రకులాల వారికి సామాజిక, గౌరవం లేదని ఇస్తారా ? అనే కోణంలో చూడాలి. ఓట్ల కోసమని విలువలు లేకుండా వ్యవస్థను భ్రష్టుపట్టించే వాగ్దానాలు చేయడం రాజకీయ దివాళకోరుతనమని ధృవపరుస్తుది. నైతిక పతనావస్థను సూచిస్తుంది.

అసలు అగ్ర కులాలలోని పేదవారికి రిజర్వేషన్లు పెట్టడానికి సరయైన ప్రతిపాదికే లేదు. ముఖ్యంగా అంటరానితనం సామాజిక వెనుకబడినతనం, నిరక్షరాస్యత, విద్యారంగంలో వెనుకబడినతనం- కులాన్ని తక్కువ చూపు చూడడం లాంటి లక్షణాలు ఉన్నవారికి ఈ రిజర్వేషన్లు కల్పించాలని రాజ్యాంగంలో స్పష్టంగా ఉంది. అనేక మంది సామాజిక వేత్తలు, బి.సి కమిషన్లు, సుప్రీంకోర్టు హైకోర్టు న్యాయమూర్తుల తీర్పులలో కూడా సామాజిక వెనుకబడిన తనాన్నే ప్రతిపాదిక తీసుకోవాలన్నారు. ఈ పారామీటర్ తో అగ్ర కులాలలోని పేదవారు వస్తే వారిని బి.సి జాబితాలో చేర్చి రిజర్వేషన్లు పెడితే ఎవ్వరికి అభ్యంతరం లేదు. కాని కొత్తగా ఆర్థిక ప్రతిపాదిక తెరమీదకు తెచ్చారు. రాజకీయ ప్రయోజనాలకోసం వాడే సాధనంలో రిజర్వేషన్ వర్గాలకు ఉండవలసిన లక్షణాలు ఎలా ఉంటాయి . అసలు రిజర్వేషన్లు ఎందు పెట్టారు.? వాటి లక్ష్యం ఏమిటి.? రిజర్వేషన్ల వలన పేద వర్గాల ఆర్థిక పరిస్థితి మేరుగుపర్చడమా? లేక ఈ వర్గాల సాంఘీక హోదా పెంచడం ప్రధాన లక్ష్యమా? అనే కోణంలో దీనిని లోతుగా పరిశీలించే సమయం ఆసన్నమైంది.

అలాగే ఉద్యోగాలలో, ప్రభుత్వాదికార పదవులలో, విద్యాసంస్థలలో ప్రాతినిథ్యం లేని కులాలకు వారి జనభా ప్రకారం ప్రాతినిథ్యం కల్పించడానికి రిజర్వేషన్లు పెట్టాలనేది మరో లక్ష్యం. ఎందుకంటే మనది ప్రజాస్వామ్య దేశం. అన్ని కులాలకు భాగస్వామ్యం ఉండాలి. అగ్ర కులాలకు ఉద్యోగాలలో వారి జనాభాకు మించి 5 నుంచి 6 రెట్ల వరకు ప్రాతినిథ్యం కల్పించబడింది. ప్రభుత్వ గణాంకా వివరాలే ఈ వాస్తవాలను తెలుపుతాయి.

మండల్ కమీషన్ నివేదిక ప్రకారం బి.సిలకు గ్రేడ్ 1 స్థాయి ఉద్యోగాలలో 1994 వరకు 2 శాతం దాటలేదు. గ్రేడు 2 స్థాయి ఉద్యోగాలలో 4 శాతం దాటలేదు. అంటే 54 శాతం జనాభా గల బి.సిలకు ఇంత తక్కువ ప్రాతినిథ్యం ఉండడం చూస్తే ఎంత అన్యాయం జరిగిందో స్పష్టంగా తెలుస్తుంది. అలాగే దేశ జనాభాలో మైనార్టీలు పోగా అగ్ర కులాల వారు 15 శాతం మాత్రమే ఉంటారు. ప్రభుత్వం నియమించిన మండల్ కమీషన్ కాక కాలేల్కర్ కమీషన్ రిపోర్టుల ప్రకారం గ్రేడ్ ఉద్యోగాలలో 1980 నాటికీ 89 శాతం ఉండగా 1994 నాటికి వీరి ప్రాతినిథ్యం 80 కు తగ్గింది. ఇటివల కేంద్ర ప్రభుత్వం జరిపిన సర్వేలో లు 15 శాతం, లు 7 శాతం, లు 14 శాతం, అగ్రకులాలు 64 శాతం ఉద్యోగులు ఉన్నట్లు తెలిది. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాలకు 64 శాతం ఉద్యోగులుంటే ఇంకా వీరికి రిజర్వేషన్లా.! ఇక ఉన్నత స్థాయి అదికార పదవులలో మొత్తం 29 గవర్నర్ పదవులు, 21 వాణిజ్య బ్యాంక్ చైర్మన్లు, మేనేజింగ్ డైరెక్టర్ల పదవులన్నీ 100 శాతం అగ్ర కులాలకు దార దత్తం చేయబడినవి. ప్రధానమంత్రి కార్యాలయం, కేంద్ర ప్రభుత్వ కార్యదర్శులు 98 శాతం అగ్రకులాలకే రిజర్వు కాబడి ఉన్నవి. ఇతర ఉన్నత స్థాయి అధికార పోస్టులలో 80 శాతం పోస్తులలో అగ్రకులా వారే ఉన్నారు. ఇక న్యాయ వ్యవస్థలో ముఖ్యంగా సుప్రీంకోర్టు హైకోర్టు జడ్జీలలో బి.సిల ప్రాతినిథ్యం 2 శాతం దాటడం లేదు. సుప్రీంకోర్టు లో 33 ఉండగా మొత్తం అందరు అగ్ర కులాల వారే ! దేశంలోని మొత్తం 749 హైకోర్టు జడ్జీల పదవులలో 39 బి.సిలు, 18 ఎస్.సి, 5 ఎస్.టి లు పోగా మిగతా 687 జడ్జీలు ఉన్నత కులాల వారే ఉన్నారు. ఇక ప్రభుత్వం వ్యవస్థలో భాగమైన మంత్రి వర్గ వ్యవస్థలో ఇంతవరకు కేంద్ర క్యాబినెట్లలో 70 శాతం మంత్రి పదవులు అగ్రకులాలవారే అయ్యారు. అలాగే ముఖ్యమంత్రి పదవులు, చైర్మన్ పదవులు అన్ని అగ్రకులాలకే రిజర్వు చేయబడినవి.

ఇలా న్యాయవ్యవస్థ రాజకీయ వ్యవస్థ, ప్రభుత్వ వ్యవస్థలో 80 శాతం పదవులు అగ్రకులాల వారే పొందారు. పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉంది 80 శాతం పదవులు పొందుతున్నారు. 15 శాతం జనాభా ఉండి 80 శాతం పదవులు పొందుతున్న అగ్రకులాల వారికే రిజర్వేషన్లు ఇవ్వడంలో ఉన్న శాస్త్రీయత ఏమిటి? హేతుబద్దత ఏమిటి ? ఇది చరిత్రను వక్రికరించడమే ! నిజాన్ని నిలువునా పాతర పెట్టడమే అవుతుంది. ఇటివల జరిపిన ఒక సర్వేలో ప్రైవేటు రంగంలోని ఎక్జుక్యుటివ్ ఉద్యోగాలలో 95 శాతం ఉద్యోగాలు అగ్రకులాలు ఉన్నట్లు తెలింది. 15 శాతం జనాభా గల అగ్రకులాల వారికి ప్రైవేటు రంగంలో 95 శాతం, ప్రభుత్వ రంగంలో 64 శాతం ఉద్యోగాలుటే ఇంకా వీరికి రిజర్వేషన్లు పెట్టడంలోని ఔచిత్యమేమిటి ?

ఇక అసలు విషయానికి వస్తే ఈ దేశ సంపద, పరిశ్రమలు, డబ్బు, వ్యాపార, వాణిజ్య, కాంట్రాక్టులు అధికారం ఎవరి చేతుల్లో ఉన్నాయి. 15 శాతం జనాభా ఉన్న అగ్రకులాల చేతుల్లో 90 శాతం రిజర్వేఅయ్యి ఉంది. మరి వీటిని కూడా అన్ని కులాల జనాభా ప్రకారం రిజర్వ్ చేస్తే మన దేశంలో మన దేశంలో ప్రజలందరి ఆకలి, పేదరికం, నుంచి విముక్తులు అవుతారు కదా. వీటిని కుడా అన్ని సామాజిక గ్రూపులకు ఎందుకు విభాజించరాదు.? ఇంకొక వైపు వైపు కేంద్ర ప్రభుత్వం బీసీ కులాల అభివృఎద్ధి కి 71 సంవత్సరాల వరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. రాజ్యాంగబద్ధమైన మండల్ కమిషన్ సిఫార్సులను 13 సంవత్సరాల సంవత్సరాలు చెత్త బుట్టలో వేశారు. చివరకు ఎన్ని అవాంతరాలు, అవరోధాలు, పోరాటాల తర్వాత 1993 నుంచి ప్రారంభమయ్యాయి. 56 శాతం జనాభా కలిగిన బి.సిలకు ఉన్నత ఉద్యోగాలలో ఈ నాటికి 14 శాతం దాటలేదు. జిల్లా కలెక్టర్ల లో ఏ ఒక్క బీసీ కనిపించరు. అలాగే జిల్లా పోలీస్ సూపరింటెండెంట్. ప్రభుత్వ కార్యదర్శిగానో, అతి తక్కువగా కనిపిస్తారు. ఇంత అన్యాయానికి గురైన వారి గురించి బిజెపి పార్టీ నాయకులకు కనిపించదు. 15 శాతం జనాభా ఉండి 80% పదవులు 71 సంవత్సరాలుగా అనుభవిస్తున్న అగ్రకులాల వారికి రిజర్వేషన్లు కల్పించాలని జ్ఞానోదయం కలగడం లో ఉన్న హేతుబద్దత ఏమిటి? అయితే అగ్రకులాల రిజర్వేషన్లకు బీసీలు స్వాగతం పలుకుతారు. ఎప్పుడు బి.సిల జనాభా ప్రకారం వారికి రిజర్వేషన్లు అన్ని రంగాలలో విద్యా, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ రంగాలలో కల్పిస్తే అప్పుడే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుంది.

మరోసారి దాతృత్వాన్ని చాటుకున్న కేటీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి దాతృత్వాన్ని చాటుకున్నారు. అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందిన ఓ వృద్ధురాలి కుటుంబానికి ప్రభుత్వం తరపున ఆర్థికసాయం అందించాలని అధికా రులను ఆదేశించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం కొరుట్లపేటకు చెందిన బాలవ్వ కుటుంబం 13 ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం గొల్లపల్లికి వచ్చి ఓ ఇంట్లో అద్దెకుంటూ కూలిపని చేసుకుంటూ జీవనం సాగిస్తోంది. రెండు నెలల నుంచి బాలవ్వ అనారోగ్యానికి గురికాగా తమ ఇంట్లో చనిపోతే అరిష్టమని యజమానులు ఖాళీచేయించారు.

దీంతో ఆ కుటుంబం వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో గుడారం వేసుకొని తలదాచుకుంటున్నది. సోమవారం బాలవ్వ తీవ్ర అస్వస్థతకు గురై మృతిచెందింది. ఇందుకు సంబంధించిన వార్త సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో స్పందించిన కేటీఆర్ బాధిత కుటుంబానికి సాయమందించాలని కలెక్టర్ వెంకట్రామిరెడ్డిని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాలతో సోమవారం ఎల్లారెడ్డిపేట తహసీల్దార్ శ్రీకాంత్, బాలవ్వ అంతిమసంస్కారాల కోసం బాధిత కుటుంబానికి రూ. 25 వేలు ఆర్థికసాయమందించారు.

యాదాద్రి అభివృద్ధిలో వేగం పెంచాలి

ఉన్నతాధికారులకు సీఎస్ ఆదేశం



హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: యాదగిరిగుట్టలో మోడల్ బస్ స్టేషన్ నిర్మాణానికి తగు ప్రతిపాదనలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.ఎస్.కె.జోషి ఆదేశించారు. బుధవారం సచివాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ మిశ్రా, రెవెన్యూశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ తివారి, రహదారులు, భవనాల శాఖ ముఖ్యకార్యదర్శి సునీల్ శర్మ, వైస్ చైర్మన్ కిషన్ రావు, దేవాదాయశాఖ కమీషనర్ అనీల్ కుమార్, టి.కె శ్రీదేవి, యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనితారామచంద్రన్, రఘుమారెడ్డి, యాదాద్రి టెంపుల్ గీత, పోలీస్, ఫైర్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జోషి మాట్లాడుతూ యాదగిరి గుట్ట బస్ స్టేషన్ నిర్మాణానికి కాలపరిమితి విధించుకొని పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పెద్దగుట్టలో 132/33 సబ్ స్టేషన్ నిర్మాణాన్ని ఏప్రిల్ 15 నాటికి పూర్తి చేయాలన్నారు.

యాదగిరి గుట్టను మోడల్ టౌన్ గా అభివృద్ధి చేయడానికి , పార్కుల అభివృద్ధి, మార్కెట్ లు, జంక్షన్ల అభివృద్ధి, రోడ్లు, డ్రైనేజి, ఫుట్ పాత్ ల నిర్మాణం, డంపింగ్ యార్డు తదితర పనులు చేపట్టే కార్యాచరణ ప్రణాళిక అమలుకు చర్యలు తీసుకుం టామన్నారు. యాదగిరిగుట్టలో కమాండ్ కంట్రోల్ సెంటర్, ఫైర్ స్టేషన్, రోడ్ల వెడల్పు, గండిచెరువు అభివృద్ధి, మాస్టర్ ప్లాన్, మంచినీటిసరఫరా, వేద పాఠశాల తదితర ఏర్పాటు

రజత్‌కుమార్‌పై మర్రి శశిధర్ రెడ్డి ఫైర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: విమానాలు ట్యాంపరింగ్ జరిగితే ఎడ్ల బండిలో తిరుగుతారా? అన్న రజత్ కుమార్ వ్యాఖ్యలపై శశిధర్ రెడ్డి మండిపడ్డారు. అమెరికా విమానాలను కాదని ఎడ్ల బండిలో తిరుగుతుందా, అక్కడ బ్యాలెట్‌లోనే ఎన్నికలు జరుగుతున్నాయి కదా అని ధ్వజమెత్తారు. ఈవీఎం మొట్టమొదట ప్రవేశ పెట్టిన జపాన్‌లో కూడా ఇప్పుడు బ్యాటెట్ పేపర్‌తో ఎన్నికలు నిర్వహిస్తున్నారని గుర్తు చేశారు. అభివృద్ధి చెందిన దేశాల్లో ఎక్కువగా బ్యాలెట్ పేపర్‌లోనే ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. ఈవీఎంలపై విశ్వాసం లేదనే వీవీ ప్యాట్ తీసుకొచ్చారని మరిచి పోవద్దన్నారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక గాంధీ నియామకం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆమె రాకతో దేశ వ్యాప్తంగా మరింత బలోపేతం అవుతుందని అభిప్రాయపడ్డారు. ఇక రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి రజత్ కుమార్ నుండి 25న జాతీయ ఓటర్ల దినోత్సవ ఆహ్వానం వచ్చిందని మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి తెలిపారు. ఈ సారి ఓటర్స్ డే థీమ్ ఒక్క ఓటర్‌ను వదిలిపెట్టొద్దని తనతో చెప్పారన్నారు. గత ఎన్నికల్లో లక్షలాది ఓటర్లను తొలగించామని రజత్ కుమార్ అంగీకరించారని, పార్లమెంట్ ఎన్నికల నాటికి అర్హులందర్నీ ఓటరు జాబితాలో చేరుస్తామన్న హామీ నెరవేరే పరిస్థితి కనిపించడం లేదన్నారు. అందుకే ఈ ఓటర్స్ డేను బహిష్కరిస్తున్నామని పేర్కొన్నారు. నేటి ధర్నాలో అధికార పార్టీకి తొత్తుగా ఉన్న ఎన్నికల సంఘంపై తమ వైఖరి చెబుతామన్నారు. ధర్నాకు టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, జానారెడ్డి, షబ్బీర్ అలీ, రేవంత్ రెడ్డి, డీకే అరుణలతో పాటు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి, టీటీడీపీ అధ్యక్షుడు ఎల్. రమణ, టీజేఎస్ అధ్యక్షుడు కోదండరామ్, ఎంబీటీ నేతలను ఆహ్వానించామని తెలిపారు.

పంచాయతీ ఎన్నికల్లో టీఆర్ఎస్‌దే హవా



- స్థానిక పోరుపై పెద్దగా ఆసక్తి చూపని కాంగ్రెస్ నేతలు
- ఆదిలాబాద్‌లో 80 శాతం పంచాయతీల్లో గెలుపు

హైదరాబాద్, మేజర్‌న్యూస్‌: . ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని 1503 పంచాయతీలకు ఎన్నికలు జరుగుతుండగా, మొదటి విడత 511 పంచాయతీలకు ఎన్నికల ప్రక్రియ ముగిసింది. ఈ మొదటి విడత ఎన్నికల్లో ఏకంగా 133 పంచాయతీల సర్పంచి స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీరిలో మెజారిటీ స్థానాలు టీఆర్ఎస్ బలపరిచిన నాయకులే కావడం గమనార్హం. ఇక ఎన్నికలు జరిగిన 378 పంచాయతీల్లో కూడా టీఆర్ఎస్ వాటా 80 శాతానికి పైగానే ఉంది. అదే సమయంలో కాంగ్రెస్ పార్టీ ఏకగ్రీవం, ఎన్నికలు జరిగిన స్థానాలు కలుపుకొని గెలిచింది కేవలం 62 పంచాయతీలే. అంటే మొత్తం పంచాయతీల్లో 12 శాతం మాత్రమే ఆ పార్టీ గెలుచుకుంది. కాంగ్రెస్ కన్నా స్వతంత్ర అభ్యర్థులు ఎక్కువ సీట్లలో గెలుపొందడం విశేషం.

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ కచ్చితంగా గెలుస్తుందని భావించిన సీట్లలో కూడా గులాబీ జెండా ఎగరడంతో పలు నియోజకవర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు జీర్ణించుకోలేక పోయారు. కోట్లాది రూపాయలు వెచ్చించినా, ఫలితం నిరాశపర్చడంతో తేరుకోవడం లేదు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన వెంటనే ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో కొలువు తీరకముందే రాష్ట్ర ఎన్నికల సంఘం పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తుండడంతో పోటీ చేసిన అభ్యర్థులు పెద్దగా ఆసక్తి చూపలేదు.

కొన్ని గ్రామాల్లో తమకు నమ్మకస్తులని భావించిన నాయకులు, గెలిచే అవకాశం ఉన్న వారికి మాత్ర మే కొంత మేర అందుబాటులో ఉంటున్నారు. మొదటి విడత ఎన్నికల్లో టీఆర్ఎస్ ప్రభంజనం వీయగా, రెండు, మూడవ విడతల్లో సైతం అదే పరిస్థితి పునరావృత్తం అవుతుందని తెలుస్తోంది. రెండు, మూడు విడతల్లో ఏకగ్రీవం అయిన సర్పంచు స్థానాల్లో 90 శాతం వరకు టీఆర్ఎస్ అభ్యర్థులే ఉండడంతో ఎన్నికలు జరిగే గ్రామాల్లో కూడా అదే తీరు ఉండబోతుందని రాజకీయ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో పంచాయతీ ఎన్నికలపై కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులు ఏమాత్రం ఆసక్తి చూపకపోవడం గమనార్హం.

శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఇచ్చిన స్థానాలపై కూడా టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, నాయకులు కన్నేశారు. ఈ మేరకు ఆ పంచాయతీలను కూడా కైవసం చేసుకునేందుకు పావులు కదిపారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో టీఆర్ఎస్‌కు ధీటుగా పోటీ ఇచ్చిన కాంగ్రెస్, స్వల్ప మెజారిటీతో విజయం సాధించింది ... ఇక్కడ అత్రం సక్కు ఎమ్మెల్యేగా ఉన్నప్పటికీ, రెండు, మూడవ విడత పంచాయతీ ఎన్నికల్లో టీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్‌కు ఒకటి రెండు మాత్రమే దక్కడం గమనార్హం. ఓడిపోయినప్పటికీ, మాజీ ఎమ్మెల్యే కోవ లక్ష్మి పంచాయతీలను కైవసం చేసుకునేందుకు తీవ్రంగా కృషి చేశారు. బలమైన అభ్యర్థులను టీఆర్ఎస్ మద్దతుదారులుగా పోటీలో నిలిపారు. అలాగే అసెంబ్లీ ఎన్నికల్లో గట్టి పోటీ ఇచ్చిన నిర్మల్, బోథ్ నియోజకవర్గాలలో సైతం పంచాయతీలు టీఆర్ఎస్ పార్టీకే ఎక్కువ దక్కాయి. బెల్లంపల్లిలో బీఎస్పీ నామమాత్రంగా మిగిలిపోయింది. 101 స్థానాలకు ఎన్నికలు జరిగితే బీఎస్పీ పేరుతో మాజీ మంత్రి గడ్డం వినోద్ మద్దతిచ్చిన 10 మంది మాత్రమే గెలిచారు. మిగతా అన్ని చోట్ల టీఆర్ఎస్ అభ్యర్థులే సర్పంచులుగా గెలిచారు.

'లోకేష్, పోలీసు ఉన్నతాధికారుల హస్తం'



విశాఖ, మేజర్‌న్యూస్: ప్రతిపక్ష నేత, వైసీపీ అధినేత జగన్‌పై దాడి వెనుక చంద్రబాబు, లోకేష్, పోలీస్ ఉన్నతాధికారుల కుట్ర ఉందని వైసీపీ నేత బొత్స సత్యనారాయణ ఆరోపించారు. ఎన్ఐఏ కోర్టులో వేసిన అఫిడవిట్‌లో కుట్ర కోణం ఉందని స్పష్టంగా తేల్చిందని చెప్పారు. కేసును నీరుగార్చేందుకు ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. కుట్ర కోణం లేకపోతే ప్రభుత్వం ఎందుకు ఎన్ఐఏకి సహకరించడం లేదని నిలదీశారు. ఏపీకి ప్రత్యేక హోదా ఇస్తామన్న రాహుల్‌గాంధీ మాటల్ని తాము నమ్మడం లేదని వెల్లడించారు.

సయ్యద్ సుజా ఆరోపణల పై డీజీపీకి ఫిర్యాదు చేస్తా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తనపై సయ్యద్ సుజా అనే సైబర్ నిపుణుడు చేస్తున్న ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బీజేపీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే కిషన్ రెడ్డి చెప్పారు. కాంగ్రెస్ ఆడిస్తున్న నాటకంలో భాగమే ఈ ఆరోపణలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం భారతీయ జనతా పార్టీ కార్యాల యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సమక్షంలో స్క్రిప్ట్ తయారు చేసుకుని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ నేత కపిల్ సిబల్ లండన్‌లో సయ్యద్ సుజాతో ఆరోపణలు చేయించారని కిషన్ రెడ్డి విమర్శించారు. సయ్యద్ సుజా ఎవరో.. అతని ముఖం ఎలా ఉంటుందో కూడా తనకు తెలియ దన్నారు. ఇంతటి దివాళాకోరు రాజకీయాలు ఎప్పుడూ చూడలే దని కాంగ్రెస్‌ను ఉద్దేశించి ఆయన దుయ్యబట్టారు. తాను 11 మందిని చంపితే వాళ్ల కుటుంబ సభ్యులు ఆ వ్యక్తులపై మిస్సింగ్ కేసు ఎందుకు పెట్టలేదని కిషన్‌రెడ్డి నిలదీశారు. ఈ విషయంపై డీజీపీకి ఫిర్యాదు చేయనున్నట్లు చెప్పారు. తాను ఓడిపో యిన దానికంటే తమ పార్టీ 5 స్థానాల నుంచి ఒకటికి పడిపోవడం బాధించిం దన్నారు. పార్లమెంట్ ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేస్తున్నట్లు కిషన్‌రెడ్డి వివరించారు.

మూసివేసే దిశగా ఎస్సీ, బీసీ హాస్టళ్లు



హైదరాబాద్, మేజర్ న్యూస్: గత 7 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ విడు దల చేయకపోవడంతో రాష్ట్రంలోని ఎస్సీ, బీసీ హాస్టళ్ళను మూసివేసే పరిస్థితి ఏర్పడిందని, వెంటనే బడ్జెట్ విడుదల చేయాలనీ, ట్రెజరీతో బిల్లులపై ఉన్న ఫ్రీజింగ్ ఎత్తివేయాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణ య్య బుధవారం ఆర్థిక శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ రామకృష్ణ ను కలిసి చర్చలు జరిపారు. బడ్జెట్ విడుదల చేయకపోవడంతో హాస్టళ్ళ నిర్వాహణ చాల ఇబ్బంది గా తయారైంది. మూసివేసే పరిస్థితి ఏర్పడింది. రాష్ట్రంలోని 750 బి.సి హాస్ట ళ్ళు, దాదాపు 1200 హాస్టళ్ళ మెస్ బిల్లులు, కరెంట్ బిల్లులు, అద్దెలు, కాస్మోటి క్ చార్జీలు, ఇతర చార్జీల గత 7 నెలల నుండి విడుదల చేయడంలేదు. జూలై నెల బడ్జెట్ విడుదల చేసిన ఫ్రీజింగ్ మూలంగా ఒక నెల బిల్లులు పాస్ కావడం లేదు. హాస్టల్ వార్డెన్లు వడ్డిలకు అప్పులు తెచ్చి హాస్టళ్ళు నడిపిస్తున్నారు. లక్షల రూ. అప్పులు పెరుగడం మూలంగా హాస్టళ్ళు నడుపడం కష్టంగా మారింది. వెంటనే బడ్జెట్ విడుదల చేయకపోతే హాస్టళ్ళు మూసివేసే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. కొన్ని హాస్టల్స్ కు ఒక నెల జూలై నెల బడ్జెట్ ఇచ్చినా ట్రెజరరీ ఫ్రీజింగ్ వలన ఆగిపోయింది. బిల్లులు చెల్లించని కారణంగా వ్యాపారస్థులు హాస్టల్స్ కి సరుకులు ఇవ్వటానికి నిరాకరిస్తున్నారు.చేసిన బకాయిలు కట్టమని ఒత్తిడి చేస్తున్నారు. హాస్టల్ నిర్వహణకు హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అప్పులు తెచ్చి, వాటికి వడ్డి కట్టలేక ఆత్మహత్యలు చేసుకొనే పరిస్థితి ఏర్పడింది. ప్రైవేటు భవనాలలో ఉన్న హాస్టళ్ళ అద్దె బడ్జెట్ కుడా రావటంలేదు. లక్షల రూ. బకాయిలు ఉన్నాయి. వెంటనే బడ్జెట్ విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఈ ప్రతినిది వర్గంలో జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ కృష్ణ, .రాజేందర్, కృష్ణుడు, జైపాల్ ముదిరాజ్, .అంజి, నరసింహ గౌడ్, నాగుల శ్రీనివాస్ యాదవ్, ఓంప్రకాష్ యాదవ్, నరేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

బిల్లుల చెల్లింపుకు 4,500 కోట్లు ఇవ్వండి

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాష్ట్ర సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో పెండింగ్‌లో ఉన్న బిల్లుల చెల్లింపులకు తక్షణ అవసరంగా కనిష్టంగా రూ.4,500 కోట్లు చెల్లించాలని సాగునీటి శాఖ ప్రభుత్వానికి సూచించింది. ముఖ్య మంత్రి కేసీఆర్ సూచనల మేరకు ప్రాజెక్టుల్లో ప్రాధాన్యం ఉన్న పనులకు త్వరితగతిన బిల్లులు చెల్లించేలా చర్యలు చేపట్టింది. ఒక్కో ప్రాజె క్టు నుంచి మొదటి ప్రాధాన్యతగా ఏ పనులకు బిల్లులు చెల్లించాలన్న వివరాలు సేకరిస్తోంది. సాగునీటి ప్రాజెక్టుల పరిధిలో ప్రస్తుతం ఏకంగా రూ.10వేల కోట్ల మేర బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోనే రూ.వెయ్యి కోట్లు, దేవాదులలో రూ.668 కోట్లు, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమాలో కలిపి మరో రూ.400 కోట్లు, డిండిలో రూ.319 కోట్లు, సీతారామలో రూ.126 కోట్లు, ఎల్లంపల్లిలో రూ.321 కోట్లు, పెన్‌గంగలో రూ.84 కోట్లుండగా, అత్యధికంగా పాలమూరు రంగారెడ్డి పరిధిలో రూ.1,620 కోట్లు, మిషన్ కాకతీయకు సంబంధించి రూ.880 కోట్ల బిల్లులు చెల్లించాల్సి ఉంది. ఇటీవల సీఎం కేసీఆర్ నిర్వహించిన సమీక్ష సందర్భంగా నిధుల అవసరాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా ప్రాధాన్యతా క్రమాన్ని బట్టి నిధులు విడుదల చేయాలని సూచించారు. దీంతో ఆయా ప్రాజెక్టుల ఇంజనీర్లు వివరాలు సమర్పించారు. భూసేకరణ అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ బిల్లులను చెల్లించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది.



వైఎస్ జగన్‌పై హత్యాయత్నంలో ఎన్ఐఏ చార్జిషీట్

విజయవాడ, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్ష నాయకుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై హత్యాయత్నం కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) బుధవారం చార్జిషీట్ దాఖలు చేసింది. ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తికి చార్జిషీట్‌ను సమర్పించింది. నిందితుడు శ్రీనివాసరావు జైలులో రాసుకున్న 22 పేజీల పుస్తకాన్ని చార్జిషీట్‌తో పాటు జత చేసింది. చార్జిషీట్ కాపీని ఎవరికీ అందకుండా చూడాలని, గోప్యంగా ఉంచాలని కోర్టు సిబ్బందిని ఈ సందర్భంగా న్యాయమూర్తి ఆదేశించారు. ఈ కేసులో విచారణ ఎదుర్కొంటున్న జనుమిల్లి శ్రీనివాసరావును ఏ1 నిందితుడిగా పేర్కొన్నట్టు సమాచారం. కుట్రకోణంపై విచారణ కొనసాగిస్తామని కోర్టుకు ఎన్ఐఏ అధికారులు తెలిపారు. చార్జిషీట్‌లో ఏముందో ఈ నెల 25న తెలిసే అవకాశముంది. ఈ కేసులో పలు పిటిషన్లు పెండింగ్‌లో ఉండగా అత్యవసరంగా చార్జిషీట్ దాఖలు చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని నిందితుడి తరఫున న్యాయవాది మట్టా జయకర్ ప్రశ్నించారు.

ఇదిలావుంటే విచారణకు సిట్ సహకరించడం లేదంటూ ఎన్ఐఏ వేసిన పిటిషన్‌పై విచారణ న్యాయస్థానం విచారించింది. డాక్యుమెంట్లు ఎన్ఐఏకి ఇవ్వాలంటూ ఈ నెల 19న సిట్‌ను కోర్టు ఆదేశించింది. దీనిపై అభ్యంతరం తెలుపుతూ కోర్టులో సిట్ పిటిషన్ వేసింది. ఎన్ఐఏకి కేసు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ హైకోర్టులో ప్రభుత్వం వేసిన పిటిషన్ పెండింగ్‌లో ఉంది. డాక్యుమెంట్లు ఇవ్వలేమని సిట్ కోర్టుకు తెలిపింది. ఇది కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య జరుగుతున్న వ్యవహారమని, హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉందని, కింది కోర్టుకు అర్హత లేదని సిట్ తెలిపింది.

గులాబీ వ్యూహం సక్సెస్

- ఏకగ్రీవాల్లోను కొనసాగిన టీఆర్ఎస్ ఆధిపత్యం
- రాష్ట్ర వ్యాప్తంగా మెజారిటీ పంచాయతీల్లో పాగ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః అసెంబ్లీ ఎన్నికల్లో విజయదుందుభి మోగించిన అధికార పార్టీ గ్రామపంచాయితీ ఎన్నికలపై దృష్టి సారించింది. ఎలాగైనా అత్యధిక స్థానాలను ఏకగ్రీవం చేయాలని గులాబీబాస్ ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చారు.దీంతో రంగంలోకి దిగిన ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు ఏకగ్రీవం వైపు పావులు కదిపారు. ఈ దిశగా వారు సక్సెసయ్యారనే పేర్కొనవచ్చు. ఏకగ్రీవ పంచాయతీలకు ప్రభుత్వం అందించే రూ.10లక్షల నజరానాకు తోడు ఎమ్మెల్యేల నిధుల నుంచి రూ.15 లక్షల నిధులు ఇవ్వడానికి ముందుకొచ్చారు. గ్రామానికి రూ.25లక్షల నిధులు వస్తుండడంతో గ్రామాలలో ప్రజలు పార్టీలను పక్కనపెట్టి ఏకగ్రీవం వైపు కదిలారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి విడతలో 45 జీపీలు ఏకగ్రీవం కాగా రెండో విడతలో 33 ఏకగ్రీవమయ్యాయి. తాజాగా మంగళవారం మూడోవిడత ఉపసంహరణ ఘట్టం ముగియడంతో 29 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. మూడోవిడతలో 120 స్థానాలకు గాను 29 స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. చెన్నారావుపేట మండలంలో 30 జీపీలకు కాలనాయక్‌తండా, బోజెర్వు, ఖాదర్‌పేట, గొల్లభామతండా, తిమ్మరాయనిపహాడ్ గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు ఏకగ్రీవమయ్యాయి. నెక్కొండ మండలంలో 39 జీపీలకు అలంకానిపేట, లావుడ్యానాయక్ తండా, వెంకటనాయక్‌తండా, రెడ్యానాయక్‌తండా, హరిచంద్‌తండా, చెరువుముందరి తండా, నెక్కొండ తండా, దేవునితండా, అప్పలరావుపేట, మూడుతండా, గొల్లపల్లి, మేడిపల్లి గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి.ఆత్మకూరు మండలంలో 16జీపీలకు గాను పెంచికలపేట, గూడెప్పాడ్, కామారం జీపీలు ఏకగ్రీవమయ్యాయి. దామెర మండలంలో 14జీపీలకు కొగిల్వాయి, సింగరాజుపల్లె, ల్యాదళ్ల, దమ్మన్నపేట, దుర్గంపేట, సీతారాంపురం జీపీలు ఏకగ్రీవమయ్యాయి. గీసుకొండ మండలంలో 21జీపీలకు గాను గీసుకొండ, మచ్చాపూర్, మరియపురం, హర్జతండా జీపీలు ఏకగ్రీవమయ్యాయి. నల్గొండ జిల్లాలో ఏకంగా మొదటి విడతలో గతపర్యాయం జిల్లా మొత్తం లో 23 పంచాయతీలు ఏకగ్రీవం కాగా ఇప్పుడు మొదటివిడతలోనే 45 గ్రామపంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. రెండో విడతలో 33 జీపీలు, మూడోవిడతలో 29జీపీలు ఏకగ్రీవం కావడంపై జిల్లా ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. మొదటి విడతలో అత్యధికంగా పర్వతగిరి మండలంలో 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీవమయ్యాయి. మూడోవిడతలో అత్యధికంగా నెక్కొండలో 12 జీపీలు ఏకగ్రీవమయ్యాయి.మూడో విడత ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసింది. నల్లగొండ డివిజన్‌లో 257 గ్రామపంచాయతీలు ఉండగా ఉపసంహరణ ముగిసే సమయానికి ఒకే నామినేషన్ ఉండడంతో 16 గ్రామ పంచా యతీలు ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు. నల్ల గొండ డివిజన్ పరిధిలోని 11 మండలాల పరిధిలో 257 గ్రామ పంచాయతీలు, 2,322 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు సంబంధించి రిటర్నింగ్‌అధికారి, ఆర్‌డీఓ జగదీశ్‌రెడ్డి ఈనెల 16న నోటిఫికేషన్ విడుదల చేశారు. ఆ రోజు నుంచి 18వ తేదీ వరకు నామినేషన్ల పర్వం కొనసాగింది. 19న నామినేషన్ల పరిశీలన, 20న అప్పీలు, 21న అప్పీళ్ల పరిష్కారం, 22 మంగళవారంమధ్యాహ్నం 3గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం సాగింది. గడువు ముగిశాక 16 గ్రామాల్లో సర్పంచ్ స్థానాలకు ఒకే నామినేషన్ ఉండడంతో వాటిని ఏకగ్రీవమైనట్లు అధికారులు ప్రకటించారు.నల్లగొండ డివిజన్‌లో 16 గ్రామ పంచాయతీలు ఏకగ్రీ వం కాగా అందులో అత్యధికంగా టీఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులే అధికంగా ఉన్నారు. టీఆర్ఎస్ పార్టీకి సంబంధించి 10 మంది, ముగ్గురు కాంగ్రెస్ పార్టీ, మరో ముగ్గురు ఇండిపెండెంట్ అభ్యర్థులు ఉన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో మొదటి దశ గ్రామపంచాయతీల్లో 46 పంచాయతీలు ఏకగ్రీవం కాగా, రెండో దశకు సంబంధించి 56 పంచాయతీల పాలకవర్గాలు ఏకగ్రీవం అయ్యాయి. అయితే, ఈ రెండు దశలతో పోలిస్తే మూడో దశలో ఈ సంఖ్య మరింత పడిపోవడం గమనార్హం. ఈ దశలో నామినేషన్ల ఉపసం హరణ గడువు మంగళవారం ముగియగా.. కేవలం 24 పంచాయతీలు మాత్రమే ఏకగ్రీవమైనట్లే లెక్క తేలింది.

'ఆ అధికారం బాబుకు లేదు'



గుంటూరు, మేజర్‌న్యూస్: రిజర్వేషన్ల పేరుతో చంద్రబాబు నాయుడు మరోసారి కాపులను మోసం చేయాలని ప్రయత్నిస్తున్నారని వైసీపీ సీనియర్ నేత ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు విమర్శించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అగ్రకులాల పేదలకు కేంద్రం ఇచ్చిన రిజర్వేషన్లలో 5 శాతం కాపులకు కల్పించే అధికారం చంద్రబాబుకు లేదన్నారు. అసాధ్యమైనదాన్ని సాధ్యమని చెప్పడం దుర్మార్గమని పేర్కొన్నారు. రిజర్వేషన్ల పేరుతో కులాల మధ్య చిచ్చు పెట్టడానికి చంద్రబాబు యత్నిస్తున్నారని ఆరోపించారు. కాపుల ఆశలు అలాగే ఉంచి ఎన్నికల్లో లబ్ది పొందే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. గతంలో బంగారం, డబ్బులు దోచుకునే దొంగలు ఉంటే ఇప్పుడు నవరత్నాల పథకాలను దొంగిలించే దొంగలు తయారయ్యారని పరోక్షంగా చంద్రబాబును ఉద్దేశించి వ్యాఖ్యానించారు. వైఎస్ జగన్ ప్రకటించిన నవరత్నాలను కాపీ కొట్టి పెన్షన్‌ను రెండు వేలకు పెంచారని ఆరోపించారు. వైఎస్ జగన్‌పై హత్యాయత్నం కేసులో ఎన్ఐఏ విచారణకు సహకరించకపోగా, ప్రభుత్వం ఎందుకు ఉలిక్కి పడుతోందని ప్రశ్నించారు. జగన్‌పై జరిగిన దాడిలో రాష్ట్ర ప్రభుత్వ కుట్ర ఉందని ఆరోపించారు.

'కుట్ర ప్రకారమే హత్యాయత్నం'



హైదరాబాద్, మేజర్‌న్యూస్:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై విశాఖపట్నం ఎయిర్‌పోర్ట్‌లో జరిగిన హత్యాయత్నం కుట్ర ప్రకారమే జరిగిందని ఆ పార్టీ అధికార ప్రతినిధి వాసిరెడ్డి పద్మ ఆరోపించారు. ఈ కేసును నీరుగార్చడానికే రాష్ట్ర ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేసిందని విమర్శించారు. హైదరాబాద్‌లోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ వైఎస్ జగన్‌పై జరిగిన హత్యాయత్నం కేసులో ఎన్ఐఏ దర్యాప్తు ముందుకు సాగకుండా అడ్డుపడుతుంది చంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. ఎన్ఐఏ విచారణలో చంద్రబాబు, ఆయన కుమారుడు లోకేశ్ పాత్ర బయటకు వస్తుందనే భయం కనిపిస్తోందని ఆరోపించారు. అందుకే సిట్ దర్యాప్తు మాత్రమే ఫైనల్ కావాలనే భావనలో చంద్రబాబు ఉన్నట్టు తెలుస్తోందన్నారు, ఎన్ఐఏ విచారణను ఆపేందుకు చంద్రబాబు ప్రధాని నరేంద్ర మోదీకి కూడా లేఖ రాశారని తెలిపారు. ఈ కేసులో ఆధారాలను ఎన్ఐఏకు ఇవ్వకుండా ఉండేందుకు చంద్రబాబు విశ్వప్రయత్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్ జగన్‌ను రాజకీయంగా ఎదుర్కొలేకే ఇలాంటి కుట్రలు చేస్తున్నారని వ్యాఖ్యానించారు. పదేపదే ఎన్ఐఏ విచారణకు చంద్రబాబు అడ్డుపడటం చూస్తుంటే ఈ కేసులో ఆయన పాత్ర ఉందనేది స్పష్టమవుతుందని పేర్కొన్నారు. చంద్రబాబు తీరును అంతా గమనిస్తున్నారని, ఆయనకు వ్యతిరేకంగా తీర్పు ఇవ్వడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని హెచ్చరించారు.

ఒక అవినీతి పార్టీని వదిలి మరో అవినీతి పార్టీలోకి

రాధాపై కేఏ పాల్ విమర్శలు



విజయవాడ : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగు దేశం పార్టీలో చేరేందుకు సిద్ధమైన వంగవీటి రాధాపై ప్రముఖ మత బోధకుడు, ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాధా ఒక అవినీతి పార్టీని వదిలిపెట్టి మరో అవినీతి పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారని ఆరోపించారు. మరి ఆరు రోజుల్లో ప్రజా శాంతి పార్టీ సత్తా ఏమిటో అందరికీ తెలుస్తుందన్నారు. వచ్చే నెల 9 నాటికి తమ పార్టీలో కోటి మంది చేరబోతున్నారని పేర్కొన్నారు. ఏపీలోని 79 స్థానాల్లో తమ పార్టీ ఇప్పటికే మొదటి స్థానంలో ఉందని పాల్ వివరించారు. కాగా, మంగళవారం విలేకరులతో మాట్లాడిన పాల్, రాధాకృష్ణకు బంపర్ ఆఫర్ ప్రకటించారు. ప్రజా శాంతి పార్టీలో చేరితే మంత్రిని చేస్తానని, ఒకవేళ తమ ప్రభుత్వం ఏర్పడలేని పక్షంలో రూ. 100 కోట్లను రంగా ట్రస్టుకు విరాళంగా ఇస్తానని ప్రకటించిన సంగతి తెలిసిందే.

ఒంటరిగానే ఎన్నికలకు

- ఊమెన్‌చాందీ
- పొత్తులపై రాహుల్‌గాంధీదే తుది నిర్ణయం
- ఏపీలో టీడీపీతో పొత్తు ఉండదు...కానీ బీజేపీకి వ్యతిరేకంగా తెలుగుదేశంకు అండగా ఉంటాం
- ఏపీలో బస్సుయాత్ర
- ఫ్రిబవరి 1 బంద్‌లో పాల్గొంటాం : రఘువీరారెడ్డి



విజయవాడ, మేజర్‌న్యూస్: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఉమెన్ చాందీ తెలిపారు. బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఏపీలో కాంగ్రెస్ పార్టీ తరపున 175 అసెంబ్లీ స్థానాల్లో, 25 లోక్‌సభ నియోజకవర్గాల్లో అభ్యర్థులను పోటీకి నిలుపుతామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పొత్తులపై తుది నిర్ణయం పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీదేనని పేర్కొన్నారు. ఏపీలో టీడీపీతో పొత్తు ఉండదు గానీ బీజేపీకి వ్యతిరేకంగా చేసే పోరాటంలో మాత్రం టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు తమతో ఉంటారని తెలిపారు. ఎన్నికల కమిటీలపై అధిష్ఠానానికి ఈ వారంలోనే నివేదిక పంపుతామని వెల్లడించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఎన్నికల కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. ఎన్నికల ఏర్పాట్లపై ఈనెల 31న మరోసారి సమావేశమై చర్చిస్తామని తెలిపారు. ఫిబ్రవరిలో బస్సుయాత్ర నిర్వహించాలని నిర్ణయించినట్ల చెప్పారు. 13 జిల్లాల్లో బస్సు యాత్రపై ఈనెల 31న భేటీలో మరోసారి చర్చిస్తామన్నారు. రాహుల్ గాంధీ ద్వారానే ప్రత్యేక హోదా సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారన్నారు.

ఫిబ్రవరి 1న రాష్ట్ర బంద్‌లో పాల్గొంటాం-ఎన్.రఘువీరారెడ్డి

కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ప్రధాని అయితేనే రాష్ట్రానికి న్యాయం జరుగుతుందని ఏపీ పీసీసీ అధ్యక్షుడు ఎన్.రఘువీరా రెడ్డి అన్నారు. విభజన హామీలు అమలు చేసేది, ఏపీకి ప్రత్యేక హోదా తెచ్చేది కాంగ్రెస్ మాత్రమేనని పేర్కొన్నారు. ప్రత్యేక హోదా సాధన సమితి ఉద్యమానికి తమ పార్టీ మద్దతు ఉంటుందని, ఫిబ్రవరి 1న జరిగే రాష్ట్ర బంద్‌లో పాల్గొంటామని తెలిపారు. పొత్తులపై నిర్ణయం తీసుకుంది ఏఐసీసీయేనని, ప్రియాంక గాంధీకి పార్టీ బాధ్యతలు అప్పగించడం శుభ పరిణామమని ఆనందం వ్యక్తం చేశారు.

'బాబు మోసాలపై జనసేన స్పందించాలి'



విజయవాడ, మేజర్‌న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో చంద్రబాబు మరోసారి మోసాలకు తెరతీశారని వైసీపీ అధికార ప్రతినిధి అంబటి రాంబాబు ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చని చంద్రబాబు ఇప్పుడు మళ్లీ కొత్తగా అనేక హామీలు ఇస్తూ జిమ్మిక్కులు చేస్తున్నారని విమర్శించారు. అగ్రకులాల పేదలకు కేంద్రం ఇచ్చిన రిజర్వేషన్లలో 5 శాతం కాపులకు ఇస్తామంటూ చంద్రబాబు మరోసారి మోసం చేయడానికి కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు. కులానికో హామీ ఇచ్చి తుంగలో తొక్కారని విమర్శించారు. కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని మండిపడ్డారు. చంద్రబాబు మోసాలపై కాంగ్రెస్, జనసేన పార్టీలు స్పందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు తన అవసరాల కోసం ఎవరు కనబడితే వారితో పొత్తుకు సిద్ధపడుతున్నారని విమర్శించారు. చంద్రబాబుతో పొత్తుపెట్టుకునేవారు మునిగిపోవడం ఖాయమని ఎద్దేవా చేశారు.


ప్రభుత్వ పథకాలు ఓట్లు రాల్చేనా ?

- ముంచుకొస్తున్న సార్వత్రిక ఎన్నికల గడువు
- ఎన్‌టిఆర్ భరోసా ఆదుకుంటుందా
- పింఛన్ల కోసం రూ.6320 కోట్ల ఖర్చు
- అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలపైనే ఆశలు
- ప్రభుత్వ పథకాలపై ఇక విస్తృత ప్రచారం
- గ్రామీణ స్థాయికి పథకాలు చేరేలా చర్యలు
- కసరత్తు చేస్తున్న అధికార పార్టీ నేతలు
- ఆర్టీజీఎస్ ద్వారా పథకాలపై ప్రజాభిప్రాయ సేకరణ

(ఇస్కా రాజేష్‌బాబు, 'సూర్య' అమరావతి బ్యూరో చీఫ్): నవ్యాంధ్రలో సార్వత్రిక ఎన్నికలకు గడువు సమీపిస్తున్న వేళ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమను గట్టెకిస్తాయా ? లేదా ? అన్న ఆందోళన అధికారపార్టీలో మొదలైంది. రాష్ట్ర విభజన తరువాత ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని పరిపాలన కొనసాగిస్తున్న టీడీపీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు ఓట్లు కురిపిస్తాయని భావిస్తోంది. ప్రధానంగా అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, హోంగార్డులు, డ్వాక్వా మహిళల ఓట్లు ఈసారి ఎన్నికల్లో అన్ని పార్టీలకు కీలకం కావడంతో వారి ఓట్లపై కన్నేశాయి. ప్రతిపక్ష వైసీపీ కూడా డ్వాక్రా మహిళలు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, హోంగార్డులు, ఒప్పంద ఉద్యోగుల ఓట్లను సొంతం చేసుకునేందుకు అడుగులు వేస్తోంది. అధికార టీడీపీ ఇప్పటికే అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, హోంగార్డుల జీతాల పెంచడంతోపాటు డ్వాక్రామహిళలకు రుణాలు కాకుండా పసుపు కుంకుమ పథకం కింద ఆర్థిక సాయాన్ని అందిస్తోంది. ప్రభుత్వం చేపడుతున్న పథకాలు గ్రామీణ స్థాయి ప్రజలకు సైతం అందేలా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేసుకుంటోంది. త్వరలో జరగనున్న కలెక్టర్ల సమావేశంలో కూడా ప్రభుత్వ పథకాలు ప్రజలందరికీ అందేలా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేయనున్నారు. ప్రతి నెలా కలెక్టర్ల సమావేశం ఏర్పాటు చేసి జిల్లాల వారీగా జరుగుతున్న అభివృద్ధిని ఆయన సమీక్షిస్తుండడంతో అధికారుల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. తెలుగు దేశం పార్టీ కార్యకర్తలు ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం నిర్వహించేలా ఏర్పాట్లు చకచకా జరుగుతున్నాయి. విపక్షాల కంటే ముందుగా ఎన్నికల గోదాలోకి దిగి ప్రజల మన్ననలను పొందేలా అధికారపార్టీ చాపకింద నీరులా ముమ్మర కసర త్తు చేస్తోంది. అలాగే ఎన్‌టిఆర్ భరోసా కింద వయోవృద్ధులు, వితంతువులు, చేనేత, గీత కార్మికులు, ఆదిమ జాతి గ్రూపులు, ఏఆర్‌టీ, కిడ్నీ వ్యాధిగ్రస్థులు, దివ్యాంగ వ్యక్తులకు నెలవారీ పింఛన్ రూ.200 నుంచి రూ.1000 కి పెంచారు. 80 శాతం పైన వికలత్వం ఉన్న దివ్యాంగులకు రూ.1500 నెలవారీ పింఛన్‌ను ఇస్తున్నారు. 2018-19 నుంచి హిజ్రాలకు, ఒంటరి మహిళలకు రూ.1500 నెలవారీ పింఛన్‌ను అందిస్తున్నారు. గత నాలుగు సంవత్సరాల్లో రూ.6320 కోట్ల వార్షిక వ్యయంతో సామాజిక భద్రతా పింఛన్ల సంఖ్యను 43,17,384 నుంచి 47,31,774కు పెంచారు. మహిళా సాధికారతలో భాగంగా చంద్రన్న చేయూత (పసుపు-కుంకుమ) కింద రాష్ట్రంలో 86లక్షల మంది మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులకు రూ.8600కోట్ల వ్యయం తో ఒక్కో మహిళలకు రూ.10వేలు అందిస్తున్నారు. ఒక్కో సభ్యురాలికి రూ.8000 వంతున రూ.6883.44 కోట్లను అందించారు. అలాగే 8లక్షల మంది గ్రామీణ, పట్టణ, ఎస్‌హెచ్‌జి సభ్యులకు ప్రయోజనం కల్పిస్తూ వడ్డీలేని రుణాల నిమిత్తం రూ.2514 కోట్లు ఖర్చు చేశారు. అలాగే రాష్ట్రంలో 55,607 అంగన్‌వాడీ కేంద్రాలను నిర్వహిస్తూ 257 ప్రాజెక్టులలో సమగ్ర శిశు అభివృద్ధి పథకాన్ని అమలు చేస్తున్నారు. అనుబంధ పౌష్టికామార కార్యక్రమం అమలు కోసం రూ.2014-15 నుంచి 2017-18 వరకు రూ.2575.29 కోట్లు ఖర్చు చేశారు. రూ.313.73 కోట్ల వ్యయంతో 7944 అంగన్‌వాడీ కేంద్రాలకు, 71 సీడీపీఓ కార్యాలయాలకు భవనాలను నిర్మించారు. ఇలా ప్రభుత్వ పథకాల అమలు తీరును ఆర్‌టిజిఎస్ ద్వారా ప్రభుత్వం ఎప్పటికప్పుడు సర్వే చేయిస్తోంది. నియోజకవర్గ స్థాయిలో ప్రజానాడిని తెలుసుకునే ప్రయత్నం చేస్తోంది. ఆర్‌టిజిఎస్ ద్వారా దాదాపు 156 పథకాలపై ప్రజాభిప్రాయాలను సేకరిస్తున్నారు. చంద్రన్న పెళ్లికానుక పథకం అమలు తీరు, రేషన్ దుకాణాల్లో సరకుల పంపిణీ, ప్రభుత్వం పనితీరు ఎలా ఉంది ? ఇలా అనేక అంశాలపై ఎప్పటికప్పుడు ప్రజల అభిప్రాయాలను తెలుసుకుని వాటన్నింటినీ క్రోడీకరించి మొత్తంగా ప్రజల సంతృప్తి శాతాన్ని లెక్కకడుతున్నారు. గతంలో ఈ సర్వేలను ఎమ్మెల్యేలు కూడా పెద్దగా పట్టించుకునేవారు కాదు. ఇప్పుడు మాత్రం వారు కూడా సీరియస్‌గానే తీసుకుంటున్నట్లు సమాచారం. అధికార యంత్రాంగం బాగా పనిచేయడంతోపాటు పథకాలను ప్రజలకు బాగా అందితేనే వచ్చే ఎన్నికల్లో తాము గట్టెక్కగలమన్న ధీమాతో చాలామంది నేతల్లో స్పష్టంగా కనిపిస్తోంది. ప్రభుత్వ పథకాలపై సంతృప్తిగా ఉన్నవారంతా ఖచ్చితంగా అధికార పార్టీకి ఓట్లు వేయకున్నా రాజకీయ పరమైన కారణాలు కూడా తెలుసుకునే అవకాశం ఈ సర్వే ద్వారా కలుగుతోంది. అయితే సాధారణంగా అధికశాతం మంది ప్రభుత్వంపై ఉన్న సంతృప్తిని ఓట్ల రూపంలోనే చూపుతారన్న భావన చాలామంది నేతల్లో ఉంది.

ఆశా కార్యకర్తల్లో నిరాశ: ఒక రోజు కూలికెళ్లినా రూ.200 వస్తుంది. అంటే నెలకు రూ.6వేలు. కానీ గ్రామాల్లో వైద్య సేవలకు సహాయకులుగా ఉండే ఆశ కార్యకర్తలకు మాత్రం కనీస వేతనాలు అమలు కావడంలేదు, ఎంత చేసినా నెలకు రూ.2వేలకు మించని వేతనాలే. తమకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆశా కార్యకర్తలు ఎన్నో పోరాటాలు సాగిస్తున్నా ప్రభుత్వంలో మాత్రం చలనం రావడంలేదు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 40వేలమంది ఆశ కార్యకర్తలు సేవలు అందిస్తున్నారు. అంతేకాక ఏజెన్సీ, ఆరు ఐటిడిఏల పరిధిలో 5262 మంది కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు పనిచేస్తున్నారు. వీరంతా చిన్నారులు, గర్భిణులకు సేవలు అందిస్తున్నా వీరి వేతనాలు మాత్రం పెరగడంలేదు. తక్షణం వేతనాలను పెంచాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

'పిచ్చిపిచ్చిగా మాట్లాడితే బుద్ధిచెబుతాం'



విశాఖ, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌లో జనసేన-టీడీపీ కలిసేందుకు అవకాశాలు ఉన్నాయన్న టీజీ వెంకటేశ్ వ్యాఖ్యలపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ మండిపడ్డారు. పిచ్చి పిచ్చిగా మాట్లాడితే వదిలిపెట్టబోమని, బుద్ధి చెబుతామని హెచ్చరించారు. తాము వద్దనుకుంటేనే టీజీ వెంకటేశ్‌కు చంద్రబాబు రాజ్యసభ సీటును ఇచ్చారని చెప్పారు. నా నోరు అదుపుతప్పితే మీరు ఏమవుతారో కూడా నాకు తెలియదు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు. విశాఖ మన్యంలో టీడీపీ నేతలు కిడారి సర్వేశ్వరరావు, సివేరి సోమ చనిపోవడానికి చంద్రబాబే కారణమని ఆరోపించారు. టీజీ వెంకటేశ్ తన వయసుకు తగ్గట్లు పెద్దమనిషిగా మాట్లాడాలనీ, లేదంటే తాను నోరు అదుపుతప్పి మాట్లాడాల్సి వస్తుందని హెచ్చరించారు. కర్నూలులో పర్యావరణాన్ని అడ్డగోలుగా కలుషితం చేస్తున్నారని దుయ్యబట్టారు. పెద్దమనిషి అనే మర్యాద ఇస్తున్నానని అన్నారు. ఏపీని అభివృద్ధి చేస్తారన్న నమ్మకంతో తాను మద్దతు ఇస్తే టీడీపీ అధికారంలోకి వచ్చిందని తెలిపారు. ఇందుకోసం టీడీపీ నుంచి తాము ఏదీ ఆశించలేదని గుర్తుచేశారు. టీడీపీ వ్యవహారశైలితో విసిగిపోయామనీ, ఆ పార్టీ ఇప్పుడు మళ్లీ ఎలక్షన్ గేమ్ మొదలుపెట్టిందని విమర్శించారు.

ఏపీలోని నిరుద్యోగులకు మరో శుభవార్త

అమరావతి : నిరుద్యోగులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరో శుభవార్త చెప్పింది. ఎకనా మిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ డిపార్ట్‌మెంట్‌లో 84 పోస్టుల భర్తీకి ఏపీ పబ్లిక్ సర్వీస్ కమిషన్ బుధవారం నోటిఫికేషన్ విడుదల చేసింది. వాటిలో 78 అసిస్టెంట్ స్టాటిస్టికల్ అధికారు లు, 6 అసిస్టెంట్ డైరెక్టర్ ఉద్యోగాలు ఉన్నాయి.

అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టుకు ఈ నెల 30 నుంచి ఫిబ్ర వరి 20 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు. అసిస్టెంట్ స్టాటికల్ పోస్టుకు ఫిబ్రవరి 12 నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. దరఖాస్తు చేసుకోవడానికి చివరి గడువు మార్చి 6. మరిన్ని వివరాలకు ఏపీపీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు.

కాపులను ఇంకా ఎన్ని సార్లు మోసం చేస్తారు?



విజయవాడ : రాజకీయాల్లో ఎంతో సీనియర్ అయిన ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగజారుడు రాజకీయాలు చేయడం దారుణమని వైసీపీ నేత కన్నబాబు విమర్శించారు. కన్నబాబు బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, చంద్రబాబు చెప్పినట్టు కాపులకు 5 శాతం రిజర్వేషన్లు ఎలా కేటాయిస్తారని ప్రశ్నించారు. 'ప్రభుత్వం ఏమైనా అధ్యయనం చేసిందా? లేదంటే దానికి శాస్త్రీయత ఏమైనా ఉందా?' అని కన్నబాబు నిలదీశారు. కాపులను ఇంకా ఎన్ని సార్లు మోసం చేస్తారని ఆయన ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం అగ్ర వర్ణ పేదలకు కేటాయించిన పది శాతం రిజర్వేషనల్లో ఐదు శాతం కాపులకు కేటాయించినట్టు చంద్రబాబు హడావుడి చేస్తున్నారని విమర్శించారు. వంద రోజుల్లో ఎన్నికలు ఉన్నందున ఇప్పటి నుంచే టీడీపీ ప్రజలను మోసం చేయడం ప్రారంభించిందని కన్నబాబు ఆరోపించారు.

వెలుగొండ పూర్తి చేయకుంటే ఉద్యమమే

కాంగ్రెస్ నేత ఏలూరి రామచంద్రారెడ్డి



ప్రకాశం, మేజర్‌న్యూస్: వెలుగొండ ప్రాజెక్ట్ పనులు నత్తనడకగా సాగుతున్నాయని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి విమర్శించారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన వెలుగొండ ప్రాజెక్ట్‌ను పరిశీలించారు. అనంతరం ప్రాజెక్ట్ వద్ద విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వెలుగొండ పనులు జరుగుతున్న తీరుపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 32 మండలాలకు త్రాగు, సాగుకు గాను శాశ్వత పరిష్కారం చూపే వెలుగొండ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. గత పదేళ్ల కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాజెక్ట్‌కు ఎక్కువ నిధులు కేటాయించి పనులు జరిపించారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. రెండేళ్ల కిందటే పూర్తికావలసిన మొదటి టన్నెల్ పనులు ఇంకా నత్తనడకగా సాగుతున్నాయని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి సంక్రాంతికే మొదటి టన్నెల్ పనులు పూర్తిచేసి నీరందిస్తామని చెప్పినా అది ఆచరణ సాధ్యంకాలేదని ఆందోళనవ్యక్తంచేశారు. కానీ ఇప్పటికి సొరంగం పనులు జరుగుతూనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. ఇది టీడీపీ సర్కార్ నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనమని పేర్కొన్నారు. ఏళ్ల తరబడి ప్రాజెక్ట్ నిర్మాణం ఆలస్యమవుతుంటే పశ్చిమ ప్రకాశం ఎడారిగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగున్నరేళ్ల తెలుగుదేశం పరిపాలనలో జిల్లాను పట్టించుకోకపోవడం దారుణమని, ప్రజాగ్రహం చవిచూడక ముందే వెలుగొండకు రాష్ట్ర ప్రభుత్వం రూ.1500 కోట్లు కేటాయించి యుద్ధ ప్రాతిపదికన పనులు పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలాగే భూ నిర్వాసితులకు పోలవరం తరహాలోనే ఆర్ అండ్ ఆర్ ప్యాకెజీని ప్రకటించాలన్నారు. ప్రాజెక్ట్ నిర్మాణం ఇప్పటికే ఆలస్యమైంది ఇకపై ఇలాగే కొనసాగితే ప్రజలు, కాంగ్రెస్ కార్యకర్తలు, మేధావులు, విద్యార్థులతో కలిసి ఉద్యమం చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం, యర్రగొండపాలెం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జులు ఎం.ఆర్కె.బాషా, ఆర్. శ్రీనివాసులు ఇతర కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
24 జనవరి 2019

సంపాదకీయం

editpage@suryaa.com

178 యూనిట్లు వాడినందుకు రూ. 23 కోట్ల బిల్లు

విద్యుత్ సిబ్బంది లీలకు ఇదో ఉదాహరణ. కేవలం 178 యూనిట్లు ఉపయోగించుకున్న ఓ వినియోగదారుడికి ఏకంగా రూ. 23 కోట్ల బిల్లు చేతిలో పెట్టి గుండె ఆగిపోయేలా చేసింది. బిల్లు చూసిన వినియోగదారుడు లబోదిబోమంటూ అధికారుల వద్దకు పరుగెడితే భయపడాల్సింది ఏమీ లేదని, కొన్ని సార్లు ఇటువంటి తప్పిదాలు జరుగుతూ ఉంటాయని చావు కబురు చల్లగా చెప్పారు. ఉత్తర ప్రదేశ్‌లోని కన్నౌజ్‌కు చెందిన అబ్దుల్ బాసిత్‌కు ఈ అనుభవం ఎదురైంది. అతడి ఇంటికి రీడింగ్‌కు వచ్చిన విద్యుత్ సిబ్బంది రూ. 23,67,71,524 బిల్లును చేతిలో పెట్టి వెళ్లిపోయారు. అది చూసి బిత్తరపోయిన అబ్దుల్ వెంటనే అధికారుల వద్దకు పరుగులు పెట్టాడు. బిల్లు చూసిన అధికారులు చావు కబురు చల్లగా చెప్పారు. కొన్ని సార్లు ఇటువంటి తప్పుడు బిల్లులు వస్తుంటాయని, మరేమీ భయపడాల్సిన అవసరం లేదని అభయం ఇచ్చారు.

కాంగ్రెస్ అమ్ములపొదిలో రిజర్వేషన్ అస్త్రం

కాంగ్రెస్ పార్టీ రానున్న సార్వత్రిక ఎన్నికలకు గట్టిగానే సిద్ధమవుతోంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ సంధించిన ఆగ్నేయాస్త్రానికి విరుగుడుగా వారుణాస్త్రం ప్రయోగించడానికి సన్నద్ధమవుతోంది. ఇదే కాదు తమ దగ్గర బ్రహ్మాస్త్రం కూడా ఉందని బుధవారం తేటతెల్లం చేసింది. ప్రధాని నరేంద్రమోడీ ఆర్థికంగా వెనుకబడిన అగ్రకులాలకు పదిశాతం రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా ఏకంగా చట్టం చేసి, చూపెట్టారు. ఇది సంచలనమైన నిర్ణయం. ఇప్పటి వరకూ అగ్రవర్ణాలలోని పేదలు తమకు రిజర్వేషన్లు లేక అన్యాయమైపోతున్నామని ఆవేదన చెందే వారు. వారి ఆవేదనను తీర్చేందుకు మోడీ ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. దీని వల్ల ప్రతిపక్షాల పరిస్థితి కుడితిలో పడ్డ ఎలుకగా మారింది. ఏం చేయాలో పాలుపోక గింజుకున్నాయి. బయటకు రాలేక, కుడితిలో ఉండలేక ఉక్కిరిబిక్కిరయ్యాయి. వద్దంటే అగ్రవర్ణాల ఓట్లు కోల్పోవాల్సి వస్తుంది. ఏదో నామకః తమ వాదనను వినిపించి లోక్ సభ నుంచి వాకౌట్ చేసి, ఓటింగునుంచి తప్పించుకున్నాయి. కాంగ్రెస్ పార్టీ అప్పటి నుంచి ఆలోచనలో పడింది. దీనికి కౌంటర్ వేయకపోతే, తమకు పుట్టగతులుండవనే విషయం ఆ పార్టీకి తెలుసు. కొత్త అధ్యక్షుని నాయకత్వంలో తాజా అసెంబ్లీ ఎన్నికలలో మూడు రాష్ట్రాలలో పాగా వేసిన హస్తం పార్టీ తన వ్యూహానికి పదునుపెట్టింది. ఈబీఎస్‌కు ప్రతిగా మరోసారి ఓబీసీ రిజర్వేషన్ల తుట్టెను కదిపేందుకు పావులు కదుపుతోంది. దేశవ్యాప్తంగా మసకబారిపోయిన ప్రతిష్టను పునురుద్ధరించుకునేందుకు చకచకా అడుగులేస్తోంది. ఏపీసీసీ కమిటీలోని డాక్టర్ జి గంగాధర్, తదితర మేధావులు మేధోమధనం చేసి, ఇచ్చిన సలహాలను పాటించేందుకు మొగ్గుచూపుతున్నట్లు తెలుస్తోంది.

రానున్న ఎన్నికలలో నెగ్గి అధికారం దక్కితే ఓబీసీలకు 52 శాతం రిజర్వేషన్ కల్పించాలని కాంగ్రెస్ భావిస్తోంది. ఆర్థికంగా బలహీన వర్గాలకు పది శాతం రిజర్వేషన్ కల్పించి ప్రధాని నరేంద్ర మోదీ అగ్రవర్ణాల్లో సంపాదించుకున్న సానుకూల వాతావరణానికి దీనికి విరుగుడుగా ప్రయోగించాలని అనుకుంటోంది. రాజ్యాంగం ప్రకారం ఇప్పటికే ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలకు కలిపి 49.5 శాతం రిజర్వేషన్ ఉంది. తాజాగా బీజేపీ సర్కారు ప్రకటించిన 10 శాతం రిజర్వేషన్‌తో అది 59.5 శాతానికి చేరింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించే అవకాశం ఉన్న 25 శాతం ఓబీసీ అదనపు రిజర్వేషన్ కలిపితే అది 84.5 శాతానికి చేరుతుంది. ఏ రిజర్వేషన్ పరిధిలోకి రాని వారు 15.5% వరకు ఉంటారని ఈ లెక్క తెలియజేస్తోంది. 52% ఓబీసీ రిజర్వేషన్ అంశాన్ని 2019 లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చే అంశాన్ని పార్టీ మాత్రం తీవ్రంగా పరిశీలిస్తోంది. బీజేపీ సర్కారు ప్రకటించిన 10% రిజర్వేషన్ నిర్ణయం ఓబీసీల్లో అసంతృప్తికి కారణమైందని వివిధ వర్గాలు తెలియజేస్తున్నాయి. 10% కోటా ఇవ్వడం ద్వారా సుప్రీం కోర్టు విధించిన 50% గీతను బీజేపీ దాటేసిందనీ, కాబట్టి ఓబీసీలు డిమాండ్ చేస్తున్న రిజర్వేషన్ల పెంపు అమలుకు దీన్ని అవకాశంగా వాడుకోవాలనేది కాంగ్రెస్ భావనగా కనిపిస్తోంది. జనాభా లెక్కల ఆధారంగా ఓబీసీలు 52% మంది ఉన్నారని మండల్ కమిషన్ తేల్చిన విషయం ఇక్కడ గమనార్హం. దాని ఆధారంగానే 27% రిజర్వేషన్ ఇవ్వాలని చేసిన సిఫార్సును పీవీ ప్రభుత్వం అమలు చేసింది. 2004-05 నాటి నేషనల్ శాంపిల్ సర్వే ఆర్గనైజేషన్ లెక్కల ఆధారంగా ఓబీసీ జనాభా 40.94% ఉంటుందని ప్రభుత్వం నిర్ధారణకు వచ్చింది. కాంగ్రెస్ మేనిఫెస్టో కమిటీ సమావేశాల్లో ఈ అంశాలన్నింటినీ చర్చించి, 52 శాతం రిజర్వేషన్ ఇవ్వడంతో పాటు ఓబీసీల్లో అన్ని గ్రూపులకు రిజర్వేషన్ ఫలాలు అందేట్లు చూసేందుకు శాస్త్రీయంగా బీసీ కులాల రిజర్వేషన్ వర్గీకరణ జరగాలని అంటున్నారు. ఇక్కడ ఎస్సీ, ఎస్టీలకు లేని క్రీమీలేయర్ నిబంధన తమకెందుకని బీసీలు ఎప్పటినుంచో అంటున్నారు. దీనిని కూడా పరిగణ నలోకి తీసుకోవాల్సిన అవసరముంది. జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లుండాలని బీసీ వర్గాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. కాంగ్రెస్ అనుకున్నట్లు రిజర్వేషన్ల అంశాన్ని మ్యానిఫెస్టోలో పెడితే బీజేపీకి బీసీ ఓటు బ్యాంకు దూరమయ్యే అవకాశముంది.

మంగపేట మండలంలో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంగపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా వలస వచ్చిన గిరిజనేతరులు కోర్టు ద్వారా అడ్డుకుంటున్నారు. ఇది సామాజిక న్యాయానికి విరుద్ధం, ప్రజాస్వామ్యానికి చాలా ప్రమాదం. జయశంకర్ భూపాలపల్లి, మంగపేట మండలం పూర్తిగా ఏజెన్సీ ప్రాంతం 90% ఆదివాసీ జనాభా గల మండలం. మంగపేట మండలం 5వ షెడ్యూల్డ్ ఆదివాసీ భూభాగంలోనిది. మంగపేట మండలంలో ప్రభుత్వ ఉద్యోగస్తులు ఏజెన్సీ అలవెన్స్‌లు తీసుకుంటూ ఆ మండలంలో ఉద్యోగాలు చేస్తున్నారు. ఆదివాసీ విద్యార్థులకు 144 జీవో ప్రకారం ఏజెన్సీ ధృవీకరణ పత్రాలు కూడా ఇస్తున్నారు. మంగపేట మండలం చారిత్రక నేపథ్యం కలిగి కాకతీయుల పాలనలో సంస్థానాలుగా ఉన్న మండలం. ఆదివాసీ పోరాట యోధులు సమ్మక్క సారక్కలు, పగిడిద్దరాజు జంపన్నలు కలియదిరిగిన నేల, కయ్యానికి కాలు దువ్విన నేల మంగపేట మండలం. నేడు ఆ ప్రాంతంలో ఆదివాసీలు కొన్ని వందల వేల సంవత్సరాలుగా అడవితో మమేకం అయి జీవిస్తున్న మండలం మంగపేట. అలాంటి ఈ ప్రాంతంలో నేడు ఆదివాసీల అస్థిత్వానికి పెను ప్రమాదం ఏర్పడింది. మంగపేట మండలంలో 2011 వరకు పంచాయతీ ఎన్నికలు జరిగాయి. తరువాత గిరిజనేతరులు జరగకుండా కోర్టులలో కేసులు వేస్తూ ఆదివాసీల చట్టాలను నిర్వీర్యం చేస్తున్నారు. మంగపేట మండలంలో ఇంత అప్రజాస్వామికంగా గిరిజనేతరులు ఆదివాసీల మనుగడను మట్టిలో కలుపుతుంటే ఈ రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు కమ్యూనిస్టు పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, విప్లవ పార్టీలు మంగపేట మండలం గురించి మాట్లాడకపోవడం చాలా దారుణం, మోసం. ఆదివాసీలపై సవతితల్లి ప్రేమను కురిపిస్తూ అభివృద్ధి ముసుగులో ఆదివాసీలను అంతం చేయాలని గిరిజనేతరులు కంకణం కట్టుకున్నారు. ఏజెన్సీలో గిరిజనేతర సామ్రాజ్యవాదం ఆదివాసీ సమాజంపై సవాల్ చే స్తున్నది. అందుకే నేడు ఏజెన్సీలో గిరిజనేతర రాజకీయ పార్టీలను బహిష్కరించాలని, నిషేధించాలని ఆదివాసీలు కోరుతున్నారు. మంగపేట మండలంలో అడవులను సంపూర్ణ అక్రమంగా బినామీ పేర్లతో నరికించి ఆ మండలాన్ని సంపూర్ణంగా మైదాన ప్రాంతంగా (ప్లేన్ ఏరియా) గా మార్చాలని, తద్వారా ఆదివాసీల చట్టాలనూ, జీవోలనూ నిర్వీర్యం చేసి, ఆ ప్రాంతంలో ఉన్న ఖనిజ సంపద, సహజ వనరులను అక్రమంగా దోచుకోవాలని కలలు గంటున్నారు. ఆ మంగపేట మండలంలో ఇంత అరాచకం రాజ్యమేలుతున్నా కూడా, గిరిజనేతరుల ఆధిపత్యం జరుగుతున్నా కూడా రాజకీయ యంత్రాంగం, అధికార యంత్రాంగం ఏమీ చేయలేక నిస్సహాయంగా చేతులు ఎత్తేస్తున్నది. ఐటిడిఎ కూడా పనికి రాకుండా పోతున్నాయి. మంగపేట మండలంలో స్థానిక పంచాయతీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రతిసారి అడ్డుపడుతున్న గిరిజనేతరులను ఆ ప్రాంతం నుండి తన్ని తరమాలని ఆదివాసీ సమాజం ఆరాటపడుతున్నది. గిరిజనేతరులతో రాజీలేని పోరాటాన్ని కొనసాగిస్తున్నది. మంకిడి బుచ్చయ్య ఆధ్వర్యంలో హైకోర్టులో కేసు వేయగా మంగపేటలో ఎన్నికలు జరపాలని తీర్పునిచ్చింది. గిరిజనేతరుల పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. అయినా కూడా గిరిజనేతరులు ఎన్నికలు నిష్పక్షపాతంగా ఎన్నికలు జరగకుండా కుట్రలు కుయుక్తులు పన్నుతున్నారు. పోయినసారి ఎన్నికలు జరిపినా కూడా ప్రమాణ స్వీకారం చేయించకుండా అడ్డుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో మంగపేట మండలంలో పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా ఆదివాసీ సంఘాలు, ప్రభుత్వం చూడాలని ఆదివాసీలు కోరుతున్నారు. ఏజెన్సీలో గిరిజనేతరులు ఓటు హక్కు రద్దు చేయాలని ఆదివాసీలు డిమాండ్ చేస్తున్నారు.

– పూకె రామకృష్ణ దొర
ఆదివాసీ రచయితల సంఘం

ఆధిపత్య కులాలకు రిజర్వేషన్లు తగదు...

ఆధిపత్య కులాలు సామాజికంగాను, రాజకీయంగాను శక్తివంతంగా ఉన్నారు. వారికి ఆర్థిక వెనుకబాటు కారణంతో రిజర్వేషన్స్ అమలు చేయడం తగదు. ఇలాంటి చర్యల వలన సామాజికంగా, రాజకీయంగా, బలంగా ఉన్న ఆధిపత్య కులాలు తరతరాలుగా వివక్షకు, అణచివేతలకు గురవుతున్న వర్గాలను మరింత అణచివేతకు గురి చేస్తారు. ఈ రిజర్వేషన్లు ఒక ఉద్యోగాల కోసమే కాదు, అన్ని రకాల విద్య, ఉద్యోగ, రాజకీయ, వనరులు పంచుకోవడం లాంటి అన్నిటిలోనూ ఉంటుంది. ఆధిపత్య కులాలను రిజర్వేషన్ పరిధిలోకి తీసుకురావటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధం. ఆర్థిక కారణంతోనే సామాజిక వెనుకబాటుతనం లేకుండా రిజర్వేషన్లు పొందడం తగదు. పేదరికాన్ని రూపుమాపి ఆయా ఆధిపత్య కులాలకు చేయూతనివ్వాలనుకుంటే ప్రైవేటీకరణను తగ్గించాలి. విద్య, వైద్యం జాతీయం చేయడం ద్వారా ఉద్యోగాల కల్పన జరగాలి, విద్య, ఉపాధి, ఆహార భద్రత, గృహ సదుపాయం మొదలైన అంశాలలో ప్రభుత్వం ఉచితంగా తగిన సదుపాయాలు అందించాలి, తదనుగుణంగా సంక్షేమ పథకాలు రూపొందించాలి. ఈ విధంగా ఉన్నత కులాల పేదలకు, ఇతర పేదల అభివృద్ధికి పరిష్కారం చూపాలే గాని, అణగారిన వర్గాలు, అణిచివేతకు గురి కాబడిన వర్గాలు, బలహీన వర్గాలు వారి సామాజిక ప్రాతినిధ్యం కొరకు భరోసాగా ఇవ్వబడిన రిజర్వేషన్లను పేదరికం పేరుతో ఉన్నత కులాలకు కేటాయించడం తగదు. కేవలం ఆర్థిక కారణంతో ఉన్నత కులాలకు రిజర్వేషన్ పొందే అర్హత లేదు. ఇది కేంద్ర ప్రభుత్వం రాబోవు ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని తీసుకున్న తొందరపాటు నిర్ణయం. దీనిని తక్షణమే వెనక్కి తీసుకోవాలి.

–వాసిలి సురేష్
9494615360

మోడీ దౌత్యానికి జై!



అనితర సాధ్యం



అనితా సలూజ, న్యూఢిల్లీ

- జపాన్-అమెరికా-ఇండియా కొత్త పుంతలు
- విదేశాంగానికి కొత్త ఊపు
- 2017లో తొలి సమావేశం
- జైతో కొత్త శిఖరాలకు సంబంధాలు
- జపాన్‌తో భారత్‌లో అద్వితీయ అభివృద్ధి

భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ విదేశాంగ వ్యవహారాలు నెరపడంలో కడు ప్రవీణులు. ఆయన దౌత్యం ఊహించిన విధంగానే కొంగ్రొత్త మలుపులు తీసుకుంటోంది. 2014లో ప్రధాన మంత్రి పదవి స్వీకరించిన దగ్గర్నుంచీ నాటకీయతను సంతరించుకుంది. అందులో ప్రధానమైనది త్రైపాక్షిక సమావేశం. అమెరికా అధ్యక్షు డు డోనాల్డ్ ట్రంప్, జపాన్ ప్రధాన మంత్రి షింజో అబే, మన ప్రధాని నరేంద్ర మోడీ మధ్య ఈ సమావేశం జరిగింది. అర్జెంటినా రాజధాని బ్యూనస్ ఏరిస్‌లో నిర్వహించిన జి-20 దేశాల సదస్సు సందర్భంగా ఈ త్రైపాక్షిక సమావేశం ఏర్పాటైంది. ఈ సమావేశాని మోడీ జై (జె-జపాన్, ఎ-అమెరికా, ఐ-ఇండియా) అనే సంక్షిప్తనామాన్ని ఇచ్చారు. జై అనే పదం భారత్‌లో గెలుపునకు సూచిక. 2017 సెప్టెంబర్‌లో విదేశాంగ మంత్రుల స్థాయిలో ఈ త్రైపాక్షిక సమావేశం ఏర్పాటైంది. మన విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్, అమెరికా సెక్రటరీ ఆఫ్ స్టేట్ టిల్లర్‌సన్, జపాన్ విదేశాంగ మంత్రి కోనో న్యూయార్క్‌లో సమావేశమయ్యారు. సముద్ర సంబంధ రక్షణ, సంబంధాలు, విస్తరణ అంశాలను పరస్పరం మార్పిడి చేసుకున్నారు. అంతకు ముందు అమెరికా, ఆస్ట్రేలియా, జపాన్, ఇండియా దేశాలు చతుర్ముఖ చర్చలు చేశాయి. ఇందులో అత్యున్నతస్థాయి అధికారులు పాల్గొన్నారు. ఇదే కీలకమైన పరిణామానికి మాతృక. త్రైపాక్షిక చర్చలు సాగిన జై సమావేశం దీనిని కొత్త శిఖరాలకు చేర్చింది. చతుర్ముఖ చర్చలు గానీ, జై సమావేశం గానీ ఒకే లక్ష్యంతో సాగాయి. అది చైనాను నిరోధించడం లేదా అడ్డుకట్టవేయడం. అమెరికా, దాని మిత్రుడు జపాన్ ఇదే పనిలో ఎప్పటి నుంచో ఉన్నాయి. వాటికి భారత్ తోడు అవసరమైంది. ఆసియాలో పెద్ద శక్తి అయిన భారత్ తమతో చేతులు కలపాలని కోరుకున్నారు. దక్షిణ ఆసియా, హిందూ మహాసముద్ర ప్రాంతంలోకి చొచ్చుకుని వస్తున్న చైనాను నిరోధించడానికి భారత్ భాగస్వామ్యం అత్యవసరమని ఆ రెండు దేశాలూ గుర్తించాయి. భారత్‌కు చైనా అతి పెద్ద పొరుగుదేశం. ఈ రెండు దేశాల మధ్య వివాదాలను అవి చర్చల ద్వారా పరిష్కరించుకోగలవు. రెండు దేశాలకూ గుర్తుంచుకోదగ్గ గతం ఉంది. వాటిని అవి పరస్పరం పంచుకోగలవు కూడా. యుగాల తరబడి ఈ రెండు దేశాల మధ్య సంబంధాలున్నాయి. స్నేహితులుగా ఎవరినైనా ఎంపిక చేసుకోగలం.. కానీ పొరుగువారిని కాదు అనేది ఒక సామెత. భారత్‌కు పొరుగున ఉన్న చైనా, పాకిస్థాన్‌లతో వివాదాలున్నాయి. వీటిని ఇతరులపై ఆధారపడకుండా ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవచ్చు. భారత్ స్థాయి దేశం సమస్యలకు వెరసి పారిపోకూడదు. ప్రతి దేశంతో సంబంధాలు నెరపాలి. ఆత్మవిశ్వాసంతో వాటిని ఎదుర్కోవాలి. అలీనోద్యమం సారాంశం ఇదే. చైనాతో భారత్‌కు సుదీర్ఘకాలంగా సరిహద్దు తగాదా ఉంది. దీనిని అత్యంత శీఘ్రంగా పరిష్కరించుకోవాల్సి ఉంది. వాస్తవ సరిహద్దు రేఖపై చర్చలను వాజపేయి ప్రభుత్వం ప్రత్యేక ప్రతినిధుల స్థాయికి చేర్చింది. అదే సమయంలో పాకిస్థాన్‌ను చైనా, అమెరికా రెండూ సమర్థిస్తున్నాయి. ఈ సమస్యను చాకచక్యంగా పరిష్కరించుకోవాల్సి ఉంది. చైనాతో సంబంధాలను మెరుగుపరచుకోవడం ద్వారా పాకిస్థాన్‌ను అదుపులో ఉంచుకోగలడమే భారత్‌కు అత్యంత శ్రేష్టమైన మార్గం. చైనా దేశం పాకిస్థాన్‌కు అత్యంత సన్నిహితంగా మెలుగుతుండడమే దీనికి కారణం.

1971లో పాకిస్థాన్‌తో భారత్ యుద్ధ చేసిన సమయంలో అమెరికా-చైనా రెండూ ఆ దేశానికి మద్దతుగా నిలిచాయి. భారత్-రష్యా మధ్య పదేళ్ళ స్నేహం, సహకార ఒప్పందాన్ని సోవియట్ రష్యాతో కుదుర్చుకునేలా ఇదే అప్పటి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని పురిగొల్పింది. ఆ సమయంలో సోవియట్ యూనియన్ పూర్తిస్థాయిలో భారత్‌కు బాసటగా నిలించింది. ఇది చైనా-అమెరికాలను వెనకడుగు వేసేలా చేసింది. 1971 యుద్ధం కారణంగా తూర్పు పాకిస్థాన్ బంగ్లాదేశ్‌గా అవతరించడానికి కారణమైంది. ఆ సమయంలో చైనా భారత్‌ను తీవ్రంగా విమర్శించడానికే పరిమితమైంది తప్ప, పాకిస్థాన్ తరఫున యుద్ధంలో దిగడానికి సాహసించలేదు. అప్పటి నుంచి ఏళ్ళుగా వివిధ ప్రభుత్వాలు చైనాతో సంబంధాలను సాధారణ స్థాయికి తేవడానికి ప్రయత్నించాయి. 1988లో అప్పటి ప్రధాని రాజీవ్ గాంధీ చైనా పర్యటన ఒక మహత్తర ఘటనగా మిగిలింది. ఇరు దేశాల మధ్య సంబంధాల మెరుగుకు ఈ పర్యటన ఊపిరినిచ్చింది. 1993లో వాస్తవ సరిహద్దు రేఖ వెంబడి శాంతి, సామరస్యాలను నెలకొల్పేందుకు వీలుగా ఒప్పందంపై సంతకాలు చేశారు. రెండు దేశాల మధ్య పెరుగుతున్న ద్వైపాక్షిక సంబంధాలకు, స్థిరత్వానికీ ఈ ఒప్పందం సాక్ష్యంగా నిలిచింది. 2003లో ప్రధాని అటల్ బిహారీ వాజపేయి హయాంలో సంబంధాలు, సమీకృత సహకారం అంశాలపై అనుసరించాల్సిన సిద్ధాంతాలపై ఇండో-చైనా సంతకాలు చేశాయి. సరిహద్దు సమస్య రాజకీయ కోణం నుంచి పరిష్కరించడానికి వీలుగా ప్రత్యేక ప్రతినిధులను నియమించడానికీ ఈ అంగీకారం కుదిరింది. 2005లో చైనా ప్రధాన మంత్రి వెన్ జియబావో భారత్‌ను సందర్శించినప్పుడు రాజకీయ పరామితులు, పాటించాల్సిన సూత్రాలపై ద్వైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకున్నాయి.

ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చైనాతో సంబంధాల మెరుగుకు చొరవతో కొన్ని చర్యలు తీసుకున్నారు. అహ్మదాబాద్ విచ్చేసిన చైనా అధ్యక్షుడు జి జిన్‌పింగ్‌ను ఆహ్వానించడంతో పాటు, మోడీ కూడా చైనాలో పర్యటించారు. మోడీ చేపట్టిన ఈ చర్యలే చైనా-ఇండియా మధ్య రాజకీయంగా సన్నిహిత సంబంధాలు నెలకొనడానికి ఇతోధికంగా కృషి చేశాయి. సరిహద్దు వివాదం, చైనా రహదారి, ఎన్ఎస్‌జిలో భారత్‌కు సభ్యత్వం అంశాలలో పెరుగుతున్న విభేదాల నేపథ్యంలో దక్షిణాసియా, హిందూ మహాసముద్ర ప్రాంతాలలో చైనా ఉనికి వంటి అంశాలను పక్కన పెట్టి మోడీ చైనాలోని ఉహాన్‌కు వెళ్ళారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశమయ్యారు. ఉహాన్ సదస్సు సృష్టించిన అనుకూల పవనాలు జై త్రైపాక్షిక సమావేశంతో అననుకూల సంకేతాలు వెలువడ్డాయి. కానీ, ఈ పరిణామం తప్పించుకోలేనిది. ఇందిరా గాంధీ నేతృత్వంలో అమెరికాతో సంబంధాలను మెరుగుపరచుకునే ప్రక్రియ ప్రారంభమైంది. అనంతరం రాజీవ్ గాంధీ, పివి నరసింహారావు, అటల్ బిహారీ వాజపేయి, డాక్టర్ మన్మోహన్ సింగ్ దానిని కొనసాగించారు. ఇది పౌర అణు ఒప్పందాన్ని 2005లో సాధించుకునేలా చేసింది. ఒక గ్రూపులో లేకుండా కూడా దేశ ప్రయోజనాలను కాపాడుకోవడం ఎలాగో భారత్ చేసి చూపించింది. జపాన్‌తో సైతం భారత్‌కు తరాల తరబడి అనుబంధం ఉంది. స్వాతంత్ర్య పోరాట సమయంలో గాంధీ ప్రతిపాదించిన అహింసా సిద్ధాంతాన్ని వ్యతిరేకించారు. జపాన్ మద్దతు తీసుకుని బ్రిటన్‌తో పోరాడారు. సాయుధ పోరాటంతోనే భారత్‌ను బ్రిటన్ శృంఖలాల నుంచి విముక్తం చేయగలదని భావించారు. 1943లో నేతాజీ తాత్కాలిక భారత ప్రభుత్వాన్ని కూడా ఏర్పాడుచేశారు. దీనిని జపాన్, జర్మనీ, ఇటలీ, తదితర దేశాలు అధికారికంగా గుర్తించాయి. నేతాజీ ఇండియన్ నేషనల్ ఆర్మీ(ఎన్ఐఎ)ని స్థాపించారు. దీనికి ఆజాద్ హింద్ ఫౌజ్ అనే పేరు కూడా ఉంది. 1944లో ఢిల్లీ చలో అనే నినాదంతో మిలటరీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఆర్మీ కోహిమా చేరింది. ఇంఫాల్‌ను స్వాధీనం చేసుకుంది. 1945లో హిరోషిమా, నాగసాకి పట్టణాలపై యునైటెడ్ నేషన్స్ మొట్టమొదటిసారి అణుబాంబులను ప్రయోగించింది. ఈ చర్యతో రెండో ప్రపంచ యుద్ధం ముగిసింది. జపాన్ అమెరికాకు దాసోహమంది. అప్పటి నుంచి ఏళ్ళ తరబడి జపాన్ అమెరికా ఛాయలోనే మెలిగింది. అమెరికాకు ఆప్తురాలిగా మారింది. ఆ సమయంలో సైతం భార-జపాన్ సంబంధాలు సజావుగానే ఉన్నాయి. ఆర్థిక భాగస్వామ్యం పరిఢవిల్లింది. జపాన్ పెట్టుబడులతో మౌలికరంగం అభివృద్ధి చెందింది. సుజుకీ మోటార్స్ సంస్థ పెట్టిన పెట్టుబడులు భారత ఆటోమొబైల్ రంగాన్ని ద్విగుణీకృతం చేశాయి. ఢిల్లీ మెట్రో వ్యవస్థ ఇరు దేశాల సహకారానికీ ప్రతీకగా నిలుస్తోంది. ప్రచ్ఛన్న యుద్ధానంతరం భారత్ తూర్పు దేశాల వైపు తన దృష్టిని మళ్ళించింది. ఆగ్నేయాసియా, జపాన్‌లపై భారత్ తన వైఖరిని పునర్నిర్వచించుకుంది. ద్వైపాక్షిక సంబంధాలను మరింత పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. జై త్రైపాక్షిక సదస్సుకు పూర్వం మోడీ కూడా భారత ప్రయోజనాలను కాపాడటం ఏ గ్రూపులోనూ చేరకుండానే సాధ్యమేనని నిరూపించారు. రష్యా-ఇండియా-చైనా(ఆర్ఐసి) త్రైపాక్షిక సదస్సు, షాంగై సహకార సంస్థ(ఎస్‌సిఒ) గ్రూపులలో ప్రస్తుతం భారత్ సభ్యురాలు. ఈ రెండూ భారత్‌ను విదేశాంగ విధానానికి స్వతంత్ర ప్రతిపత్తిని చేకూర్చి పెట్టాయి. జై త్రైపాక్షిక, చతుర్ముఖ స్థాయి చర్చలు ఇంకా నవజాత స్థాయిలో ఉంది. ఇంకా అభివృద్ధి చెందాల్సి ఉంది. ఈ గ్రూపులు చైనాతో దుష్పరిణామాలకు దారితీయకుండా భారత్ చూసుకోవాల్సి ఉండడం ప్రధానం.

అగ్రకులాలకు రిజర్వేషన్లెందుకు?



-ఆర్. కృష్ణయ్య, అధ్యక్షులు
జాతీయ బి.సి సంక్షేమ సంఘం

- కేంద్ర నిర్ణయం రిజర్వేషన్ల సిద్ధాంతానికి వ్యతిరేకం
- జనాభాలో 20శాతం ఉండి 80శాతం పదవులు అనుభవిస్తున్నారు
- వారికి పదిశాతం కోటా ఎందుకు?
- రాజకీయ చతురత ప్రదర్శిస్తున్న కాషాయ పార్టీ

అగ్రకులాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్లు పెట్టాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సిద్ధాంతానికి వ్యతిరేకం. రిజర్వేషన్లు పెట్టడానికి ప్రాతిపదిక సామాజిక వెనుకబాటుతనమే తప్ప ఆర్థిక ప్రతిపాదిక కాదు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలనం పథకం కాదు. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం అనేది రాజ్యాంగ మౌలిక విలువలకు సూత్రాలకు విరుద్ధమైన అంశం. సామాజిక వివక్షతకు చిన్నచూపునకు గురవుతున్న కులాలకు అధికారం ద్వారా సామాజిక హోదా పెంచాలనే లక్ష్యంతో పెట్టిన రిజర్వేషన్లు నేడు రాజకీయ నాయకుల చేతిలో గురితప్పాయి. పవిత్ర ఆశయం దారి తప్పింది. రాజకీయ నాయకులకు ఓట్ల వర్షం కోసం వాడుకునే సాధనంగా దిగజారింది. బిజెపి జాతీయ పార్టీ తన మౌలిక విలువలకు తిలోదకాలు ఇచ్చి కాదేదీ ఓట్ల కనర్హం అంటూ రాజకీయ చతురత ప్రదర్శిస్తోంది. ఇది ఎదుగుతున్న సమాజానికి ఉండవలసిన లక్షణం కాదు. ఈ సున్నితమైన రిజర్వేషన్ల అంశాన్ని బిజెపి రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకుంటుండడం నిర్వివాదమైన అంశం. ఎందుకంటే అసలు ఉద్యోగాల నియామకాలే లేవు. కేంద్రంలో 12 లక్షల ఉద్యోగాల ఖాళీలు ఉన్నాయి. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ రిజర్వేషన్లు కల్పించడం లో ఉన్న హేతుబద్ధత ఏమిటి? ఇది పచ్చి మోసం. ఇంకోవైపు నుంచి చూస్తే ఇది రాజకీయ రిజర్వేషన్లు మౌలిక సిద్ధాంతం విరుద్ధమైన అంశం. అగ్రకులాలకు రిజర్వేషన్లు పెట్టడం వలన రిజర్వేషన్ల మౌలిక లక్ష్యాన్ని దెబ్బ తీయడమే కాక రిజర్వేషన్ల పరిధి విస్తరిస్తుంది. దీనివల్ల ప్రజలకు అన్యాయం జరుగుతుంది. దీనికి ఒక ప్రతిపాదిక అంటూ లేకుండా పోయింది. సమాజంలో అసంతృప్తికి గురవుతున్న వర్గాలకు ఏదో ఒక ఎర వేయడం ప్రభుత్వానికి ఉండవలసిన లక్షణం కాదు. సిద్ధాంతాల వాస్తవాల ప్రతిపాదిక కార్యక్రమాలు ఉండాలి. ఎస్సీ/ఎస్టీ/బీసీలకు రిజర్వేషన్లు పెట్టడానికి సిద్ధాంతపరమైన పునాది ఉంది. కుల వ్యవస్థతో ముడిపడి ఉన్న మన భారతీయ సమాజం లో మొదట కులాన్ని నిర్మూలించడానికి ఎలాంటి నిర్మాణాత్మకమైన ప్రయత్నాలు జరగలేదు. కనీసం కులాల మధ్య ఉన్న అంతరాలు నిర్మూలించడానికి చర్యలు తీసుకోలేదు. మొదట కులం నిర్మూలించి ఆ తర్వాత కుల వ్యవస్థతో వచ్చిన అసమానతలను రూపుమాపి అందరికీ ప్రతిభ అభివృద్ధితో కూడిన సమాన అవకాశాలు కల్పించి అవసరమైన ఆర్థిక సామాజిక మార్పును తీసుకు రావడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 71 సంవత్సరాల కాలంలో ఘోరంగా విఫలమయ్యాయి. గత 71 సంవత్సరాలుగా 20 శాతం జనాభా ఉన్న అగ్రకులాలవారు 80 శాతం ఉన్నత పదవులు పొందారు దేశంలో ఇంతవరకు అయిన ప్రధానమంత్రులు ఒక నరేంద్రమోడీ మినహా, మిగతా 28 మంది ప్రధానమంత్రులు, రాష్ట్రపతులు, ముఖ్యమంత్రులు, గవర్నర్లు, చైర్మన్ లు అన్ని పదవులు అగ్రకులాల వారే పొందారు. ఆస్తులు, సంపద కూడా అగ్రకులాల ఆధీనంలో ఉన్నాయి. అధికారం చట్రంలో 80% ఉన్నత పదవులు అగ్రకులాల వారే పొందారు. 20 శాతం జనాభా ఉండి 80 శాతం పదవులు పొందుతున్న అగ్ర కులాల వారికి ఇంకా రిజర్వేషన్లు ఇవ్వడం ఏమిటి. ఇది చరిత్రను వక్రీకరించడమే, నిజాన్ని నిలువునా పాతి పెట్టడమే అవుతుంది. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదు. విద్యా, ఉద్యోగాలలో రిజర్వేషన్లు పెట్టడానికి రెండు సిద్ధాంత ప్రతిపాదకలు ఉన్నాయి. మొదటిది ప్రజాస్వామ్యంలో ప్రతి కులానికి, ప్రతి వర్గానికీ ఈ సమాజాన్ని నడపడంలో ముఖ్యంగా ప్రభుత్వ పాలనలో, అధికారంలో ఆయా కులాల జనాభా ప్రకారం వాటా ఇచ్చి భాగస్వామ్యం కల్పించడం. ఇక రెండవది పేద కులాలకు సాంఘిక వివక్షతకు గురవుతున్న కులాలకు వివక్షత తొలగించాలంటే అధికారంలో వాటా ఇచ్చి ఈ కులాల సామాజిక గౌరవం పెంచడం, ఆత్మవిశ్వాసం కలిగించడం. ఈ రెండు ప్రతిపాదికల్లో రిజర్వేషన్ లో పెట్టారు తప్ప ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి రిజర్వేషన్లు పెట్టలేదు. రిజర్వేషన్లు పేదరిక నిర్మూలన పథకం కాదు. పేదకులాల అభివృద్ధికి ఆర్థికపరమైన పథకాలు సరిపోతాయి. ఆత్మగౌరవం, సామాజిక హోదా పెంచడానికి అధికారం కావాలి. అధికారం రావాలంటే ఉన్నత ఉద్యోగాలు రాజకీయ పదవుల ద్వారా మాత్రమే సిద్ధిస్తుంది. ఆర్థికంగా అభివృద్ధి చేయాలంటే అనేక స్కీములు ప్యాకేజీలు మంజూరు చేయవచ్చు. ప్రభుత్వం పరంగా లభించే అనేక పథకాలను అగ్ర కులాలకు ఇస్తున్నారు. స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ హాస్టల్ అడ్మిషన్లు. రుణాల మంజూరు. బలహీనవర్గాల గృహ నిర్మాణ పథకం, స్వయం ఉపాధి పథకాలు తదితర పథకాలను మంజూరు చేస్తున్నారు. దానిని ఎవరు వ్యతిరేకించడం లేదు. రిజర్వేషన్లలో కులాలకు వాటా పోరాటమే తప్ప - అభివృద్ధి కోసం కాదు. నల్లజాతికి చెందిన అమెరికా అధ్యక్షుడిగా ఒబామా ఎంపికైతే నల్ల జాతి గౌరవం ఆత్మవిశ్వాసం పెరిగింది. బీసీ కులాల్లో దళిత కులాల ఈ వర్గాలకు చెందిన వారు ఉన్నత పదవులలో ఉంటే ఆ కులాలలో ఆత్మగౌరవం పెరుగుతుంది. రిజర్వేషన్ల లక్ష్యం ఏమిటి కులాన్ని- కుల వివక్షతను, సాంఘిక అసమానతలను ఆర్థిక కోణంలో చూడరాదు. సామాజిక వివక్షత వేరు. - ఆర్థికంగా వెనుకబడి ఉండడం వేరు. ఒక బీసీ కులం వారు ఆర్థికంగా ఉన్న సామాజికంగా గౌరవం ఉండదు. ఈ రిజర్వేషన్లను కుల వివక్షత తొలగించి సాంఘిక సమానత్వం సాధించడానికి పెట్టారే తప్ప ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కాదు. ఇంకా స్పష్టంగా చెప్పాలంటే ఆర్థికంగా బలపడడం వేరు. సామాజిక సమానత్వం సాధించడం వేరు. ఆర్థికంగా ఎదిగిన వారు సామాజికంగా ఎదగక పోవచ్చు. విద్యా. ఉద్యోగ రంగాలలో ఎదిగిన కుటుంబాల వారు సామాజికంగా అభివృద్ధి చెందుతారు. సామాజిక వికాసం అధికారులతో ముడిపడి ఉంది. రిజర్వేషన్లు కల్పించడం వెనుకగల ఉద్దేశం ఈ వర్గాలను ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కాదు. ఈ కులాలకు ప్రభుత్వ పరిపాలనలో భాగస్వామ్యం కల్పించి అధికారంలో వాటా ఇవ్వాలనేది ప్రధాన ఉద్దేశం. ఈ పేద కులాలకు అధికారంలో వాటా కల్పిస్తే ఈ హోదా ద్వారా ఈ కులాల గౌరవం పెరిగి సాంఘిక వివక్షత చూపడానికి అవకాశం కలుగుతుందనేది ప్రధాన ఆశయం. రిజర్వేషన్ల ద్వారా చదువుకుంటారు. రిజర్వేషన్ల ద్వారా ఉద్యోగాలు వస్తాయి. ఉద్యోగాల ద్వారా అధికారం లభిస్తుంది. అధికారం ద్వారా సాంఘిక హోదా పెరుగుతుంది. సాంఘిక వివక్షత, సాంఘిక అసమానతలు తొలగిపోతాయి. ఈ కులాల గౌరవం పెరుగుతుంది. ఇది రిజర్వేషన్ల సిద్ధాంత ప్రాతిపదిక. అందుకే రిజర్వేషన్లు పెట్టారు తప్ప ఆర్థికగా అభివృద్ధి చేయడానికి కాదు. దీనిని అగ్రకులాలు అర్థం చేసుకోవాలి. అంటరాని కులాలకు అస్పృశ్యతకు గురవుతున్న కులాలకు సామాజిక హోదా, గౌరవం పెంచడానికి ఆయా రంగాలలో ప్రాతినిత్యం పెంచాలి. ఈ వర్గాలకు అధికారంలో వాటా ఇవ్వాలి. రిజర్వేషన్ల ద్వారా ఉన్నత స్థాయి ఉద్యోగాలలో చేరితే ఈ వర్గాలకు చెందిన వారి సాంఘిక హోదా పెరుగుతుంది. మన సమాజంలో ఒక వ్యక్తిని తక్కువ కులం వారనే తక్కువ దృష్టి తో చూస్తారే తప్ప ఆర్థిక ప్రాతిపదికగా చూడరు. బి.సి కులాల్లోని చాకలి, మంగలి, వడ్డెర, కురుమ, బుడుబుక్కల, దాసరి, మేదరి, గొల్ల, కుమ్మరి తదితర కులాలవారినీ, ఎస్సి లోని మాల, మాదిగా తదితర కులాల్లో ఎవరైనా ధవంతులు, భూస్వాములు ఉన్న వారిని సమాజం అంటరాని వారిగానే తక్కువ చూపుచూస్తారు. వారికీ సాంఘిక హోదా, గౌరవం ఇవ్వరు. అదే అగ్రకులాలో పేదవారు ఉన్న వారికి దొర, పటేల్, పంతులు అంటూ గౌరవంగా పిలుస్తారు. గ్రామాలలో గౌరవంగా చూస్తారు. ఒక వ్యక్తికి సమాజంలో లభించే గౌరవం ఆర్థిక స్థితిని బట్టి కాక కులాన్ని బట్టి గౌరవించే సంప్రదాయం రెండు వేల సంవత్సరాలుగా మన దేశంలో కొనసాగుతుంది. ఈ వ్యత్యాసాలు పోవాలంటే పేదల కులాలకు అధికారం హోదా పదవులు చదువు కావాలి. అధికార పదవుల ద్వారా అధికారంలోకి వస్తే పేద కులాల సాంఘిక హోదా పెరుగుతుంది. దళిత , బి.సి కులాల వారు ఉన్నత ఉద్యోగాలలో చేరినపుడు మాత్రమే వారి సామాజిక హోదా పెరుగుతుంది. ఉదాహరణకు రిజర్వేషన్ల నుండి వచ్చిన ఎస్సీ ఎస్టీ బీసీ కులాల వారు ఒక కలెక్టర్ గానో, డిప్యూటీ కలెక్టర్ గానో, ఒక ప్రొఫెసర్ గానో ఉన్నత ఉద్యోగాలలో ఎంపికైన అప్పుడు వారికి సమాజంలో అగ్ర కులాల వారితో సమానంగా సభలో కూర్చుండ బెడతారు. గౌరవం ఇస్తారు. అదే ఆస్తిపరుడు ధనవంతుడు ఎవరైనా ఎస్సీ/ఎస్టీ /బీసీ కులాలలో ఉన్నవారికి గౌరవం హోదా ఇవ్వరు. అధికారానికి సాంఘిక హోదాకు అవినాభావ సంబంధం ఉంది పేద కులాల సాంఘిక హోదా గౌరవం పెరగాలంటే ఉన్నత ఉద్యోగం చేయాలి. ఉన్నత ఉద్యోగాలలో చేరాలంటే రిజర్వేషన్లు కావాలి. అందుకే పేద కులాల వారికి రిజర్వేషన్లు పెట్టారు. పైగా మన సమాజంలో ఆర్థిక స్థితి శాశ్వతం కాదు. కులం శాశ్వతం. ఈరోజు పేదవాడు రేపు కోటీశ్వరుడు కావచ్చు, అలాగే కోటీశ్వరుడు బిచ్చగాడు కావచ్చు. కానీ తక్కువ కులం వారు అగ్రకులం వారు కారు. అగ్రకులం వారు తక్కువగా మారరు. ఇది ఒక వాస్తవికమైన, సామాజిక విధానం ఘనీభవించిన సత్యం. **(తరువాయి రేపటి సంచికలో)**

ఎన్‌పీసీఐపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆందోళన

న్యూఢిల్లీ: నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) కార్పొరేషన్ దేశంలోని చెల్లింపు సేవలపై గుత్తాధిపత్యం సాధిస్తోందని ఆర్‌బీఐ ఆందోళన చెందుతోంది. ఒక వేళ ఇదే పరిస్థితి ఏర్పడి ఆ సంస్థ ఏదైనా సాంకేతిక సమస్యల్లో చిక్కుకుంటే భారత్‌లోని రిటైల్ చెల్లింపు సేవలు కష్టమైపోతాయని భావిస్తోంది. ఇప్పటికే ఎన్‌పీసీఐ దేశంలోని సగానికి పైగా డిజిటల్ చెల్లివులను పర్యవేక్షిస్తోంది. ఇటీవల దేశంలో చెల్లింపు సేవలను కొన్ని సంస్థలకే పరిమితం చేయడంపై జరిగిన చర్చలో ఆర్‌బీఐ ఈవిధంగా అభిప్రాయపడింది. కొన్ని రకాల చెల్లింపు సేవలకు నేషనల్ ఫైనాన్స్ స్విచ్, ఇమిడియట్ పేమెంట్‌సర్వీస్, యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్ వంటివి మాత్రమే ఉన్నాయి. ఈ రంగంలో పోటీని, సృజనాత్మకతను ప్రోత్సహించాల్సి ఉందని పేర్కొంది. అత్యంత వేగంగా ఎదుగుతున్న ఈ రంగంలో కొత్త సంస్థల అవసరం చాలా ఉందని ఆర్‌బీఐ భావిస్తోంది.

దేశ వ్యాప్తంగా చెల్లింపు సేవలను ప్రోత్సహించేందుకు రిజర్వుబ్యాంక్ ఈ రంగంలో కొత్త వారిని ప్రోత్సహిస్తుంది. రిటైల్ చెల్లింపు సేవలన్నీ ఒకే చోట కేంద్రీకృఎతం కాకుండా ఉండటమే ఆర్‌బీఐ లక్ష్యం. ఆర్థిక స్థిరత్వం దిశగా పురోగతి సాధించేందుకు కూడా పోటీ, సృజనాత్మకతను ప్రోత్సహించాల్సి ఉంది ఆర్‌బీఐ ఒకనోట్‌లో పేర్కొంది.


బిజినెస్

23-1-2019 ... మార్కెట్ సమాచారం

సెన్సెక్స్	
ఆరంభం	36,467.12
గరిష్ఠం	36,701.03
కనిష్ఠం	36,351.77
ముగింపు	**36,108.47**
మార్పు (పా)	-336.17
మార్పు (శా)	-0.92

& నిఫ్టీ	
ఆరంభం	10,949.80
గరిష్ఠం	10,949.80
కనిష్ఠం	10,867.70
ముగింపు	**10,831.50**
మార్పు (పా)	-91.25
మార్పు (శా)	-0.84

ఎన్ఎస్ఈ ఇండియా మార్కెట్ గ్రాఫ్



సెక్టోరల్ ఇండెక్స్‌లు

ఇండెక్స్	ప్రస్తుతం	మార్పు (పా)	మార్పు (శా)
S&P BSE SENSEX 50	11,333.77	-86.74	-0.76
S&P BSE SENSEX Next 50	32,155.36	-193.84	-0.60
S&P BSE 100	11,092.12	-82.36	-0.74
S&P BSE Bharat 22 Index	3,363.66	-36.46	-1.07

అత్యధిక లాభాల్లో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
TATASTEELPP	36.70	+3.30	+9.88
GRANULES	93.20	+6.55	+7.56
IBREALEST	83.30	+5.60	+7.21
NAUKRI	1,727.30	+100.70	+6.19
SYMPHONY	1,218.70	+65.05	+5.64

భారీ నష్టంలో...

కంపెనీ (కోడ్)	ప్రస్తుతం	మార్పు (రూ)	మార్పు (శా)
ICICIPRULI	305.70	-38.30	-11.13
DEEPAKFERT	113.25	-6.40	-5.35
RNAM	148.45	-7.70	-4.93
REPCOHOME	408.70	-20.60	-4.80
ITC	277.70	-12.05	-4.16

టాప్ టర్నోవర్

కంపెనీ (కోడ్)	ధర (రూ)	టర్నోవర్	వాల్యూమ్
SUNPHARMA	430.75	137.63	3224628
YESBANK	197.30	74.44	3782064
RATNAMANI	874.10	67.11	850351
HATHWAY	31.70	57.03	18021626
ITC	277.70	52.99	1855216

రూపాయి మారకపు విలువ

కరెన్సీ	మారకపు విలువ	కరెన్సీ	మారకపు విలువ
డాలర్	71.3782	యూరో	81.2308
యన్	65.15	పౌండ్	91.8913

అమ్మకాల ఒత్తిడితో భారీ నష్టాలు

- 336 పాయింట్లు పతనమైన సెన్సెక్స్ ● 91 పాయింట్లు కోల్పోయిన నిఫ్టీ
- నష్టపోయిన ఐటీ, బ్యాంకింగ్, ఆటో షేర్లు ● తగ్గిన బంగారం ధర
- పది గ్రాముల బంగారం రూ. 33,210 ● స్వల్పంగా పెరిగిన వెండి ధరలు



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నాడు భారీ నష్టాలను మూటగట్టుకున్నాయి. ఉదయం ఫ్లాట్ గా ఆరంభమైన మార్కెట్లు... ఆ తర్వాత నష్టాల్లోనే కొనసాగుతూ, చివరకు భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయంగా సానుకూలాంశాలు లేకపోవడంతో చివరి గంటలో మదుపరులు అమ్మకాలకు మొగ్గుచూపారు. ఈ క్రమంలో ఐటీ, బ్యాంకింగ్, ఆటో తదితర షేర్లు నష్టపోయాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 336 పాయింట్లు కోల్పోయి 36,108కి పడిపోయింది. నిఫ్టీ 91 పాయింట్లు నష్టపోయి 10,831 వద్ద స్థిరపడింది. బీఎస్ఈ సెన్సెక్స్ లో ఐటీసీ, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హౌసింగ్ డెవలప్ మెంట్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, కొటక్ మహీంద్రా బ్యాంక్ తదితర కంపెనీలు నష్టపోయాయి. యస్ బ్యాంక్, టాటీ స్టీల్, సన్ ఫార్మా, వేదాంత, హిందుస్థాన్ యూనీలీవర్ తదితర సంస్థలు లాభాల్లో ముగిశాయి.

తగ్గిన పసిడి.. పెరిగిన వెండి ధరలు: అంతర్జాతీయ పరిణామాల కారణంగా బుధవారం బంగారం ధర తగ్గింది. రూ.115 తగ్గడంతో పది గ్రాముల స్వచ్ఛమైన పసిడి రూ.33,210కి చేరింది. దేశీయ మార్కెట్లో ఆభరణాల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ మందగించడం బంగారం తగ్గుదలకు మరో కారణంగా బులియన్ ట్రేడింగ్ వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉంటే వెండి ధర మాత్రం పెరిగింది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల దగ్గర నుంచి డిమాండ్ లభించడంతో వెండి ధర పెరిగినట్లు ట్రేడర్లు చెబుతున్నారు. రూ.310 పెరగడంతో కిలో వెండి రూ.40,160కి చేరింది. అటు అంతర్జాతీయంగానూ బంగారం ధర తగ్గింది. న్యూయార్క్ మార్కెట్లో బంగారం ధర 0.11శాతం తగ్గడంతో ఔన్సు 1,284.30డాలర్లు పలికింది. వెండి 0.16శాతం పెరగడంతో ఔన్సు 15.43డాలర్లు పలుకుతోంది. 99.9శాతం పసిడి ధర రూ.33,210గా ఉండగా, 99.5శాతం పసిడి ధర రూ.33,060గా ఉంది. నిన్నటి ట్రేడింగ్‌లో పసిడి రూ.125 పెరిగిన విషయం తెలిసిందే.

రాజకీయ ప్రకటనలపై పారదర్శకత




- ఎన్నికలు సమీపిస్తున్న వేళ గూగుల్ కీలక నిర్ణయం ● ప్రకటనలు ఎవరు ఇస్తున్నారో చూస్తాం ● దాని ఖర్చు వివరాలను కూడా వెల్లడిస్తాం ● సరికొత్త పాలసీని అమలు చేస్తామన్న గూగుల్ ● ప్రకటనదారులు ఈసీ సర్టిఫికెట్ తేవాల్సిందే
- ధ్రువీకరించిన తరువాతనే అనుమతులు

న్యూఢిల్లీ: దేశంలో సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ప్రముఖ సామాజిక మాధ్యమం గూగుల్ కీలక నిర్ణయం తీసుకుంది. ఆన్‌లైన్‌లో వచ్చే రాజకీయ ప్రకటనలపై పూర్తి పారదర్శకత పాటించనున్నట్లు మంగళవారం ఓ ప్రకటనలో వెల్లడించింది. ఇకపై ప్రకటనలకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని అందివ్వాలని నిర్ణయించినట్లు పేర్కొంది. అలాగే ఆ ప్రకటనలను ఎవరు ఇచ్చారు? దీనికి వారు వెచ్చించిన ఖర్చు ఎంత? వంటి వివరాలను సైతం వెల్లడించనున్నట్లు తెలిపింది. ఇండియా పొలిటికల్ యాడ్స్ ట్రాన్స్‌పరెన్సీ రిపోర్ట్ పేరిట నూతన పాలసీని తీసుకువచ్చినట్లు వెల్లడించింది.

దీని ప్రకారం ప్రకటనదారులు ఇకపై తమ ప్రకటనలకు సంబంధించి భారతీయ ఎలక్షన్ కమిషన్ (ఈసీఐ) లేదా ఈసీఐ అధికారులు అనుమతినిస్తూ జారీ చేసిన సర్టిఫికెట్లు తీసుకురావాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. అలాగే ప్రకటనదారుల గుర్తింపును ధ్రువీకరించిన తర్వాతనే రాజకీయ ప్రకటనలు ఇస్తామని పేర్కొంది. దీనికి సంబంధించిన వెరిఫికేషన్ ప్రక్రియను ఫిబ్రవరి 14 నుంచి మొదలుపెడతామని తెలిపింది. ఈ ప్రకటనలు మార్చి నుంచి అందుబాటులోకి వస్తాయని వెల్లడించింది. త్వరలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సామాజిక మాధ్యమాల్లో ప్రజలను ప్రభావితం చేసేలా ప్రకటనలు ఇస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఇటీవల కేంద్ర ప్రభుత్వం హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనికి సంబంధించి ఐటీ చట్టంలో పలు సవరణలు సైతం చేసింది. దీంతో అప్రమత్తమైన సామాజిక మాధ్యమాలు.. ప్రకటనల విషయంలో పలు జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఇప్పటికే ట్విటర్, ఫేస్‌బుక్ ప్రకటనల విషయంలో నిబంధనలు విధించగా.. తాజాగా గూగుల్ కూడా ప్రకటనదారులకు నిబంధనలు విధించింది.

ఆర్థిక సంవత్సరం అంటే జనవరి - డిసెంబర్?

- 'ఏప్రిల్ - మార్చి'ని మార్చాలనుకుంటున్న కేంద్రం
- నరేంద్ర మోదీ సర్కారు మరో కీలక నిర్ణయం
- వ్యవసాయ ఉత్పత్తి ఆధారిత ఆర్థిక సంవత్సరం
- అతి త్వరలోనే ప్రకటన చేయనున్న కేంద్రం



న్యూఢిల్లీ: నరేంద్ర మోదీ సర్కారు మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్థిక సంవత్సరం అంటే, ఇప్పటివరకూ అమలవుతున్న ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకూ కాకుండా జనవరి 1 నుంచి డిసెంబర్ 31 మధ్య నిర్ణయిస్తూ నిర్ణయం తీసుకోనుంది. ఈ విషయమై గతంలోనే వార్తలు రాగా, వ్యవసాయ ఉత్పత్తి ఆధారిత సంవత్సరం ఉంటే బాగుంటుందని, బ్రిటీష్ పాలనలో ప్రారంభమైన సంప్రదాయాలు పోవాలన్న కారణాలతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. సాధ్యమైనంత త్వరలోనే ఈ విషయంలో అధికారిక ప్రకటన వెలువడుతుందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి.

కాగా, గతంలో జరిగిన నీతి అయోగ్ సమావేశంలో ముఖ్యమంత్రులను ఉద్దేశించి మాట్లాడుతున్న వేళ, నరేంద్ర మోదీ ఆర్థిక సంవత్సర కాలాన్ని మార్చే అంశం పరిశీలిస్తున్నామని ప్రస్తావించిన సంగతి తెలిసిందే. ఆపై వివిధ వర్గాల నుంచి అభిప్రాయాలను తీసుకున్న కేంద్రం, ఈ మేరకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గతంలో బడ్జెట్ ఫిబ్రవరి నెలలో ఆఖరి పనిదినాన పార్లమెంట్ ముందుకు వస్తుండగా, దాన్ని ఫిబ్రవరి 1కి మార్చిన సంగతి తెలిసిందే. ఆర్థిక సంవత్సరం జనవరి నుంచి డిసెంబర్ వరకూ పరిగణనలోకి తీసుకున్న పక్షంలో బడ్జెట్ డిసెంబర్ ఆఖరివారంలోపు పార్లమెంట్ ముందుకు వస్తుంది.

సీనియర్ సిటిజన్స్‌కు జన స్మాల్ ఫైనాన్స్ అధిక వడ్డీ




హైదరాబాద్: ఈ సంవత్సరం గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వయో వృద్ధులకు అధిక వడ్డీని ఇవ్వనున్నట్టు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ ప్రకటించింది. జనవని 28 వరకూ చేసే డిపాజిట్లపై 9.75 శాతం వడ్డీని అందిస్తామని బ్యాంకు ఎండీ, సీఈఓ అజయ్ కన్వాల్ వెల్లడించారు. జాతి భవిత కోసం అవసరమైన నిధుల సమీకరణలో భాగంగా, 70వ రిపబ్లిక్ దినోత్సవాలను పురస్కరించుకుని ఈ ఆఫర్‌ను దగ్గర చేసినట్టు ఆయన తెలిపారు. దేశంలోని సీనియర్ సిటిజన్లకు తాము ఇస్తున్న గౌరవం ఇదని ఆయన అన్నారు. వచ్చే రెండేళ్లలో 40 లక్షల మంది కస్టమర్లకు సేవలందించాలన్న లక్ష్యంతో కృషి చేస్తున్నామని తెలిపారు.

మార్కెట్లో ఆదిదాస్ కొత్త ఉత్పత్తులు



న్యూఢిల్లీ: ఆల్ఫా బౌన్స్ పేరిట భారత మార్కెట్లో ఆదిదాస్ తన కొత్త ఉత్పత్తులను విడుదల చేసింది. అథ్లెట్లకు, వ్యాయామం చేసేవారికి, స్పోర్టీ లుక్ కోరుకునే వారికి ఇవి చక్కగా నప్పుతాయని, మూడు వేరియంట్లలో వీటిని విడుదల చేశామని సంస్థ తెలిపింది. గురువారం నుంచి ఇవి మార్కెట్లో అందుబాటులో ఉంటాయని, టార్షన్ / బౌన్స్, ఫోర్జింగ్, ట్రాక్షన్ వేరియంట్లలో లభిస్తాయని ప్రకటించింది.

విస్తరణ ప్రణాళికల్లో ఫుడీబడ్డీ



హైదరాబాద్: రానున్న ఆరు నెలల కాలంలో 10 వేల హోమ్ చఫ్ సేవలు అందుబాటులోకి తేవడమే లక్ష్యంగా పెట్టుకున్న నైబర్‌హుడ్ ఫుడ్ నెట్‌వర్క్ ఫుడీబడ్డీ, విస్తరణ ప్రణాళికలను అమలు చేయాలని నిర్ణయించింది. ఇప్పటికే హైదరాబాద్‌లో 15 వేల గృహాలకు చేరైవై, సుమారు 20 వేల భోజనాలను విక్రయించిన సంస్థ, నివాస ప్రాంతాలకు సమీపంలోనే ఉండే హోమ్ చెఫ్ లను వారితో కలుపుతోంది. ఇంటి వంటను అందించే విశ్వసనీయ అమ్మకందారులను, వినియోగదారులను గుర్తించి సేవలందిస్తున్నామని సంస్థ ఒక ప్రకటనలో వెల్లడించింది. హైదరాబాదీ వంటకాల్లో అద్భుతమైన రీతిలో మొఘల్, నవాబీ, ఆంధ్రా వంటకాల రుచులను అందించే మంచి కుక్‌లను అందిస్తున్నామని సంస్థ వ్యవస్థాపకులు అఖిల్ సేథురామన్, రచనారావు, అనుప్ గోపీనాథ్‌లు వెల్లడించారు. మరో 12 నెలల కాలంలో ఐదు నగరాలకు విస్తరించే ఆలోచనలో ఉన్నట్టు తెలిపారు.

కడపలో హెచ్‌డీఎఫ్‌సీ కార్యాలయం



కడప: విస్తరణ ప్రణాళికల్లో భాగంగా కడప నగరంలో హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీ హెచ్‌డీఎఫ్‌సీ తన కార్యాలయాన్ని ప్రారంభించింది. ఇది ఆంధ్రప్రదేశ్‌లో హెచ్‌డీఎఫ్‌సీకి 13వ కార్యాలయం. జిల్లా పరిషత్ ఆఫీసు రోడ్‌లోని ఈ శాఖ ద్వారా కడపతో పాటు రాజంపేట, జమ్మలమడుగు, బద్వేల్, మైదుకూరు, ప్రొద్దుటూరు, పులివెందుల, రాయచోటి ప్రాంతాలకు తాము దగ్గరయ్యామని, శాఖను ప్రారంభించిన అనంతరం తెలుగు రాష్ట్రాల రీజనల్ హెడ్ రాజన్ టాండన్ వెల్లడించారు. మైనింగ్ పరిశ్రమలతో పాటు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగంలో విస్తరిస్తున్న జిల్లా ఆర్థిక వృద్ధికి తమ కార్యాలయం సహకరిస్తుందని ఆయన అన్నారు.

ఆధార్ భద్రత కోసం 'ఏబీ' సేవలు

న్యూఢిల్లీ: డిజిటల్ ఐడెంటిటీ, బయో మెట్రిక్ సాంకేతికతలో సేవందిస్తున్న స్వీడన్ సంస్థ ఐడెంటిటీ డివిసెస్ స్వీడన్ ఏబీ, సరికొత్త బయోమెట్రిక్ ప్రైవసీ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించింది. బీపీపీ (బయోమెట్రిక్ ప్రైవసీ ప్లాట్‌ఫామ్)ను ప్రారంభించిన సంస్థ డేటా సెక్యూరిటీ, ప్రైవరీ, కన్సెంట్, నమ్మకత్వం తదితరాల్లో ప్రపంచంలోని అతిపెద్ద బయోమెట్రిక్ డిజిటల్ ఐడెంటిటీ కార్యక్రమంగా నిలిచి, 90 కోట్ల మంది వివరాలు సేకరించిన ఆధార్ సమాచార భద్రతకు సహకరించనుంది. వ్యక్తిగత సమాచార భద్రత అత్యంత ప్రాధాన్యమైన అంశమని వెల్లడించిన ఐడెంటిటీ డివిసెస్ సీఈఓ డేవిడ్ బుర్నెట్, సమాచార వాడకం, పంచుకోవడం తదితరాంశాల్లో సేవలందిస్తామని తెలిపారు.

గ్రామీణ లబ్దిదారులకు పిరామల్ స్వాస్త్ సేవలు

న్యూఢిల్లీ: నాన్ ప్రాఫిట్ ఆర్గనైజేషన్‌గా పనిచేస్తున్న పిరామల్ స్వాస్త్, ఉద్యోగులు సమ్మె చేస్తున్న సమయంలో కూడా గ్రామీణ లబ్దిదారులకు 90 శాతం సేవలను నిరాటంకంగా కొనసాగించింది. పలు రాష్ట్రాల్లో ప్రభుత్వాల సంక్షేమ పథకాల్లో భాగంగా అందుతున్న వైద్య సేవలను పిరామల్ స్వాస్త్ అందిస్తున్న సంగతి తెలిసిందే. ఏపీలో రెండేళ్లనాడు చంద్రన్న సంచార చికిత్సను ప్రారంభించిన సంస్థ ఇప్పటివరకూ 292 సంచార వాహనాల ద్వారా 13,523 గ్రామాల్లో పర్యటించిందని సంస్థ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమంలో పనిచేస్తున్న కొంతమంది ఏపీ ప్రభుత్వ ఉత్తర్వులకు విరుద్ధంగా సమ్మెకు దిగారని, అత్యవసర సేవల చట్టం ప్రకారం, ఉద్యోగులు సమ్మె చేపట్టడం చట్ట విరుద్ధమని తెలిపింది. తాము ప్రస్తుతం అద్దె వాహనాలు, తాత్కాలిక సిబ్బందితో వైద్య సేవలను కొనసాగిస్తున్నట్టు పేర్కొంది.

రోజువారీ పనులను సులువుగా చక్కబెట్టే 'విజ్జీ'




హైదరాబాద్: ట్రాఫిక్ జామ్, రోజువారీ పనులను చక్కబెట్టుకోవడం కిరాణా సరుకులు కొనుగోలు చేయడం, డ్రై క్లీనర్ల నుండి బట్టలు సేకరించడం, యుటిలిటీ బిల్లులు చెల్లించడం తదితర ఒత్తిడిపెంచే పనుల నుంచి ఉపశమనం కలిగించేందుకు 'విజ్జీ' పేరిట సరికొత్త యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్టు ఎంటర్‌ప్రెన్యూరర్ రవి గొల్లపూడి వెల్లడించారు. 'నిత్యమూ ఉండే ఈ కష్టాలు ఇంటి నిర్వహణ లేదా వ్యాపార నిర్వహణలో ఇబ్బందులు పెట్టకమానవు. అది ఇంట్లో పనులు చేసుకునే గృహిణి లేదా తల్లయినా లేక ఉద్యోగం చేసుకునే స్త్రీ అయినా, చిన్న వ్యాపారి అయినా... వారి విలువైన సమయంలో ఎంతో కొంత రోజువారీ పనులకు వెచ్చించక తప్పదు. ఇప్పుడు 'విజ్జీ'తో ఆకష్టాలు తీరే సమయం ఆసన్నమైంది' అని ఆయన అన్నారు. 'విజ్జీ'లో ప్రతి కిమీ ధర మరియు దూరం ఆధారంగా ఛార్జీలు వసూలు చేయబడతాయని, ఎంచుకునే సేవలు, సమయాన్ని బట్టి, కస్టమర్లకు ఇష్టపడే సమయం ఆధారంగా సేవలందుతాయని ఆయన అన్నారు. వినియోగదారుడు యాప్ లేదా ఫోన్ కాల్ ద్వారా అభ్యర్థనను ఉంచవచ్చని, బహుళ అభ్యర్థనలను ఉంచడానికి మరియు ట్రాక్ చేయడానికి 'విజ్జీ ఆన్ వెబ్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. తమకు అనువైన సమయంలో షెడ్యూల్ చేయవచ్చు. ఒక రోజులో బహుళ పనులను కలిగి ఉన్న వినియోగదారులకు 4 మరియు, 8 గంటల ప్యాకేజీలను కోరవచ్చని అన్నారు. విజ్జర్స్ పేరిట కస్టమర్ల వద్దకు వచ్చే తమ ప్రతినిధులు, వారికి అవసరమైన అన్ని పనులనూ సమయానుకూలంగా చక్కబెడుతారని తెలిపారు. ఇప్పటికే తాము పైలట్ ప్రాజెక్టుగా పలువురికి సేవలందించామని రవి గొల్లపూడి వెల్లడించారు.

స్మార్ట్ బ్రాండ్‌ను విస్తరించిన టైటాన్

TITAN

హైదరాబాద్: టైటాన్ గ్రూప్ బ్రాండ్లలో ఒకటైన ఎస్ఎఫ్, తాజాగా స్మార్ట్ బ్రాండ్ విభాగాన్ని విస్తరిస్తూ, ఎస్ఎఫ్ రష్ పేరిట సరికొత్త ప్రొడక్టులను విడుదల చేసింది. యువత అవసరాలను దృష్టిలో ఉంచుకుని వీటిని తయారు చేశామని, రూ. 999 ధర నుంచి ఇవి లభిస్తాయని తెలిపింది. బ్లూటూత్ సాయంతో పనిచేసే ఇవి, యాక్టివిటీ ట్రాకర్, యాక్టివ్ స్లీప్ ట్రాకింగ్, డిస్టెన్స్ ట్రాకర్, కేలరీ కౌంటింగ్ వంటి ఫీచర్లతో లభిస్తాయని టైటాన్ వాచెస్ అండ్ యాక్సెసరీస్ విభాగం సీఎంఓ శ్రీమతి సుపర్ణ మిత్రా తెలిపారు. ఇవి ఫ్లిప్‌కార్ట్, టాటా క్లిక్, టైటాన్ వెబ్‌సైట్లలో అందుబాటులో ఉంటాయని అన్నారు.

ట్రంప్ పెద్ద జాత్యహంకారి: బెర్ని శాండర్స్



వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పై రాజకీయవేత్త, వార్మోంట్ సెనేటర్ బెర్ని శాండర్స్ తీవ్ర విమర్శలు చేశారు. ట్రంప్ పెద్ద జాత్యహంకారి అని విమర్శించారు. సౌత్ కరోలినాలో మార్టిన్ లూథర్ కింగ్ డే సందర్భంగా నిర్వహించిన ఓ కార్యక్రమంలో శాండర్స్ మాట్లాడుతూ, దేశాన్ని జాతి, రంగు, లింగ, ప్రాంతాలవారీగా విభజించేందుకు ట్రంప్ యత్నిస్తున్నారని అన్నారు. గత కొంత కాలంగా అనేక మంది తీవ్ర వివక్షకు గురవుతున్నారని చెప్పారు. ట్రంప్ జాత్యహంకారంతో లక్షలాది మంది ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. తినటానికి తిండి కూడా లేక బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. షట్ డౌన్ తో అమెరికా ఆర్థిక వ్యవస్థ దెబ్బతినే ప్రమాదం ఉందని చెప్పారు. ఇండిపెండెంట్ సెనేటర్ గా శాండర్స్ వ్యవహరిస్తున్నారు.

ఎయిరిండియా మాజీ ఛైర్మన్‌పై సీబీఐ కేసు: ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ ఎయిరిండియా మాజీ ఛైర్మన్, ఎండీ అరవింద్ జాదవ్‌పై సీబీఐ కేసు నమోదైంది. ఎయిరిండియా నియామకాల్లో జాదవ్ అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో సీబీఐ దర్యాప్తు ప్రారంభించింది. కెప్టెన్ ఎ.కథ్‌పాలియా, కెప్టెన్ అమితాబ్ సింగ్, కెప్టెన్ రోహిత్ భాసిన్, అప్పటి ఎయిరిండియా జనరల్ మేనేజర్లకు ప్రయోజనాలు చేకూర్చేలా జాదవ్ నియామకాలు చేపట్టారని ఆరోపణలు వచ్చాయి. దీంతో దర్యాప్తు చేపట్టిన సీబీఐ జాదవ్‌తో పాటు ఎయిరిండియా మాజీ సీనియర్ ఉద్యోగులపై కూడా ఎఫ్ఐఆర్ నమోదు చేసింది.

ఒక్కో ఉద్యోగికి బోనస్‌గా రూ. 62 లక్షలు



బీజింగ్: పండుగల నేపథ్యంలో కంపెనీలు ఉద్యోగులకు బోనస్‌లు ప్రకటించడం చూస్తూనే ఉంటాం. కానీ చైనాకు చెందిన ఓ కంపెనీ మాత్రం తమ ప్రతి ఉద్యోగికి రూ.62 లక్షలు చొప్పున బోనస్ ప్రకటించింది. వివరాల్లోకెళితే.. చైనాలో న్యూఇయర్ ఫెస్టివల్ మొదలైంది. ఏటా ఈ ఫెస్టివల్ మొదలైనప్పుడు కంపెనీలు ఉద్యోగులకు బోనస్‌లు ప్రకటిస్తుంటాయి. ఈ నేపథ్యంలో నాన్‌చాంగ్ నగరానికి చెందిన ఓ కంపెనీ బోనస్‌గా 300 మిలియన్ యువాన్లు (దాదావు రూ.34 కోట్లు)డబ్బు కట్టలను గుట్టలుగా పేర్చింది. ఈ డబ్బును కంపెనీ కార్యాలయంలో ప్రదర్శనగా ఉంచారు. ఈ కంపెనీలో దాదావు 5000 మంది ఉద్యోగులు ఉన్నారు. వారిలో ఒక్కో ఉద్యోగికి రూ.62 లక్షల చొప్పున బోనస్‌లు అందజేసింది. ఇంత భారీ మొత్తాన్ని ఎలా ఖర్చుపెట్టాలో అర్థంకావడంలేదు అని ఓ ఉద్యోగి మీడియా ద్వారా వెల్లడిస్తూ సంబరపడిపోయాడు. గతంలోనూ చైనాకు చెందిన ఓ కంపెనీ ఇదే విధంగా ఉద్యోగులకు బోనస్‌లు ప్రకటించింది. కంపెనీలోని ఓ హాలులో డబ్బు కట్టలను గుట్టలుగా పోసింది. ఒక్కో ఉద్యోగికి పరిమిత సమయం ఇచ్చి ఆ సమయంలో ఎంత డబ్బును తీసుకెళ్లగలిగితే అంత మొత్తం వారికి బోనస్‌లుగా ఇచ్చేసింది.

నిప్పాన్‌తో హోండా భాగస్వామ్యం



న్యూఢిల్లీ: సరికొత్త ఇంజనాయిల్ బ్రాండ్ ఎనియోస్‌ను భారత మార్కెట్లో విడుదల చేసేందుకు టూ వీలర్ సంస్థ హోండా, నిప్పాన్‌లు భాగస్వామ్యాన్ని ఏర్పాటు చేసుకున్నాయి. ఇందులో భాగంగా జేఎక్స్ నిప్పాన్ లూబ్రికెంట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఎనియోస్‌ను అందించనున్నామని హోండా కస్టమర్ సర్వీసెస్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ప్రదీప్ పాండే వెల్లడించారు. తమ కస్టమర్లకు మరిన్ని మంచి ఉత్పత్తులను అందించడమే తమ లక్ష్యమని ఆయన అన్నారు.

సూర్య
హైదరాబాద్
గురువారం
24 జనవరి 2019

జయలలిత మెమోరియల్ నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్

చెన్నై : మెరీనా బీచ్‌లో తమిళనాడు దివంగత ముఖ్యమంత్రి జయలలిత మెమోరియల్ నిర్మాణం చేపట్టడానికి మద్రాస్ హైకోర్టు నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చింది. ఆ స్మారక చిహ్నాన్ని నిర్మించకూడదంటూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)ను న్యాయస్థానం కొట్టివేసింది. ఆమె మృతి చెందిన కారణంగా ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో ఆమెను దోషిగా పేర్కొనడానికి వీలు లేదని పేర్కొంది. జస్టిస్ ఎం. సత్యనారాయణ, పి. రాజామాణిక్యంతో కూడిన ధర్మాసనం ఇందుకు సంబంధించిన ఆదేశాలు జారీ చేసింది. ప్రజలను దృష్టిలో పెట్టుకుని విధానపరమైన నిర్ణయాలను తీసుకోవాలని ప్రభుత్వానికి సూచించింది. కొద్ది కాలంగా ఇందుకు సంబంధించిన విచారణను కొనసాగిస్తున్న ధర్మాసనం గత ఏడాది డిసెంబర్ 19న తమిళనాడు ప్రభుత్వ వాదనలు విన్నది. ఆదాయానికి మించిన ఆస్తుల కేసులో దోషిగా తేలిన వ్యక్తుల మెమోరియల్‌ను నిర్మించకూడదంటూ పిటిషనర్ ఎమ్ఎల్ రవి ఈ పిల్‌ను దాఖలు చేశారు. రూ. 50 కోట్లతో 2019 మార్చిలోగా ఈ మెమోరియల్ నిర్మాణాన్ని పూర్తి చేయాలనుకుంటున్నట్లు అప్పట్లో తమిళనాడు ప్రభుత్వం తెలిపింది. సర్కారు వాదనను రికార్డు చేసిన న్యాయస్థానం ఈ కేసును రిజర్వ్‌లో ఉంచింది. మాజీ ముఖ్యమంత్రుల స్మారక చిహ్నాలను నిర్మించడం కొత్త విషయం ఏమీ కాదని కూడా ప్రభుత్వం తెలిపింది. ప్రజల్లో ఆదరణ ఉన్న గొప్ప నాయకురాలు జయలలిత అని, ఆమె మెమోరియల్ నిర్మించాల్సి ఉందని పేర్కొంది.




ఏపీ ఆర్టీసీలో మోగిన సమ్మె సైరన్

• ఫిబ్రవరి 6 నుంచి బస్సులు బంద్ • సమ్మెలో పాల్గొననున్న 52 వేల మంది • నిర్ణయం తీసుకున్న కార్మిక సంఘాల జెఏసి • 15-20 శాతం ఫిట్‌మెంట్ కోరుతున్న సిబ్బంది

అమరావతి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఏపీఎస్ ఆర్టీసీ)లో సమ్మె సైరన్ మోగింది. వేతన సవరణపై ఆర్టీసీ కార్మిక సంఘాలు ఎండీ సురేంద్ర బాబు, ఇతర ఉన్నతాధికారులతో మంగళవారం జరిపిన చర్చలు విఫలమయ్యాయి. దీనితో బుధవారం విజయవాడలో సమావేశమైన ఆర్టీసీ కార్మిక సంఘాల ఐక్య కార్యాచరణ సంఘం (జెఏసి) ఫిబ్రవరి 6 నుంచి సమ్మెకు దిగాలని పిలుపు ఇచ్చింది. బంద్‌లో భాగంగా 52 వేల మంది ఆర్టీసి సిబ్బంది విధులకు హాజరు కాబోరని జెఏసి స్పష్టం చేసింది. ఆర్టీసీలో 2017 ఏప్రిల్ 1న దాదాపు 52 వేల మంది సిబ్బందికి వేతన సవరణ చేయాల్సి ఉంది. అయితే, దీనిని జాప్యం చేస్తూ వచ్చిన ప్రభుత్వం చివరికి నేషనల్ మజ్దూర్ యూనియన్ ఒత్తిడితో 19 శాతం ఫిట్‌మెంట్ ఇచ్చి చేతులు దులుపుకుంది. ఈ నేపథ్యంలో ఆర్టీసీ సిబ్బందికి ఊరట కల్పించేందుకు కార్మిక సంఘాలు పలు మార్లు ప్రభుత్వంతో చర్చలు జరిపాయి. మంగళవారం జరిగిన చర్చల్లో కార్మిక సంఘాలు 15– 20 శాతం ఫిట్‌మెంట్ ఇవ్వాలని కోరాయి. అయితే, ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆర్టీసీ అంత భారం భరించలేదని సంస్థ ఎండీ సురేంద్ర బాబు స్పష్టం చేశారు. దీనితో కార్మిక సంఘాల జెఏసి వచ్చే నెల 6 నుంచి సమ్మెకు పిలుపు ఇచ్చింది.

న్యూజిలాండ్‌ను వణికించిన భూకంపం



వెల్లింగ్టన్ (న్యూజిలాండ్) : బుధవారం ఉదయం న్యూజిలాండ్‌లో స్వల్ప భూకంపం చోటు చేసుకుంది. రిక్టార్ స్కేలుపై భూకంప తీవ్రత 5.1గా నమోదైంది. ఎల్ఎస్పెరెన్స్ రాక్‌కు ఆగ్నేయంలో 248 కిలో మీటర్ల దూరంలో పది కిలో మీటర్ల లోతున భూకంపం కేంద్రీకృమైనట్టు అమెరికా జియొలాజికల్ సర్వే వెల్లడించింది. అయితే, ఎలాంటి సునామీ హెచ్చరికలూ జారీ చేయలేదు. భూకంపం కారణంగా జరిగిన నష్టంపై సమాచారం తెలియాల్సి ఉంది. పసిఫిక్ తీరంలోని రింగ్ ఆఫ్ ఫైర్ జోన్‌లో ఉన్న న్యూజిలాండ్‌లో తరచు భూకంపాలు, అగ్ని పర్వత విస్ఫోటాలు జరుగుతుంటాయి. గత ఏడాది అక్టోబర్‌లో 6.2 తీవ్రతతో చోటు చేసుకున్న భూప్రకంపనలు రాజధాని వెల్లింగ్‌టన్‌ను వణికించాయి. దీంతో పార్లమెంటును కూడా కొద్ది సేపు వాయిదా వేయాల్సి వచ్చింది. 2011లో 6.3 తీవ్రతతో చోటు చేసుకున్న భూకంపం క్రైస్ట్‌చర్చ్ నగరాన్ని అతలాకుతలం చేసింది. దీని కారణంగా 150 మంది ప్రాణాలు కోల్పోగా వేలాది మందికి గాయాలయ్యాయి.

ప్రియాంకపై వెటకారంగా స్పందించిన జీవీఎల్




న్యూఢిల్లీ : ఉత్తర ప్రదేశ్ తూర్పు విభాగం ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకా గాంధీని నియమించడంపై భారతీయ జనతా పార్టీ విమర్శలు గుప్పించింది. ప్రియాంకకు యూపీ బాధ్యతలు అప్పగించడం తెగ ఉత్సాహ పడి పోయే ం విషయమేమీ కాదని బీజేపీ అధికార ప్రతినిధి జీవీఎల్ నరసింహారావు అన్నారు. కానీ కొందరు భజనపరులకు మాత్రం ఇది చాలా పెద్ద, భూమి కంపించిపోయే విషయంగా మారిందని ఎద్దేవా చేశారు. గతంలోనూ ప్రియాంకా గాంధీని ఎన్నికల ప్రచారానికి దించారని జీవీఎల్ గుర్తు చేశారు. ఆమె ప్రచారానికి దిగిన ప్రతీసారి కాంగ్రెస్ పార్టీ ఫ్లాప్ అయిందని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్‌లో స్పందించారు.

పాఠాలు బోధిస్తున్న నిర్భయ కేసు నిందితుడు



న్యూఢిల్లీ : దేశ రాజధాని ఢిల్లీలో 2012 డిసెంబర్ 16న ఓ వైద్య విద్యార్థినిని ఆరుగురు కలసి అత్యంత దారుణంగా ఆమెపై సామూహిక అత్యాచారం చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న ఒక నిందితుడు వినయ్ శర్మలో ఎంత మార్పు వచ్చిందో తెలుసా? తెలుసుకుంటే మీరే ఆశ్చర్యపోతారు. వినయ్ శర్మకు కోర్టు ఉరి శిక్ష విధించింది. ఆ శిక్ష అమలయ్యే వరకు తీహార్ జైలులోనే శర్మ శిక్ష అనుభవించనున్నాడు. ఇతను రెండేళ్ల క్రితం జైలులో డోస్‌కు మించిన పెయిన్ కిల్లర్స్ వేసుకొని ఆత్మహత్య చేసుకునేందుకు ప్రయత్నించాడు. అలాంటి వినయ్‌లో ఎంతో మార్పు వచ్చింది. అయితే, వినయ్ ఉన్నత విద్య పూర్తి చేశాడు. దీంతో జైలు జీవితం అనుభవిస్తున్న అతడు ఇగ్నో యూనివర్సిటీ నుంచి ఫుడ్ అండ్ న్యూట్రిషన్‌లో డిప్లొమా పూర్తి చేశాడు. అయితే, ఈ కోర్సు కాల పరిమితి ఆరు నెలలు కానీ వినయ్ మాత్రం రెండేళ్లలో పూర్తి చేశాడు. తీహార్ జైలులోని సెంట్రల్ జైలు 04కు వినయ్‌ను ఇటీవలే పంపించారు. జైలులో ఏర్పాటు చేసిన 'చదువు, చదివించు' అనే అక్షరాస్యత కార్యక్రమంలో వినయ్ భాగమయ్యాడు. మిగతా ఖైదీలకు పాఠాలు బోధిస్తున్నాడు వినయ్. బేసిక్ మ్యాథ్స్‌తో పాటు రాయడం, చదివించడం నేర్పిస్తున్నాడు. పాఠాలు బోధించే సమయంలో బోర్డుపై ఒక నీతి సూక్తి రాసి ఖైదీల్లో మార్పు తెచ్చేందుకు వినయ్ ప్రయత్నిస్తున్నాడు. అంతే కాకుండా వినయ్ పెయింటింగ్ కూడా నేర్చుకొని అద్భుతమైన బొమ్మలు గీస్తున్నాడు. ఇటీవల నిర్వహించిన పెయింటింగ్ ఎగ్జిబిషన్‌లో వినయ్ చిత్రాలు పలువురిని ఆకర్షించాయి. పెయింటింగ్‌పై దృష్టి పెట్టిన తరువాత వినయ్‌లో మార్పు వచ్చినట్లు జైలు అధికారులు తెలిపారు.

33 వేల రుద్రాక్షలతో బాల్ థాకరే చిత్రపటం



ముంబయి : శివసేన వ్యవస్థాపకుడు బాలాసాహెబ్ థాకరే 93వ జయంత్యుత్సవాల సందర్భంగా ఆర్టిస్ట్ చేతన్ రౌత్ 33 వేల రుద్రాక్షలతో థాకరే ప్రత్యేక చిత్రపటం రూపొందించారు. బాలాసాహెబ్ థాకరేకు రుద్రాక్షలతో ప్రత్యేక అనుబంధం ఉండడంతో వాటితోనే ఆయన చిత్రపటం రూపొందించానని రౌత్ చెప్పారు. 8 అడుగుల ఎత్తు 8 అడుగుల వెడల్పుతో 33 వేల రుద్రాక్షలతో దీన్ని తయారుచేశానని, దీన్ని ప్రపంచ రికార్డుగా మలిచేందుకు ప్రయత్నించానని వెల్లడించారు. థాకరే జయంత్యుత్సవాలకు అంకితం చేస్తూ ఈ చిత్రపటాన్ని ముంబయిలోని శివసేన భవన్ ఎదురుగా అమర్చారు. కాగా, దివంగత థాకరే స్మృతి చిహ్నం నిర్మాణానికి రూ 100 కోట్లు కేటాయించాలని మహారాష్ట్ర కేబినెట్ నిర్ణయించింది. గతంలో ముంబయి మేయర్ బంగ్లా ఉన్న శివాజీ పార్క్ ఏరియాలో థాకరే మెమోరియల్ నిర్మించనున్నారు. మెమోరియల్ నిర్మాణం కోసం సముద్రానికి అభిముఖంగా ఉన్న 11500 చదరపు మీటర్ల స్థలాన్ని ఇప్పటికే బాలాసాహెబ్ థాకరే రాష్ట్రీయ స్మారక్ న్యాస్ (ట్రస్టు)కు కేటాయించారు.

సౌదీకి వెళ్లడం కంటే చావడమే నయం

సౌదీకి చెందిన రొటానా, తాలా కుటుంబ సభ్యుల ఆంక్షలు తట్టుకోలేక న్యూయార్క్‌లో ఆశ్రయం పొందేందుకు దరఖాస్తు చేసుకున్నారని స్థానిక మీడియా పేర్కొంది. అయితే ఇందుకు అనుమతి లభించకపోవడంతో వర్జీనియా నుంచి తిరిగి సౌదీకి పంపిస్తారేమోనని భావించిన ఈ అక్కాచెల్లెళ్లు న్యూయార్క్‌కు పారిపోయినట్లు సమాచారం. ఈ క్రమంలో సౌదీకి తిరిగి వెళ్లడం కంటే చావడమే నయమని భావించి ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. (ఇప్పుడు ఇంటికి తిరిగి వెళితే కచ్చితంగా చంపేస్తారు.) ఇక ఈ విషయంపై అమెరికా ఎంబసీలోని సౌదీ అరేబియా అధికార ప్రతినిధి ఫాతిమా బాసిన్ స్పందించారు. అంతే కాకుండా వర్జీనియాలో ఉండే ఇంటి నుంచి వారిద్దరు అనేక సార్లు పారిపోయారని, 2017 నుంచి న్యూయార్క్‌లోని వివిధ హోటళ్లలో బస చేసినట్లు తేలిందని ఆమె పేర్కొన్నారు. కాగా, కుటుంబ సభ్యుల వేధింపులు తట్టుకోలేక సౌదీకి చెందిన రహాఫ్ మహ్మద్ మలేషియాకు పారిపోయి వచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఐక్యరాజ్య సమితి శరణార్థి సంస్థ జోక్యం చేసుకుని కెనడాలో ఆమెకు ఆశ్రయం కల్పించింది. అంతే కాకుండా, ఆంక్షల చట్రం నుంచి బయటపడేందుకు ప్రయత్నించిన దుబాయి యువరాణి షికా లతీఫా అనేక నాటకీయ పరిణామాల అనంతరం ఇటీవలే ఇంటికి చేరుకున్నారు కూడా. ఈ క్రమంలో సంప్రదాయాల పేరిట సౌదీలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందనడానికి ఈ ఘటనలు ప్రత్యక్ష సాక్ష్యంగా నిలిచాయని హక్కుల సంఘాలు తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశాయి.

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ బడుగు బాట



ప్రధాని నరేంద్రమోడీ అగ్రకుల పేదలకు 10శాతం రిజర్వేషన్ కల్పిస్తూ సంచలన నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈబీసీ బిల్లును ఇటు లోక్‌సభలోనూ, రాజ్యసభలోనూ ఆమోదం పొందడంతో రాష్ట్రపతి ఈబీసీ బిల్లుకు రాజముద్ర వేసిన విషయం తెలిందే. దీంతో మొత్తం రిజర్వేషన్ల శాతం 59.5శాతానికి పెరిగాయి. ఇకఅగ్రకులాల్లో పేదలకు 10 శాతం రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం శరవేగంగా అమలు చేయడానికి రంగం సిద్దం చేసింది. ఇంత తొందరగా ఒక రోజులోనే పార్లమెంట్ లో పాసైన బిల్లు ఆ తర్వాత రాష్ట్రపతి ఆమోదంతో చట్టం అమలులోకి రావడం భారతదేశ చరిత్రలో మరొకటి ఉండబోదు. విచిత్రమేమిటంటే గతంలో ఏ బిల్లుకు లభించని విధంగా అన్ని రాజకీయ పార్టీలు (మజ్లీస్ పార్టీలు) మినహా మిగతా 33 పార్టీలు పోటిపడి ఈ బిల్లుకు మద్దతు ఇచ్చాయి. ఇందుకు రెండు కారణాలు ఉండవచ్చు. 1) అగ్రకులాలు చైతన్య వంతమైనవి. వీరు సమాజాన్ని ప్రభావితం చేసే శక్తులు. రేపు రాజకీయగా ఉపయోగపడతారని. 2) రాజకీయ పార్టీలన్నీ అగ్రకుల నాయకత్వ ఆదిపత్యంలో ఉన్నవి. లోలోపల అభిమానం ఉండడం సహజం. ఈ రెండు కారణాలతో ఈ బిల్లుకు వ్యతిరేకత లేకుండా పాసైంది. అంతే కాకుండా బలవంతుడిదే రాజ్యం అన్నట్లు అగ్రకులాల వత్తిడికి లొంగి రాజకీయ లబ్దికోసం రిజర్వేషన్లు పెట్టారనేది కాదనలేని నిజం. విశేషమేమిటంటే కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లకు కొత్త అర్ధం సృష్టించింది. దశాబ్దాలుగా రిజర్వేషన్ల కు సామాజిక వెనుకబడినతనం, విద్యా, ఉద్యోగ, పాలన రంగంలో ప్రాతినిధ్యం లేకపోవడం లాంటి అంశాల ప్రతిపాదికన రిజర్వేషన్లు పెడితే ఇప్పుడు కొత్తగా ఆర్థిక ప్రతిపాదిక రిజర్వేషన్లు పెట్టాలని తెరమీదకు తెచ్చారు. ఆర్థిక ప్రాతిపాదికన రిజర్వేషన్లు పెట్టాలనే నిర్ణయం రిజర్వేషన్లు సిద్ధాంతానికే వ్యతిరేకం. అగ్రకులాల లోని పేదవారికి రిజర్వేషన్లు ఏ ప్రాతిపదికగా ఇస్తారు.? ఏ ఆధారంగా ఇస్తారు? ఉద్యోగాలలో వారికి వారి జనాభా ప్రకారం ప్రాతినిధ్యం లేదని ఇస్తారా ! లేక కాలేజీలలో చదువుకోవడానికి సీట్లు దొరుకడంలేదని ఇస్తారా ! లేక సమాజంలో అగ్రకులాల వారికి సామాజిక, గౌరవం లేదని ఇస్తారా? ఓట్ల కోసమని విలువలు లేకుండా వ్యవస్థను భ్రష్టుపట్టించే విధాన నిర్ణయాలు తీసుకోవడం కేంద్రప్రభుత్వ రాజకీయ దివాళకోరుతనము, నైతిక పతనావస్థను సూచిస్తుంది. అమెరికా లాంటి అగ్రదేశంలో కూడా నల్లజాతియుడైన ఒబామా ఆ దేశ అద్యక్షుడయ్యాడు. కాని ఈ దేశంలో కుల వివక్షకు గురైన శుద్రజాతి బి.సిలకు రాజ్యదికారంలో కనీస వాటా రాకపోవడం ప్రజాస్వామ్యానికి మచ్చ.

రాజ్యాంగ రచన సమయంలోనే బి.సిలకు విద్యా, ఉద్యోగ, రాజకీయ, సామాజిక రంగాలలో రిజర్వేషన్లు పెడితే ఎంతో ప్రగతి జరిగేది. కులతత్వం కనీస స్థాయికి వచ్చేది. బి.సిలకు అన్ని రంగాలలో అన్యాయం జరుగుతూనే ఉంది. కేంద్ర ప్రభుత్వంలో 54 లక్షల మంది ఉద్యోగులు ఉండగా ఇందులో బి.సి లు కేవలం 4 లక్షల 62 వేల మంది బి.సి ఉద్యోగులు మాత్రమే ఉన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులలో బి.సి తక్కువ ప్రాదాన్యత చూస్తే ఈ కులాలకు ఏం చేస్తే న్యాయం జరుగుతుందో సమాజం ఆలోచించవలిసిన సమయం ఆసన్నమైంది. ఇంత తక్కువ ప్రాతినిధ్యం చూస్తే బి.సి లకు జరిగిన చారిత్రక అన్యాయం కళ్ళకు కట్టినట్లు కనిపిస్తుంది. ప్రాతినిధ్యం పెంచాడానికి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. బి.సి లకు పాలనలో జనాభా ప్రకారం న్యాయమైన వాటా వచ్చిననాడే ఈ వర్గాలు సాంఘీక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో అభివృద్ధి చెందుతారు. ఆకలి, పేదరికం భాదలు తెలిసినవారు, అనుభవించిన వారు అధికారంలోకి వస్తే ఈ భాదలు తీరుతాయి తప్ప అంతవరకు సమాజంలో మౌళికమైన మార్పు రాదు. రాజ్యాంగ రచన సమయంలో బి.సి లకు అన్యాయం జరిగింది. బి.సి జాబితాలోని అనేక కులాలు ఈ నాటికి అత్యంత పేదరికంలో ఉన్నవి. సాంఘీక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో రాకెట్ కంప్యూటర్ యుగంలో కూడా కొన్ని కులాలకు జీరో ప్రాతినిధ్యంలో ఉన్నవి. ప్రజాస్వామ్యా లో అన్ని వర్గాల ప్రజలకు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం ఉండాలి, కాని మన భారత ప్రజాస్వామ్య వ్యవస్థలో మెజారిటీ ప్రజలైన బి.సి లకు పాలన, సాంఘీక, ఆర్థిక, రాజకీయ, విద్యా, ఉద్యోగ రంగాలలో ప్రాతినిధ్యం లేకపోవడానికి కారణాలను పరిశీలించవలిసిన అవసరం ఉంది. ఈ వర్గాలకు గ్రూపుల వారిగా అన్ని రంగాలలో అవకాశం కల్పించడానికి మౌలిక చర్యలు సంస్థాగతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

పార్లమెంట్ లో బి.సి బిల్లు ప్రవేశపెట్టి, అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలలో బి.సి లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలి. అలాగే అసెంబ్లీ పార్లమెంట్ సీతల్ను 50 శాతం పెంచాలి. ఇలా పెంచిన సీట్లను ఇంతవరకు అసెంబ్లీ పార్లమెంట్ గడప తొక్కని బి.సి కులాల వారికి నామినేటేడ్ పద్ధతి మీద ఆంగ్లో ఇండియన్లకు ఇచ్చిన మాదిరిగా నామినేట్ చేయాలి. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలి. పంచాయత్ రాజ్ సంస్థలో బి.సి రిజర్వేషన్లను 34 శాతం నుండి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ బద్రత కల్పించాలి. బి.సి విద్యా, ఉద్యోగ రిజర్వేషన్ల పై ఉన్న క్రిమిలేయర్ ను తొలగించాలి. కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లను బి.సి ల జనాభా ప్రకారం 27 శాతం నుండి 56 శాతంకు పెంచాలి. కేంద్రంలో బి.సి లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బి.సి ల అభివృద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలి. ఎస్సీ అట్రాసిటీ యాక్ట్ మాదిరిగా బి.సి లకు సామాజిక రక్షణ, బద్రత కల్పించడానికి బి.సి యాక్ట్ ను తీసుకురావాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు.

కాంగ్రెస్ హామీతో బిజెపికి బిసిల గుడ్‌బై!

ఉద్యోగ రంగంలో మండల్ కమిషన్ 52 శాతం రిజర్వేషన్లను అమలుచేయాలని 1980లో సిఫార్సు చేసింది. 1990 ఆగస్టు 13న సుప్రీం కోర్టు రిజర్వేషన్లకు గరిష్ట పరిమితిని నిర్ణంచింది. యస్సీలకు 15 శాతం, యస్టీలకు 7.5 శాతం పోను, 50 శాతంలో మిగిలిన 27.5 శాతంలో 27 శాతం ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులు జారీ చేసింది. తదనంతరం ఇంద్రసహానీ అనే వ్యక్తి సుప్రీం కోర్టులో దీనిని సవాలు చేశారు. దీనిపై విచారించిన సుప్రీం కోర్టు క్రిమిలేయర్ విధానాన్ని కల్పిస్తూ 27 శాతం రిజర్వేషన్లను ధ్రువపరచింది. 1994లో యస్.వి.జోషి అనే వ్యక్తి తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలలో విద్య, ఉద్యోగాల్లో ఉన్న 50శాతం రిజర్వేషన్లను సుప్రీం కోర్టులో సవాలు చేస్తూ రిట్ పిటిషన్ వేశారు. కె. కృష్ణమూర్తి అనే వ్యక్తి స్థానిక సంస్థలలో 50 శాతానికి మించి కర్ణాటక రాష్ట్రంలో రిజర్వేషన్లను సవాల్ చేశారు. వీటిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు 2010 మే 11న తీర్పునిచ్చింది. బి.సి.ల జనాభాకు సంబంధించి అధికారిక గణాంకాలు ఉంటే 50శాతం పరిమితి మించి రిజర్వేషన్లను కల్పించవచ్చని తీర్పు చెప్పింది. విద్యా రంగానికీ ఇది వర్తిస్తుందని అదే ఏడాది జూలై 7న ఉత్తర్వులు జారీ చేసింది. కేంద్ర ప్రభుత్వం 2005 సంవత్సరంలో ఆర్టికల్ 15కు చేసిన 93వ రాజ్యాంగ సవరణ, 2000లో ఆర్టికల్ 16కు చేసిన 81వ రాజ్యాంగ సవరణ దృష్టిలో ఉంచుకుని ఈ తీర్పులను ఇచ్చింది. 2011లో యు.పి.ఏ హయాంలోని కేంద్ర ప్రభుత్వం కుల ప్రాతిపదికన చేపట్టిన అధికారిక గణాంకాలను దృష్టిలో పెట్టుకొని, కాంగ్రెస్ పార్టీ ఓ.బి.సిల రిజర్వేషన్లను 27 శాతం నుంచి 52 శాతానికి పెంచుతామని 2019 ఎన్నికల ప్రణాళిక లో పెట్టాలని అనుకుంటున్నట్లు తెలుస్తోంది. ఒకవేళ పై రిజ్వేషన్ల పెంపు, కేంద్ర ప్రభుత్వ విద్య, ఉద్యోగ రంగాలలో ప్రస్తుతమున్న 27 శాతాన్ని పెంచి 52 శాతానికి ఉప వర్గీకరణ చేస్తామని ఎన్నికల ప్రణాళికలో పెడితే కాంగ్రెస్ పార్టీకి అనూహ్యమైన మద్దతు లభించగలదు. దేశవ్యాప్తంగా బీసీలు 52 శాతం ఉన్నారు. 2019 సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి వీరు అండదండగా నిలిచే అవకాశముంది.

మొదటి పేజీ తరువాయి

ఆర్థిక బాధ్యతలు పియుష్‌కు



వీలుగా జైట్లీ కోలుకునే అవకాశం లేదని ఈ మార్పుతో సుస్పష్టం అయింది. జైట్లీ తిరిగి విధులు నిర్వహించేంత వరకు గోయల్ ఆర్థిక, కంపెనీ వ్యవహారాల శాఖల బాధ్యతలను నిర్వహిస్తారని రాష్ట్రపతి భవన్ నుంచి విడుదలైన ఒక ప్రకటన తెలియజేసింది. జైట్లీ ఇక పోర్ట్‌ఫోలియో లేని మంత్రిగా ఉంటారని ఆ ప్రకటన పేర్కొన్నది. 66 సంవత్సరాల జైట్లీ క్రితం సంవత్సరం మే నెలలో మూత్రపిండాల మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు. ఆ సమయంలో కూడా గోయల్ ఆర్థిక, కంపెనీ వ్యవహారాల శాఖలను అదనంగా నిర్వహించారు.

పదిహేడేళ్లకే హిమాలయాల్లోకి



వల్ల కాలం వృథా అవుతుంది తప్ప ప్రయోజనం ఉండదని యువతకు మోడీ ఉద్బోధించారు.

ప్రియాంక గాంధీపై మోడీ వ్యంగ్యాస్త్రాలు : కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సోదరి ప్రియాంక గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడంపై ప్రధాని నరేంద్ర మోడీ బుధవారం పరోక్షంగా స్పందించారు. ఆయన మహారాష్ట్రలోని భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ, కొందరికి కుటుంబమే పార్టీ అని, అయితే బీజేపీకి మాత్రం పార్టీయే కుటుంబమని చెప్పారు. 'మన పార్టీలో నిర్ణయాలు ఒక కుటుంబం లేదా వ్యక్తి ఆలోచనల ప్రాతిపదికపై ఉండవు. చాలా సందర్భాల్లో కుటుంబమే పార్టీగా ఉంటోందని అంటూ ఉంటారు. కానీ బీజేపీకి మాత్రం పార్టీయే కుటుంబం' అని చెప్పారు. 'మన పార్టీలో నిర్ణయాలు తీసుకునేటప్పుడు ఎవరు ఏ కుటుంబానికి చెందినవారనే విషయాన్ని చూడబోం. ఫలానా కుటుంబం ఏమి కోరుకుంటోందనే ప్రాతిపదికపై మన పార్టీలో నిర్ణయాలు జరగవు' అని ఆయన అన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్ గాంధీ తన సోదరి ప్రియాంక గాంధీని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఆమెకు తూర్పు ఉత్తర ప్రదేశ్ ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారు.

టీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలనే కాపీ కొట్టిన బాబు

యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కేటీఆర్ ప్రసంగిస్తూ కొన్ని పత్రికలు, మీడియా సంస్థలు, మేం ఏం చేసిన కరెక్ట్.. మేం ఏది చెప్తే అదే వేదమన్నట్లు , ఇంకా కూడా తెలంగాణపై అధిపత్యాన్ని ప్రదర్శించే ధోరణిని మానుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అలాంటి అధిపత్య భావనలు పోతే మంచిందని కేటీఆర్ సూచించారు. తాము ఎలాంటి వివాదం కోరుకోవడం లేదన్న ఆయన, ఎవరూ కూడా అధిపత్యం చలాయించాలని కోరుకోవడం లేదని స్పష్టం చేశారు. తెలంగాణ తన అస్థిత్వాన్ని చాటుకునే దిశగా పోరాటం చేసి, ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నది గుర్తు చేశారు. ఈ క్రమంలో ఇక్కడ పొద్దున్నే అమరావతి వార్తలెందుకనీ, అమరావతి వార్తలేస్తే తమకేమి అభ్యంతరం లేదని, కానీ తెలంగాణ వార్తలు వేయాలనే సంస్కారం ఉండాలి? కదా అంటూ ప్రశ్నించారు. తాను ఢిల్లీకి పోయినప్పుడు అక్కడ కొన్ని పత్రికలు చూస్తే మన వార్తలు ఉండనే ఉండవన్నారు. తెలంగాణలో ఒక ప్రభుత్వం ఉన్నట్లుగానీ, ఒక ముఖ్యమంత్రి ఉన్నట్లు గానీ వార్తలు కనబడవని చెప్పారు. ఆ సందర్భంగా తాను అక్కడున్న వ్యక్తిని అడుగుతూ.. ఏం మేం ఈ దేశంలో లేమా అని అడిగితే?, సార్...అది ఆంధ్రా ఎడిషన్ అని చెప్పారని తెలిపారు. ఆంధ్రా ఎడిషన్‌లో తెలంగాణ వార్తలు రాయనప్పుడు, తెలంగాణ ఎడిషన్‌లో ఆంధ్రా వార్తలు ఎందుకు? అని కేటీఆర్ నిలదీశారు. దీనిపై జర్నలిస్టులు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంపై ముఖ్యమంత్రి మాట్లాడితే కొందరికి కోపం వస్తదన్న ఆయన, తెలంగాణ భావజాలాన్ని అణువణువునా నింపుకున్న తెలంగాణ పత్రికలను ప్రభుత్వం ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రం ఏర్పడి ఐదేళ్లు అవుతున్నప్పటికీ తెలంగాణ వాదాన్ని, అస్థిత్వాన్ని తొక్కిపెడుతున్న ధిక్కార ధోరణి పోవాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు. మేమే అధిపత్యం చేస్తాం.. మేం చెప్పిందే వినాలి అనే డ్రామాలు ఇక నుంచి నడవవని స్పష్టం చేశారు. తెలంగాణ పత్రికలు, మాధ్యమాలకు పెద్దపీట వేయాల్సిన అవసరం ఉందని కేటీఆర్ పేర్కొన్నారు.

జర్నలిస్టుల సమస్యల పరిష్కారం బాధ్యత నాది

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు పెద్దపీట వేసి సంస్థాగతంగా గౌరవించిన పార్టీ టీఆర్ఎస్ అని కేటీఆర్ చెప్పారు. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా జర్నలిస్టుల సంక్షేమానికి టీఆర్ఎస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో శ్రీకారం చుట్టిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి బాధ్యత తనది కేటీఆర్ స్పష్టం చేశారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం ఓ సంక్షేమ నిధిని ఏర్పాటు చేశామన్నారు. న్యాయవాదులు, కళాకారుల సంక్షేమ కోసం కృషి చేస్తున్నామన్నారు. కోర్టు వివాదాలు లేకుండా ఇండ్ల స్థలాలు, హెల్త్‌కార్డుల పంపిణీకి చిత్తశుద్ధితో ముందుకు పోతున్నామని తెలిపారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టుల భవనానికి స్థలం కేటాయించేందుకు ముఖ్యమంత్రితో మాట్లాడి ఇప్పించే ప్రయత్నం చేస్తానని కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో ప్రెస్ అకాడమీ ఛైర్మన్ అల్లం నారాయణ, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



యువ ఇంజనీర్లు జలవనరులశాఖలో అంకితభావంతో కూడిన పనితీరు చూపాలి : దేవినేని ఉమా



సామాజిక ధృక్పదంతో యువ ఇంజనీర్లు జలవనరులశాఖలో అంకితభావంతో కూడిన పనితీరు చూపాలని, నిబద్ధతతో కూడిన పనితీరు ఎంతో ముఖ్యమని జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. బుధవారం జలవనరులశాఖ మంత్రి క్యాంపు కార్యాలయ ఆవరణలోని రైతు శిక్షణా కేంద్రంలో భూగర్భజలాల అభివృద్ధి మరియు నిర్వహణ పై నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ కృష్ణాగోదావరి నదుల అనుసంధానం ఒక చారిత్రాత్మకమైన ఘట్టమన్నారు. కృష్ణాజలాలను చిత్తూరు జిల్లాకు అందించడం ద్వారా భారత స్వాతంత్ర్యానంతరం 65 సంవత్సరాల కల నెరవేరిందన్నారు. జలవనరులశాఖలో పనిచేయడం ఒక అదృష్టమని, 58 మందిని నూతనంగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. యువత ఉత్సాహంతో కూడిన పనితీరు చూవుతారని అదే తీరులో శాఖలో కూడా కష్టించి పనిచేసి ప్రజలకు తమవంతు సేవను అందించాలని పిలువునిచ్చారు. ఈ సందర్భంగా భూగర్భజలాల అన్వేషణ అనే వుస్తకాన్ని మంత్రి అవిష్కరించారు. రెండవ రోజు శిక్షణలో భాగంగా రిజనల్ డైరెక్టర్ డి.సుబ్బారావు శిక్షణా కార్యక్రమాల వివరాలను వివరించారు. గ్రౌండ్ వాటర్ డైరెక్టర్ కె.వేణుగోపాల్ ఆచార్య ఎన్జీరంగా యూనివర్శిటీ డీన్ కె.ఎల్లారెడ్డి లు పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా కేంద్ర భూగర్భ జలవనరుల సంస్ధ ఎన్‌జిఆర్ఐ, రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన సమన్వయ శాఖల అధికారులు, ఆచార్య నాగార్జున యూనివర్శిటీ అధికారులు, వసార్ లాబ్స్ ప్రతినిధులు తదితరులు నూతన అవిష్కరణపై సమావేశంలో వివరించారు.

పార్టీ నేతలకు జగన్ దిశానిర్దేశం

● ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను పిలిచి నివేదికలిచ్చిన అధినేత ● పట్టు ఉన్న అభ్యర్థికే పట్టం

● త్రిముఖ వ్యూహంతో సర్వేలు ● పార్టీ, నాయకుడి స్థితిగతి, సామాజిక వర్గాల పరిస్థితిపై ఆరా



(అమరావతి సూర్య ప్రధాన ప్రతినిధి) :'ఇదిగో మీ జాతకం. ఇందులో సవివరంగా పరిస్థితులను వివరించాం. మీరు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఏ సామాజి కవర్గంలో బలం పెంచుకోవాలో సూచించాం. అవసరమైన చర్యలు తీసుకోండి. మళ్లీ సర్వే నాటికి మార్పు రాకపోతే మేమే మార్చేస్తాం'. ఇదీ వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఆ పార్టీ నాయకులకు చేసిన హెచ్చరిక. తాను చేయించిన సర్వేల సమాచారం ఆధారంగా నియోజకవర్గాల వారీ ని వేదికలను రూపొందించి వాటిని పార్టీ ఎమ్మెల్యేలు, సమ న్వయ కర్తలకు అందించారు. అందులో ఆయా అసెంబ్లీ ని యోజ కవర్గాలవారీ పార్టీ పరిస్థితి, నాయకుల స్థితిగతు ల తోపాటు ఆయా సామాజికవర్గాల వారీ పార్టీకి, ప్రత్యర్థి పక్షాలకు ఉన్న సానుకూలతను కూడా తెలియ జేశారు. తదనుగుణంగా ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల వారీ ఏ సామాజికవర్గం ఓటర్లలో వైసీపీ పరిస్థితి ఎలా ఉంది? ఏ వర్గం ఓటర్లలో బలం పెంచుకోవాలి? అన్న విష యాలను కూడా అందులో ఉంచారు. గతంలో కేవలం త న సొంత మీడియా సర్వేలపైనే ఆధారపడిన జగన్ ఈ పర్యాయం ఉత్తర భారతదేశానికి చెందిన ప్రశాంత్ కిషోర్ బృందానికి ఆ బాధ్యతను అప్పగించిన విషయం విదితమే. తదనం త రం ఆయన కేవలం ఆ బృందం ఇచ్చే సర్వేలకే పరిమి తం కాకుండా ఇటు సొంత మీడియా సంస్థతోనూ,అటు ప్రైవే టు సంస్థలతోనూ సర్వేలు చేయించారు. వాటిలోని అంశాలన్నింటినీ క్రోడీకరించి నియోజకవర్గాల వారీని వేదికలను తయారు చేసి నాయకులకు అందించారు.

మూడు అంశాలకు ప్రాధాన్యం:ఈ సర్వేల్లో ప్రధానంగా మూడు అంశాలకు ప్రాధాన్యం ఇచ్చారు. ఆ నియోజ కవర్గంలో పార్టీపరంగా వైసీపీ పరిస్థితి, అక్కడున్న పార్టీ ఎమ్మెల్యే లేక సమన్వయకర్త పనితీరు, ప్రత్యర్థిపక్షం నాయ కుడి పరిస్థితి ఉలా ఉంది అన్న అంశాలపై ప్రధానంగా సర్వే చేయించారు. ఆయా సామాజికవర్గాల ఓటర్లలో ఎవరికి పట్టు ఉందన్న విషయం తెలుసు కునేందుకు ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చారు. అందుకోసం ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితికి అనుగుణంగా ఐదు సామాజికవర్గాలను ఎంపిక చేసుకొన్నారు. వాటిలో వైసీపీ, టీడీపీ, జనసేన పరిస్థితి ఎలా ఉందన్న అంశాలను పసిగట్టారు.

ఏడెనిమిది సామాజికవర్గాల్లో పరిస్థితి పసిగట్టే ప్రయత్నం...:జిల్లాలోని 12 నియోజకవర్గాల్లో ప్రధానంగా ఏడెనిమిది సామాజికవర్గాలను పరిగణలోకి తీసుకుని సర్వే చేసినట్లు అవగతమవుతుంది. అగ్రవర్ణాల్లో రెడ్డి, కమ్మ, కావు, వైశ్యులను, దళితుల్లో మాల, మాదిగ వర్గాలను ఆయా నియోజకవర్గాలను బట్టి వేర్వేరుగా, బీసీల్లో యాదవ సామాజికవర్గానికి, ముస్లిం మైనారిటీ వర్గాల్లో వైసీపీ పరిస్థితి ఏమిటి? ప్రత్యర్థి పక్షాలైన టీడీపీ, జనసేన పరిస్థితి ఏమిటి? అన్న విషయాన్ని తెలుసుకునే ప్రయత్నం చేశారు. ఉదాహరణకు కమ్మ సామాజికవర్గం ఓటర్లు అధికంగా ఉన్న నియోజకవర్గాల్లో వారి మనోగ తాన్ని తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు, పశ్చిమ ప్రాంతంలో ఆ వర్గం తక్కువగా ఉన్న చోట్ల ఆవిషయాన్ని పక్కనపెట్టారు. జిల్లాలోని తొమ్మిది అసెంబ్లీ నియోజక వర్గాల్లో కమ్మ, రెడ్డి, దళితుల్లో మాల, మాదిగ, బీసీలు అందులో ప్రధానంగా యాదవ, ముస్లిం మైనారిటీలు, వైశ్య, ఒకట్రెండు చోట్ల మత్స్యకారులు, చేనేతల మనోగ తాలకు ఆ నివేదికల్లో ప్రాధాన్యం ఇచ్చారు. మూడు, నాలు గు నియోజకవర్గాల్లో కమ్మ సామాజికవర్గాన్ని పక్కన పెట్టి అక్కడ పరిస్థితులకు అనుగుణంగా సామాజికవర్గాలను ఎంపిక చేసుకున్నారు. మార్కాపురం, గిద్దలూరు వంటి చో ట్ల అగ్రవర్ణాల్లో రెడ్డి, కావు, ముస్లిం మైనారిటీలు, దళితు ల్లో మాదిగలు, బీసీల్లో యాదవులకు ప్రాధాన్యం ఇచ్చి వారి నుంచి వైసీపీ, టీడీపీ, జనసేన, ఇతర బలమైన అభ్యర్థుల బలాబలాలను తెలుసుకునే ప్రయత్నం చేసినట్లు తెలిసింది.

సూచనలు, హెచ్చరికలు:సర్వే నివేదికలను ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలకు ఇచ్చిన జగన్ పలు సూచనలు, హెచ్చరికలు చేసినట్లు తెలిసింది. పశ్చిమప్రాంతంలోని ఒక నియోజకవర్గ సమన్వయకర్తనుద్దేశించి ఆయన మాట్లాడుతూ 'మీ సామాజికవర్గ ఓటర్లలో మీకు మంచి ఆదరణ ఉంది. రెడ్డి సామాజికవర్గంలో అంతగా లేదు. వెంటనే సరిచేసుకోండి' అని సూచించినట్లు తెలిసింది. ఆ ప్రాంతానికి చెందిన మరో సమన్వయకర్తకు కావు సామాజికవర్గంలో మీకు ఆదరణ మరీ తక్కువగా ఉంది జాగ్రత్త పడండి అని చెప్పినట్లు తెలిసింది. తీరప్రాంత నియోజకవర్గంలోని ఒక సమన్వయకర్తనుద్దేశించి దళిత సామాజికవర్గంలో పర్వాలేదని, నియోజకవర్గంలో కీలకమైన బీసీల్లో, చిరికి మీ సొంత సామాజికర్గంలో మన పరిస్థితి బాగా వెనుకబడి ఉందని వెంటనే సరి చేసుకోవాలని సూచించినట్లు తెలిసింది. పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు, ఒంగోలు, కొండపి నియోజకవర్గాల్లో కమ్మ సామాజిక వర్గం ఓటర్లలో ఆదరణ పెంచుకోవాల్సి ఉందని ఆయన అభిప్రాయపడినట్లు సమాచారం.

ఆ మూడింటినీ పక్కనపెట్టండి:జిల్లాలోని మూడు, నాలుగు నియోజకవర్గాలను పక్కనపెట్టి మిగిలిన వాటిపై దష్టి పెట్టి స్థానిక సమస్యలను సవరించుకొంటే తిరిగి అత్యధిక స్థానాల్లో మనదే గెలువు అని జగన్ అన్నట్లు తెలిసింది. ఆపార్టీ లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా పరిగణలోకి తీసుకుని తదనుగుణంగా పార్టీ కమిటీలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. తాము అధికారంలోకి వస్తే లోక్‌సభ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా మారుస్తూ 25 జిల్లాలను ఏర్పాటు చేస్తామని ఆ పార్టీ ప్రకటించింది. తదనుగుణంగా లోక్‌సభ నియోజకవర్గాల వారీ విడివిడిగా ఈ సర్వేలపై పార్టీ శాసనసభ్యులు, సమన్వయకర్తలతో జగన్ మాట్లాడారు. ఒంగోలు లోక్‌సభ నియోజకవర్గ అధ్యక్షుడు బాలినేనితోపాటు, కొండపి, కనిగిరి, ఎర్రగొండపాలెం, మార్కాపురం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఉన్న ఎమ్మెల్యేలు, సమన్వయకర్తలను ఒకసారి పిలిచారు. అలాగే బాపట్ల లోక్‌సభ నియోజకవర్గ సమావేశం సందర్భంగా చీరాల, పర్చూరు, అద్దంకి, సంతనూతలపాడు సమన్వయకర్తలను ఆహ్వానించారు. వీరందరికీ జగన్ సర్వే నివేదికలను చేతిలో పెట్టి వెంటనే వెళ్లి మీ నియోజకవర్గంలో మీరు వెనుకబడిన సామాజికవర్గాల్లో ఓట్ల శాతాన్ని పెంచుకోవాలని సూచించినట్లు తెలిసింది. ఆమేరకు ఒక టార్గెట్ కూడా ఆయన ఇచ్చినట్లు చెవ్తున్నారు. ఈ సందర్భంగా మొత్తం జిల్లాలో పరిస్థితిపై కొందరు ముఖ్యులపై మాట్లాడినవ్వుడు కొన్నిచోట్ల అభ్యర్థులు కొన్ని విషయాన్ని బలహీనంగా ఉన్న విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలిసింది. చీరాల, పర్చూరు, అద్దంకి తదితర ప్రాంతాల్లో ఇంకా బలమైన అభ్యర్థులు దొరికితే రంగంలోకి దించుతామని, లేకపోయినా పార్టీ ఆదరణ వారికి శ్రీరామ రక్ష అవుతుందని అంటూ మిగిలిన తొమ్మిది చోట్ల లోపాలను సవరించుకునే విషయంలో దష్టి పెట్టాలని సూచించినట్లు తెలిసింది. తాజాగా కొండపి నియోజకవర్గంలో నెలకొన్న పరిస్థితిపై ఆ పార్టీ శ్రేణుల్లో ఆందోళన ప్రారంభమైంది. సమీపంలోని మరో నియోజకవర్గ సమన్వయకర్త పార్టీ ముఖ్య నేతలతో మాట్లాడుతూ 'కొండపిలో పార్టీ పరిస్థితి గందరగోళంగా ఉంది. ఫలితంగా అక్కడ టీడీపీకి సానుకూల వాతావరణం ఏర్పడింది. అక్కడ ఉన్న కందుకూరు ఎమ్మెల్యే పోతుల వర్గీయులంతా కొండపి నియోజకవర్గానికి వచ్చి పని చేసే అవకాశం ఉంది. ఇప్పటికే ఆయన ఎంత డబ్బులైనా వెచ్చిస్తారన్న ప్రచారం జరుగుతోంది. మీరు ఇలా ఉన్న నియోజకవర్గాలను అనవసరంగా రాద్ధాతం చేస్తే మరింత నష్టపోతాం' అని బాహాటంగానే చెప్పినట్లు తెలిసింది. అయితే జగన్ మాత్రం తాను ఇచ్చిన సర్వే నివేదికల్లోని అంశాల ఆధారంగా ముందుకు సాగాలని, ఆ విషయంలో వెనుకడుగు వేస్తే ఎవ్వరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించినట్లు సమాచారం. దీంతో ఆ సర్వేల నివేదికలోని సమాచారానికి అనుగుణంగా పలువురు ఆపార్టీ నాయకులు వారి నియోజకవర్గాల్లో ఆదరణ తక్కువగా ఉన్న సామాజికవర్గాల్లో పట్టు పెంచుకునేందుకు వారు ఎక్కువ ఉన్న ప్రాంతాల్లో గడపగడపకూ వైసీపీ కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు.

రైతు సమన్వయ సమితి క్యాలెండర్‌ను ఆవిష్కరించిన స్పీకర్



హైదరాబాద్ : తెలంగాణ రాష్ట్ర సమన్వయ సమితి 2019 సంవత్సరం క్యాలెండర్‌ను రాష్ట్ర శాసనసభ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి ఆవిష్కరించారు. బుధవారం బంజారా హిల్స్‌లోని స్పీకర్ క్యాంప్ కార్యాలయంలో క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆవిష్కరణ కార్యక్రమంలో స్పీకర్ పోచారంతో పాటు రాష్ట్ర రైతు సమన్వయ సమితి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వ్యవసాయ శాఖ కమిషనర్ రాహుల్ బొజ్జ, ఉద్యాన శాఖ డైరెక్టర్ ఎల్ వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.

అసెంబ్లీ పరిసరాల్లో రెండు నెలలపాటు ఆంక్షలు : సీపీ అంజనీకుమార్



హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ పరిసరాల్లో రెండు నెలలపాటు నిషేధాజ్ఞలు విధిస్తున్నట్లు నగర పోలీసు కమిషనర్ అంజనీకుమార్ తెలిపారు. బుధవారం ఉదయం 6 గంటల నుంచి అమలులోకి వచ్చిన ఆంక్షలు మార్చి 22 ఉదయం 6 గంటల వరకు కొనసాగుతాయని చెప్పారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఆంక్షల్లో భాగంగా ఐదుగురు అంత కంటే ఎక్కువ మంది ఒకేచోట గుమిగూడి ఉండడం నిషేధమన్నారు. ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు చేపట్టడం, బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించడం చేయరాదని సూచించారు. కత్తులు, కర్రలు, బ్యాట్‌లు, తుపాకులు వంటి మారణాయుధాలతో తిరగడం నేరమని హెచ్చరించారు. అయితే, పోలీసు బృందాలకు ఈ ఆంక్షలు వర్తించవని వివరించారు.

ఏపీ మంత్రి సోమిరెడ్డికి ఝలక్

హైదరాబాద్ : ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ శాఖ మంత్రి, తెలుగు దేశం పార్టీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి గట్టి షాక్ తగిలింది. సోమిరెడ్డి బావ, టీడీపీ నేత కేతిరెడ్డి రామకోటారెడ్డి తన కుమారులతో కతసి వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. నెల్లూరు జిల్లా కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డితో కలసి ఆయన హైదరాబాద్‌లోని లోటస్ పాండ్‌లో జగన్‌తో భేటీ అయ్యారు. వైసీపీలోకి వచ్చేందుకు ఆసక్తిగా ఉన్న విషయాన్ని ఆయనకు తెలియజేశారు. అవకాశం ఇవ్వాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన జగన్ రామకోటారెడ్డితో పాటు ఆయన కుమారులను కండువా కప్పి వైసీపీలోకి ఆహ్వానించారు. రామకోటారెడ్డి సోమిరెడ్డి అక్కను వివాహం చేసుకున్నారు.

ఆర్టీసీ డ్రైవర్‌కు అస్వస్థత బస్సు నడుపుతుండగానే ఛాతీలో నొప్పి



పెద్దపల్లి : ఆర్టీసీ బస్సు నడుపుతున్న డ్రైవర్‌కు చాతిలో నొప్పి రాగా, బస్సులోనే ఉన్న ఇద్దరు సింగరేణి ఉద్యోగులు, కండక్టర్ సమయస్ఫూర్తితో వ్యవహరించి డ్రైవర్‌తో పాటు ప్రయాణికుల ప్రాణాలను కాపాడారు. ఆపదలో ఉన్న ఆర్టీసీ డ్రైవర్‌కు ఆర్థిక సాయం అందించి మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ దవాఖానకు తరలించేందుకు ప్రయాణికులు కూడా సహకరించి మానవత్వం చాటుకున్నారు. వివరాల ప్రకారం, పెద్దపల్లి జిల్లా గోదావరి ఖని బస్సు డిపో నుంచి యైటింక్లయిన్ కాలనీ మీదుగా హైదరాబాద్‌కు ఆర్టీసీ బస్సు బుధవారం ఉదయం 6 గంటలకు బయలుదేరింది. కమాన్‌పూర్ మండల కేంద్రానికి చేరుకోగానే బస్సు డ్రైవర్ మహేందర్‌కు ఛాతిలో నొప్పి రాగా, విషయాన్ని కండక్టర్ రాణికి వివరించాడు. సమయస్ఫూర్తితో వ్యవహరించిన రాణి పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్ స్టాండ్‌లో ఉన్న అసిస్టెంట్ డిపో కంట్రోలర్ రాజ్ కుమార్‌కు ఫోన్‌లో సమాచారం అందించింది. దీంతో ఆర్టీసీ అధికారులు డ్రైవర్ మహేందర్‌కు ప్రథమ చికిత్స అందించడానికి పెద్దపల్లి బస్ స్టాండ్‌లో సిద్ధంగా ఉన్నారు. అయితే, నొప్పితోనే మహేందర్ బస్సును కమాన్‌పూర్ నుంచి పెద్దపల్లి రహదారిలో సుమారు 10 కిలో మీటర్ల దూరంలోని రాఘవాపూర్ వరకు నడుపుతూ వచ్చాడు. నొప్పి తీవ్రం కావడంతో బస్సును రోడ్డు పక్కన నిలిపాడు. అదే బస్సులో ప్రయాణిస్తున్న సింగరేణి దవాఖానలో పని చేస్తున్న చంద్రశేఖర్‌రావు సమయస్ఫూర్తితో వ్యవహరించి డ్రైవర్ మహేందర్‌కు ప్రథమ చికిత్స అందించారు. మార్గమధ్యంలోనే బస్సు ఆగిపోవడంతో అందులోనే ప్రయాణిస్తున్న సింగరేణి సంస్థలో డ్రైవర్‌గా పని చేస్తున్న తిరుపతి ఆర్టీసీ అధికారుల సూచన మేరకు రాఘవాపూర్ నుంచి బస్సును పెద్దపల్లి బస్ స్టాండ్ వరకు తీసుకువచ్చాడు. అప్పటికే సిద్ధంగా ఉన్న ఆర్టీసీ అధికారులు డ్రైవర్ మహేందర్‌ను హుటాహుటిని పెద్దపల్లి ప్రభుత్వ దవాఖానకు తరలించి చికిత్స అందించారు. మెరుగైన చికిత్స కోసం కరీంనగర్‌కు తరలించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ అస్వస్థతకు గురి కాగా, పెద్దపల్లి ప్రజలు చికిత్స కోసం ఆర్థిక సాయం చేసి మానవత్వం చాటుకున్నారు.

ఎపిలో దూకుడు పెంచిన టిడిపి

● టీడీపీలో ఎన్నికల కసరత్తు ● పార్టీ, ప్రభుత్వపరంగా వ్యూహాలు ● సంక్షేమ పథకాలపై కీలక దృష్టి ● మరింత పకడ్బందీగా అమలు

● పార్టీ యంత్రాంగంలో చురుకు ●సామాజిక వర్గాల వారీగా సమీక్షలు ● సభ్యత్వాల నమోదుపై సీరియస్



(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి):తెలంగాణ ఎన్నికల హడావుడి ముగియడంతో తెలుగుదేశం పార్టీ ఎన్నికల కసరత్తు ముమ్మరం చేసింది. జరగనున్న అసెంబ్లీ, లోక్‌సభా సమరానికి ప్రణాళికాబద్ధంగా సిద్ధమవుతోంది. పూర్తిస్థాయిలో నవ్యాంధ్రపై దృష్టి కేంద్రీకరించింది. ఇటీవల ముగిసిన సెమీ ఫైనల్స్ ఫలితాలను కూడా టీడీపీ విశ్లేషిస్తోంది. తెలంగాణలో అధికార పార్టీ ప్రభుత్వ వ్యతిరేకతను అధిగమించి గెలువు సాధించగా, మిగిలిన నాలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వ వ్యతిరేకతతో అధికార పార్టీలు ఓటమి పాలయ్యాయి. టీఆర్ఎస్ గెలువులో సంక్షేమ పథకాలు ప్రధాన పాత్రపోషించాయనే ప్రచారం జరుగుతోంది. దీంతో ఇక్కడ కూడా సంక్షేమ పథకాల అమలు తీరుపై మరో సారి నిశితంగా సమీక్షించాలని టీడీపీ నేతలు నిర్ణయించారు. కొత్త పథకాలు చేపట్టడం కాకుండా, ఇప్పటికే ఉన్న వాటి అమలు తీరును సమీక్షించి, అవి పక్కాగా అమలయ్యేలా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని నిర్ణయించినట్లు సమాచార ం. ఈ దిశగా ఇప్పటికే కొంత మేథో మధనం జరిగింది. "నవ్యాంధ్రలో తెలం గాణకు మించిన సంక్షేమ పథకాలు అమలవుతున్నాయి. అచ్చంగా ఒకే రకమైనవి కాకపోయినా, ఒకటిరెండు అక్కడ ఎక్కువుంటే, ఒకటిరెండు ఇక్క డ ఎక్కువ ఉన్నాయి. స్థూలంగా చూస్తే ఏపీలోనే మంచి పథకాలున్నాయి. ఉదా హ రణకు పక్కా ఇళ్లు తెలంగాణలో వేలలో నిర్మిస్తున్నారు. ఏపీలో ఆ సంఖ్య లక్ష ల్లో ఉంది. ప్రజల్లో వీటి ప్రభావం బలంగా ఉంది. అందుకే ప్రారంభించిన పథ కాలపై ముందు దష్టి పెట్టి వాటి అమలు తీరును పరిశీలిస్తున్నారు. ఏవైనా లోటుపాట్లు ఉంటే వాటిని సరిదిద్దుకొంటాం" అని టీడీపీ నేత ఒకరు వివరిం చారు.

'సామాజిక' సంఘీభావం:ప్రభుత్వ ప్రయత్నాలకు సమాంతరంగా పార్టీ యంత్రాంగాన్ని కూడా కదిలించే కార్యక్రమాన్ని టీడీపీ చేపట్టింది. ప్రస్తుతం అన్ని నియోజకవర్గాల్లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇది కొన్నిచోట్ల బాగానే జరుగుతున్నా మరి కొన్నిచోట్ల నత్తనడక నడుస్తోంది. సభ్యత్వ నమోదులో వెనుకబడి ఉన్న నియోజకవర్గాలను గుర్తించి అక్కడి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జులకు పార్టీ రాష్ట్ర కార్యాలయం క్లాస్ తీసుకొంది. పార్టీకి మొదటి నుంచి వెన్నుదన్నుగా ఉన్న సామాజిక వర్గాల్లో పట్టు సడలకుండా చూసుకొనే కసరత్తు కూడా నిర్వహిస్తున్నారు. ఈ నెల 30వ తేదీన రాజమండ్రిలో 'జయహో బీసీ' పేరుతో భారీ సభను ఏర్పాటు చేశారు. దీనికి ముందు అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీసీ సదస్సులను జరువుతున్నారు. బీసీల్లోని వివిధ వర్గాల వారిని ఈ సదస్సులకు ఆహ్వానించి వారి సంక్షేమానికి ప్రభుత్వ పరంగా తీసుకొంటున్న చర్యలు వివరిస్తున్నారు. ఇంకా చేయాల్సిన వాటిపై వారి మనోగతం తెలుసుకొంటున్నారు. రాష్ట్ర స్థాయిలో కూడా వివిధ సామాజిక వర్గాలకు చెందిన ముఖ్యులను పిలిపించి వారితో చర్చించాలని నిర్ణయించారు. ఇప్పటివరకూ చేపట్టిన పథకాలు వివరించి ఇంకా ఏమేం చేయాలో వారి సలహాలు, సూచనలు తీసుకొంటారు. బీసీ సదస్సు తర్వాత వరుసగా గిరిజన గర్జన, క్రైస్తవ సదస్సు నిర్వహించాలనీ నిర్ణయించారు.

సభ్యత్వాల నమోదుపై సీరియస్:పార్టీ సభ్యత్వాల నమోదుపై తెలుగుదేశం అధిష్టానం దష్టి సారించింది. సభ్యత్వాల నమోదు లక్ష్యాలలో ఇంకా కష్ణా, గుంటూరు జిల్లాలు 50 శాతం కూడా చేరుకోలేదు. నవంబరు 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. డిసెంబరు 24తో గడువు ముగుస్తుంది. కష్ణాజిల్లాలో 9 లక్షలు, గుంటూరు జిల్లాలో 11 లక్షల సభ్యత్వాలు చేయాలని లక్ష్యం విధించారు. ఇప్పటి వరకు కష్ణాజిల్లాలోని 16 నియోజకవర్గాలలో కలిపి 4 లక్షల సభ్యత్వాలు అయ్యాయి. ఇందులో 2.10 లక్షలు రెన్యువల్స్ కాగా 2.01 లక్షలు నూతన సభ్యత్వాలు, రెండేళ్లకొకసారి టిడిపి సభ్యత్వం నమోదు కార్యక్రమాన్ని చేపడుతుంది. 2016లో జిల్లాలో మొత్తం సభ్యత్వాలు 6.50 లక్షలు ఉన్నాయి. దీనిని ఈ ఏడాది 9 లక్షలకు పెంచారు. నియోజకవర్గాల వారీగా పెరిగిన జనాభా ప్రకారం నూతన సభ్యత్వాల లక్ష్యం పెంచారు. ఈ ఏడాది 4 లక్షలపైన కొత్త సభ్యులను చేర్చవలసి ఉండగా ఇప్పటి వరకు 48 శాతం మ్రామే అయ్యాయి.

గుంటూరులో 32 శాతమే:గుంటూరు జిల్లాతో పోలిస్తే కష్ణాజిల్లా పరిస్థితి కాస్త మెరుగ్గా ఉంది. ఈ జిల్లాలో 11 లక్షల సభ్యత్వాల లక్ష్యాలకుగాను 32 శాతం చొవ్వున ఇప్పటి వరకు 3.52 లక్షలు మామే పూర్తయ్యాయి. ఇందులో కూడా రెన్యువల్స్ అధికంగా ఉన్నాయి. ఇప్పటి వరకు అయిన 3.52 లక్షలలో 2.32 లక్షల సభ్యత్వాలు రెన్యువల్స్ కాగా, నూతన సభ్యత్వాలు 1.21 లక్షలు ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా సభ్యత్వాల నమోదులో పశ్చిమ గోదావరి జిల్లా 50 శాతం, కర్నూలలో 48 శాతంతో తొలి రెండు స్థానాలలో ఉన్నాయి. కష్ణాజిల్లా మూడవ స్థానంలో ఉండగా గుంటూరు జిల్లా 32 శాతంతో చిట్టచివరి స్థానంలో ఉంది.

విజయవాడలో సెంట్రల్ ఫస్ట్:విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ సభ్యత్వాల చేర్పింవులో తొలి స్థానంలో ఉంది. ఈ నియోజకవర్గంలో 2016లో 37 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది 57 వేల సభ్యత్వాలను లక్ష్యంగా నిర్ణయించారు. ఇప్పటివరకు 25 వేల సభ్యత్వాలతో 44 శాతం పూర్తయింది. జిల్లా సగటుతో పోలిస్తే ఇక్కడ కూడా తక్కువే ఉన్నప్పటికీ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలతో పోలిస్తే కాస్త నయంగా ఉంది. విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో 55 వేల సభ్యత్వాలను పూర్తి చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 34 శాతం చొవ్వున 18 వేల సభ్యత్వాలు మాత్రమే నమోదయ్యాయి. విజయవాడ తూర్పు కూడా 18 వేల సభ్యత్వాలతో వెనుకంజలో ఉంది.

గుడివాడ ఫస్ట్-పెడన లాస్ట్ :జిల్లాలో గుడివాడ నియోజకవర్గం సభ్యత్వాల చేర్పింవులో అగ్రస్థానంలో ఉంది. ఈ నియోజకవర్గంలో 52 వేల సభ్యత్వాలు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 67 శాతం చొవ్వున 35 వేల సభ్యత్వాల నమో దు పూర్తయింది. ఆ తరువాత నందిగామ నియోజకవర్గం 59 శాతంతో రెండవ స్థానంలో నిలిచింది. ఈ నియోజకవర్గంలో 2016లో 47 వేల సభ్యత్వాలు ఉండగా ఈ ఏడాది 60 వేల సభ్యత్వాల నమోదు లక్ష్యంగా నిర్ణయించారు. ఇందుకుగాను 35 వేల సభ్యత్వాలు ఇప్పటి వరకు పూర్తయ్యాయి. మంత్రి దేవినేని ఉమా ప్రాతినిధ్యం వహిస్తున్న మైలవరం నియోజకవర్గం 58 శాతం సభ్యత్వాల నమోదుతో మూడవ స్థానంలో నిలువగా, మరో మంత్రి కొల్లు రవీంద్ర ప్రాతినిధ్యం వహిస్తున్న మచిలీపట్నం నియోజకవర్గం 34 శాతంతో ఆఖరు నుంచి రెండవ స్థానంలో ఉంది. మైలవరంలో ఇప్పటి వరకు 37 వేల సభ్యత్వాలు పూర్తి కాగా మచిలీపట్నంలో 17 వేలు మ్రామే అయ్యాయి. పామర్రు నియోజకవర్గం 33 వేల సభ్యత్వాలతో 54 శాతంతో జిల్లాలో నాలుగవ స్థానంలో ఉంది. గన్నవరం 48 శాతం, నూజివీడు 47 శాతం, తిరువూరు 46 శాతం, అవనిగడ్డ 45 శాతం, జగ్గయ్యపేట 44 శాతం, పెనమలూరు 42 శాతం, కైకలూరు 41 శాతాలతో ఆ తరువాతి స్థానాల్లో ఉన్నాయి. పెడన నియోజకవర్గంలో 48 వేల సభ్యత్వాలను చేర్పించాల్సి ఉండగా కేవలం 14 వేలు మ్రామే నమోదయ్యాయి. ఈ నియోజకవర్గం 29 శాతం నమోదుతో జిల్లాలో ఆఖరి స్థానంలో ఉంది. గ్రామ దర్శిని కార్యక్రమాలను కొంత మంది ఎమ్మెల్యేలు షెడ్యూలు ప్రకారం పూర్తి చేయలేకపోయారు. దీని ప్రభావం సభ్యత్వాల చేర్పింవుపై పడింది. గ్రామ దర్శిని కార్యక్రమాలను పూర్తి చేసిన ఎమ్మెల్యేలు, ఇన్‌చార్జిలు సభ్యత్వాల విషయంలో కూడా స్పీడుగా ఉన్నారు. సభ్యత్వాల లక్ష్యాలకు దూరంగా ఉన్న నాయకులు తక్షణమే వాటిపై దష్టి పెట్టి నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని అదిష్టానం నుంచి ఆదేశాలు అందాయి.

ఓటర్లూ! జాబితాలో మీ పేరు చూసుకోండి

● తెలంగాణ ఎన్నికలే గుణపాఠం ● తరువాత హడావుడి పడితే ఫలితముండదు

● కొత్త ఓటు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకునే వీలు ● ఓటరు కార్డు ఉన్నంత మాత్రాన ఓటు ఉన్నట్లు కాదు ● రాష్ట్ర ఎన్నికల సంఘం మరో అవకాశం



విజయవాడ, సూర్య బ్యూరో : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో మీకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలంటే ముందు జాబితాలో పేరు ఉండాలి. ఓట్లు ఉంటే సరే. ఒకవేళ గల్లంతు అయ్యాయంటే వెంటనే మళ్లీ కొత్తగా నమోదు చేసు కోండి. కొత్తగా నమోదు చేసుకున్న వారికి 2019 జనవరిలో ప్రకటించే తుది జాబితాలో పేరు వస్తుంది. కొత్త ఓటుకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకునే వీలుంది. ఓటరు కార్డు ఉన్నంత మాత్రాన ఓటు ఉన్నట్లు కాదని ఇటీవల తెలంగాణ ఎన్నికలే చెబుతున్నాయి. లక్షల ఓట్లు గల్లంతవడంతో పోలింగ్ రోజు ఓటు లేదని గందరగోళానికి గురైన వారికి కొదవలేదు. అలా ఆందోళన చెందేకంటే ఇవ్వుడే జాబితాలో సరిచూసుకోవడడం ఉత్తమం. విజయవాడ, గుంటూరు నగరాలకు విద్య, ఉద్యోగ ఉపాధి రీత్యా వచ్చే వారు అధికం. కొందరు తరచూ ఇల్లు మారుతుంటారు. దీంతో రెండు మూడు చోట్ల జాబితా లో ఉండటం జరుగుతోంది. అందుకే గతంలో జనాభాను మించి ఓటర్ల సంఖ్య పెరిగిన దాఖలాలు ఉన్నాయి. దీంతో పరిశీలన లేకుండా హడావుడిగా జాబితా లో తొలగించారనే విమర్శలు వెల్లువెత్తాయి. నగరంలో ఇలాంటి ఇబ్బందులు ఉన్న ద ష్ట్యా.. ఎన్నికలకు ముందు జరిగే ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా పేరు ఉందో లేదో పరిశీలించుకొంటే ఓటేసేందుకు సమస్య ఉండదు. ఒకవేళ పేరు లేనట్లయితే కొత్తగా వెంటనే నమోదు చేసుకోవచ్చు. దీనికి అంతర్జాలంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించింది.

తెలంగాణలో గల్లంతైన ఓట్లు:తెలంగాణ రాజధాని హైదరాబాద్‌లో ఊహించని విధంగా పోలింగ్‌శాతం తగ్గింది. కేవలం 50.86 శాతమే ఓటేశారు. ఇది తగ్గ దానికి చాలా ప్రాంతాల్లో చనిపోయిన వారికి ఓట్లు ఉండటం, ఉన్నవారి ఓట్లు గల్లంతవ్వడమే. ఓటు వేసేందుకు అనేక మంది పోలింగ్ కేంద్రాలకు వెళ్లి, తీరా జాబితాలో పేరు లేదని తెలియడంతో ఆయోమయానికి గురయ్యారు. పలుచోట్ల కేంద్రాల వద్ద నిరసనకు దిగారు. జిల్లా కలెక్టర్ కార్యాలయానికి వెళ్లిన మొరపెట్టుకున్నా ఫలితం లేదు. అయిదే దీనిలో అధికారుల నిర్లక్ష్యం ఎంత ఉం దో, మన బాధ్యతారహిత్యం అంతే ఉంది. మొదటి నుంచే దీనిపై అధికారుల పర్య వేక్షణ ఉంచితే, ఓటర్లు చైతన్యంతో పరిశీలించుకుంటే ఆ పరిస్థితి వచ్చేది కాదు.

ఓటరు ముందుగా చూసుకుంటే మంచిది:ఎన్నికల తేదీ రోజే పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు లేకపోతే.. భంగపడే బదులు.. ముందుగా ఒకసారి పరిశీలించుకుంటే పోయిదేముంది? జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పాటు, మండల తహసీల్దారు కార్యాలయం, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో జాబితా ఉంటుంది. మీ వద్ద ఉన్న కార్డుని చూపించి తాజా జాబితాలో పేరు ఉందో లేదో పరిశీలించుకోండి. లేకపోతే అక్కడ కొత్తగా దరఖాస్తు నింపి ఇవ్వవచ్చు. ఇల్లు మారి కొత్తగా ఈ ప్రాంతానికి వచ్చినవారు ఇదివరకే దరఖాస్తు చేసుకున్నట్లయితే, జాబితాలో పేరు చేరిందో లేదో చూడండి. లేకపోతే మరోసారి దరఖాస్తు ఇవ్వండి. మీరు ఉంటున్న ప్రాంతానికి కొత్తగా వచ్చి, ఓటరు కార్డులో చిరునామా మార్పు చేసుకున్నట్లయితే పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఇందుకోసం దరఖాస్తు నింపి సిబ్బందికి అందజేయండి. పరిశీలించి ఇవ్వుడున్న ప్రాంతంలోని జాబితాలో పేరు చేరుస్తారు. వేరొకచోట తొలగిస్తారు.

వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవచ్చు:గూగుల్ బ్రౌజ్‌లోకి వెళ్లి సీఈవో ఆంధ్ర. ఎన్ఐసీ.ఇన్‌లోకి ప్రవేశించాలి. ఆ తర్వాత ఎన్నికల సంఘం అధికారిక వెబ్ సైట్‌లో 'ఈ-రిజిస్ట్రేషన్' ఆప్షన్‌ను ఎంచుకోవాలి. తదుపరి అసెంబ్లీ నియోజక వర్గాన్ని ఎంచుకుంటే ఫారం-6 అని వస్తుంది. ఒకవేళ హిందీలో వస్తే ఆంగ్లం లోకి మార్చుకునే వెసులుబాటు ఉంది. దరఖాస్తు ఫారంలో అడిగిన వివరాలన్నీ నమోదు చేయాలి. ఫొటో, వయసు, గుర్తింవు కార్డులను పక్కాగా అప్‌లోడ్ చే యాలి. ఆ తర్వాత క్యాప్చా నంబరును నమోదు చేసి సబ్మిట్ చేస్తే తక్షణమే అం దులో పొందుపర్చిన చరవాణి నంబరుకు సంక్షిప్త సందేశం అందుతుంది. ఆ తర్వాత అధికారులు విచారణ జరిపి కొత్తగా ఓటరు కార్డు జారీ చేస్తారు.

అధికారికి సమాచారం ఇవ్వండి:నగరంలోనే పోలింగ్ అత్యల్పంగా ఉంటోంది. దీనికి కారణం ఓటర్లు లేకపోయినా వారి పేర్లు జాబితాలో ఉండటమే. మీరు మీ పేరు చూడటానికి వెళ్లినవ్వుడు ఇల్లు ఖాళీ చేసి వెళ్లిన వారి పేర్లు ఉంటే అధికారికి సమాచారం ఇవ్వండి. ఇంటింటి సర్వేకి వచ్చినవ్వుడు నిర్ధారణ చేసుకుని జాబితా నుంచి తొలగిస్తారు.

సిరంపూర్ విశ్వవిద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వం తోడ్పాటు: మంత్రి నక్కా ఆనందబాబు

అమరావతి, సూర్య బ్యూరో : ఃఅమరావతి రాజధాని ప్రాంతంలో ప్రపంచంలోనే ఉత్తమ బైబిల్ మ్యూజియంను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పాటును అందిస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు నక్కా ఆనందబాబు వెల్లడించారు.బుధవారం అమరావతి సచివాలయంలో పలువురు క్రైస్తవ మతపెద్దలు మంత్రిని కలిసి ఈబైబిల్ మ్యూజియం ఏర్పాటుకు సంబంధించిన నమూనా చిత్రాలను మంత్రికి చూపించారు.ఈ సందర్భంగా మంత్రి ఆనందబాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.చంద్రబాబు నాయుడు గతంలో క్రైస్తవ మతపెద్దలకు ఇచ్చిన హామీ మేరకు అమరావతి రాజధాని ప్రాంతంలో ప్రపంచంలోనే ఉత్తమమైన బైబిల్ మ్యూజియాన్ని ఏర్పాటు చేసేందుకు అన్ని విధాలా తోడ్పాటును అందించడం జరుగుతుందని చెప్పారు.కావున వారం పది రోజుల్లోగా ఇందుకు సంబంధించిన డిజైన్లను సిద్ధం చేసి టెండర్ల ప్రక్రియ చేపట్టేందుకు కృషి చేయాలని అన్నారు. త్వరలో వీటి ఏర్పాటుకు అవసరమైన భూమి పూజ కార్యక్రమాలను చేపట్టేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.ప్రభుత్వ సహకారంతో నిర్మించే ఈబైబిల్ మ్యూజియం లో పవిత్ర బైబిల్ గ్రంధంలో పేర్కొన్న ప్రముఖమైన చారిత్రాత్మక సంఘటనలను అందుబాటులో ఉంచాలని పలువురు క్రైస్తవ పెద్దలు మంత్రికి సూచించారు.అంతేగాక భారత దేశంతోపాటు ప్రపంచంలో ఉన్న క్రైస్తవులను,క్రైస్తవేతరలను కూడా ఆకర్షించే రీతిలో దీనిని నిర్మించాలని వారు కోరారు.కోలకతాలోని సోలమాన్ క్రైస్తవ దేవాలయం కంటే మిన్నగా ఈమ్యూజియంను నిర్మించాలని వారు మంత్రికు విజ్ఞప్తి చేశారు.దక్షిణాసియా ఖండంలోనే ప్రప్రధమంగా 1818లో ప్రముఖ సంస్కర్త, విద్యావేత్త విలియం కేరిచే కోలకతాలో సిరంపూర్ కళాశాల (విశ్వవిద్యాలయాన్ని) ఏర్పాటు చేయడం జరిగిందని క్రైస్తవ పెద్దలు మంత్రి దృాష్టికి తెచ్చారు. ఈసమావేశంలో క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ యం.జోషఫ్ ఇమ్మానియల్, పాస్టర్స్ బిషఫ్ జాన్ నక్కా,పిఎన్ఎస్ చంద్రబోస్,రాబర్ట్స సునీల్,రెవరెండ్ వివేక్,పాస్టర్ ఆనంద్,కేధలిక్ బిషఫ్ ఆంధోని పిల్లి,శ్రీనివాస్ తదితర క్రైస్తవ మత పెద్దలు తదతరులు పాల్గొన్నారు.



పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాలి



● 15 శాతం వృద్ధి సాధించాలి అని లక్ష్యం
● ఏపీలో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాం
● మంత్రి నారా లోకేష్

(అమరావతి సూర్య ప్రత్యేక ప్రతినిధి) :టెక్నాలజిస్ ఫర్ టుమారో పై ఆంధ్రప్రదేశ్ లాంజ్‌లో జరిగిన సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ రాష్ట్ర విభజన తరువాత అనేక సమస్యలు ఎదుర్కొన్నామన్నారు. ఇతర దక్షిణాది రాష్ట్రాలతో పోల్చుకుంటే ఆంధ్రప్రదేశ్‌లో తలసరి ఆదాయం తక్కువ ఉందన్నారు.16 వేల కోట్ల లోటు బడ్జెట్ తో ప్రయాణం ప్రారంభించామన్నారు. సంక్షోభంలో అవకాశం వెతుక్కోవాలి అన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నామన్నారు. 15 శాతం వద్ధి సాధించాలి అని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. తక్కువ సమయంలో వద్ధి సాధించడానికి టెక్నాలజీ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ అధునాతన టెక్నాలజీల వినియోగంలో అందరి కంటే ముందు ఉందన్నారు. ప్రజల సంతోష సూచికను తెలుసుకుంటున్నామన్నారు. పుట్టుక నుండి చావు వరకూ ప్రభుత్వం నుండి అందించే అనేక సర్వీసులు ప్రజలు సులభంగా అందుకునేందుకు టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. సర్టిఫికెట్ లెస్ గవర్నెన్స్ అమలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. సంక్షేమ కార్యక్రమాల అమలు లో పారదర్శకత తీసుకొచ్చేందుకు టెక్నాలజీ ని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. రియల్ టైం గవర్నెన్స్, ప్రజలే ముందు కాల్ సెంటర్ ద్వారా ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కరిస్తున్నామన్నారు. చంద్రన్న భీమా,రేషన్,యువనేస్తం ఇలా అన్ని సంక్షేమ కార్యక్రమాల అమలులో టెక్నాలజీ వినియోగిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ల్యాండ్ల రికార్డ్స్ డిజిటైజ్ చేసి బ్లాక్ చైన్ టెక్నాలజీ తో రక్షణ కల్పిస్తున్నామన్నారు. బ్లాక్ చైన్,బిగ్ డేటా,ఫింటెక్,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ లాంటి అధునాతన టెక్నాలజీల అభివద్ధి కి చర్యలు తీసుకుంటున్నామన్నారు.

వరల్డ్ ఎకనామిక్ ఫోరం...

కాంగ్రెస్ సెంటర్‌లో మేకింగ్ డిజిటల్ గవర్నెన్స్ వర్క్ ,ఇండియా 4.0 మేకింగ్ టెక్నాలజీ వర్క్ ఫర్ ఆల్ సమావేశాల్లో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ మాట్లాడుతూ పాలనలో విప్లవాత్మక మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీ వినియోగం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉందన్నారు. సంక్షేమ కార్యక్రమాలు అమలు దగ్గర నుండి వివిధ సర్వీసులు కోసం ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రియల్ టైం గవర్నెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో కనిపించని ప్రభుత్వం, కనిపించే పాలన తీసుకురావాలి అనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. ఆంధ్రప్రదేశ్ లో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామన్నారు. పేపర్ లెస్ గవర్నెన్స్, ఈ క్యాబినెట్, ఈ ఆఫీస్ రియల్ టైం గవర్నెన్స్ అమలు చేస్తున్నామన్నారు. 10 లక్షల ఐఓటి పరికరాలు వినియోగిస్తున్నాం.రియల్ టైంలో సమాచారం తెలుసుకుంటున్నామన్నారు. నీటి నాణ్యత,రోడ్ల నాణ్యత తెలుసు కోవడానికి సెన్సార్లు,డ్రోన్లు వినియోగిస్తున్నామన్నారు. ఎల్ఈడి లైట్లను సిసిఎమ్ఎస్ ద్వారా అనుసంధానం చేసామన్నారు. ప్రతి ఇంటికి ఆర్ఎఫ్ఐడి కార్డ్ ఏర్పాటు చేసి చెత్త సేకరణ చెయ్యబోతున్నామన్నారు. డేటా అనలిటిక్స్,టెక్నాలజీ వినియోగం ద్వారా తక్కువ వర్ష పాతం ఉన్నా, వ్యవసాయంలో వద్ధి సాధించామన్నారు.

పత్తి సాగు ద్వారా నష్టం వస్తుంది అని ముందే పసిగట్టి పత్తి సాగుని తగ్గించగలిగామన్నారు. పంచాయతీ రాజ్, ఐటీ శాఖల అనుసంధానంతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి అని అనేక కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. 4.0 పారిశ్రామిక విప్లవం వలన ఉద్యోగాలు పోతాయి అనే



అపోహ ఉందన్నారు. ప్రతి పారిశ్రామిక విప్లవం వచ్చినప్పుడు ఉద్యోగాల సంఖ్య పెరుగుతూనే ఉందన్నారు. 4 వ పారిశ్రామిక విప్లవం వలన మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉందన్నారు. 4 వ పారిశ్రామిక విప్లవం ద్వారా మ్యానుఫ్యాక్చరింగ్ రంగం వేగంగా అభివ ద్ధి చెందుతుందన్నారు. దీని వలన మహిళలకు పెద్ద ఎత్తున ఉద్యోగాలు వచ్చే అవకాశలు ఉన్నాయన్నారు.

ఏపీలో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నాం:దావోస్: ఆంధ్రప్రదేశ్‌లో టెక్నాలజీని పెద్ద ఎత్తున వినియోగిస్తున్నామని మంత్రి నారా లోకేష్ అన్నారు. దావోస్‌లో మంత్రి లోకేష్ పర్యటిస్తున్నారు. మేకింగ్ డిజిటల్ గవర్నెన్స్ వర్క్.. ఇండియా 4.0 మేకింగ్ టెక్నాలజీ వర్క్ ఫర్ ఆల్ సమావేశాల్లో లోకేష్ పాల్గొన్నారు. టెక్నాలజీతో ప్రజలకు మెరుగైన సేవలు అందించే అవకాశం ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా రియల్ టైం గవర్నెన్స్ ఎంతగానో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. పేపర్ లెస్ గవర్నెన్స్, ఈ క్యాబినెట్, ఈ ఆఫీస్ అమలు చేస్తామన్నారు. 10 లక్షల ఐఓటి పరికరాలు వినియోగిస్తున్నామని వెల్లడించారు.





25న సీఎం పర్యటన వివరాలు



వెలగపూడి సచివాలయప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నెల 25న గుంటూరు, కడప, విశాఖపట్నం జిల్లాలలో జరిగే డ్వాక్రా సదస్సులలో పాల్గొంటారు. గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం నేలపాడు గ్రామంలో ఉదయం జరిగే సదస్సులో సీఎం పాల్గొంటారు. ఆ తరువాత హెలీకాప్టర్ లో బయలుదేరి మధ్యాహ్నానికి కడప చేరుకుంటారు. అక్కడ మునిసిపల్ గ్రౌండ్ లో జరిగే డ్వాక్రా సదస్సులో ప్రసంగిస్తారు. ఆ తరువాత అక్కడ నుంచి హెలీకాప్టర్ లో బయలుదేరి సాయంత్రానికి విశాఖపట్నం చేరుకుంటారు. అక్కడ ఏయు ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో జరిగే డ్వాక్రా సదస్సులో పాల్గొంటారు. అనంతరం అక్కడ బయలుదేరి రాత్రికి ఉండవల్లి సెంటర్ సమీపంలోని నివాసానికి చేరుకుంటారు.

కుంభకోణాలే జగన్‌కు నవరత్నాలు



మంత్రి యనమల

వెలగపూడి, సూర్య బ్యూరో : కుంభకోణాలే వైసీపీ అధ్యక్షుడు జగన్‌కు నవరత్నాలని ఏపీ ఆర్థిక మంత్రి మండిపడ్డారు. జగన్ నేరాలను కాపీకొట్టడం ఎవరి తరమూ కాదని ఆయన ఎద్దేవా చేశారు. హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జగన్ అవినీతి ఒక సబ్జెక్టు అని యనమల వ్యాఖ్యానించారు. ఎమ్మార్, టైటానియం, వోక్స్ వ్యాగన్, మద్యం, ముగ్గురాయి, బాక్సైట్, ఇనుప ఖనిజం, వాన్‌పిక్, లేపాక్షి, జలయజ్ఞం.. ఈ విధంగా చెప్పుకుంటూ పోతే జగన్ కుంభకోణాలకు అంతేలేదని యనమల ధ్వజమెత్తారు. రూ.లక్ష కోట్లు, 13 ఛార్జి షీట్లు, 16 నెలల జైలు, ఇవి తప్ప జగన్ సాధించింది ఏముందని నిలదీశారు. పేదలకు పింఛన్ల పెంపు, కావులకు 5శాతం రిజర్వేషన్లు, ఆటో డ్రైవర్లకు పన్ను తొలగించడం లాంటివి చేస్తే వైసీపీ తమను నిందిస్తోందని మండిపడ్డారు. ట్రాక్టర్లపై పన్ను తొలగిస్తే విమర్శిస్తున్నారన్నారని దుయ్యబట్టారు. మంచి చేయడాన్ని వ్యతిరేకించే ఏకైక పార్టీ వైకాపా అని, సమాజానికి చెడు జరగాలని కోరే పార్టీ వైసీపీ అన్నారు. పేదల సంక్షేమం పార్టీ తెలుగుదేశమని, ప్రజాధనం దోపిడి పార్టీ వైసీపీ అన్నారు. నిర్మాణానికి టీడీపీ నిదర్శనమైతే, విధ్వంసానికి వైసీపీ చిహ్నమని, అందుకే అన్నివర్గాల ప్రజలు టీడీపీ వెన్నంటే ఉన్నాయంటూ యనమల వ్యాఖ్యానించారు

కాపులకు న్యాయం చేసింది టీడీపీనే



మంత్రి గంటా

విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : కావులకు న్యాయం చేసింది తెలుగుదేశం పార్టీయేనని మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కావు రిజర్వేషన్లపై కేంద్రం పేరుతో జగన్ తప్పించుకున్నారని విమర్శించారు. బీసీలకు నష్టం లేకుండా కావులకు రిజర్వేషన్లు ఇస్తామన్నారు. వారం రోజుల్లో విశాఖలో రీజినల్ కావు భవన్‌కు శంకుస్థాపన చేస్తామని మంత్రి గంటా స్పష్టం చేశారు. కాగా ఈ ఏడాది నుంచే కావులకు రిజర్వేషన్లు అమలు చేస్తామని టీడీపీ ఎంపీ అవంతి శ్రీనివాస్ అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటా కేటాయింవులపై రాష్ట్రాలదే నిర్ణయమని ఆయన అన్నారు.

సీఎం దగ్గరకు చేరిన జమ్మలమడుగు పంచాయతీ

అమరావతి, సూర్య బ్యూరో : జమ్మలమడుగు పంచాయితీ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దగ్గరకు చేరింది. మంత్రి ఆదినారాయణరెడ్డి చంద్రబాబుతో భేటీ అయ్యారు. ఎమ్మెల్సీ రామసబ్బారెడ్డి, కడప టీడీపీ అధ్యక్షుడు శ్రీనివాసురెడ్డి.. ఇద్దరిలో ఒకరిని లోక్‌సభకు, మరొకరిని అసెంబ్లీకి పోటీ చేయించే యోచనలో సీఎం ఉన్నట్లు సమాచారం. జమ్మలమడుగు పంచాయితీ బుధవారం సాయంత్రానికి కొలిక్కిరానున్నట్లు సమాచారం.

పని ఒత్తిడి నుండి ఉపశమనానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయి



విజయవాడ సూర్యబ్యూరో ఃపని వత్తిడి నుండి ఉపశమనానికి క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని రాష్ట్ర పే అండ్ ఎకౌంట్స్ డిపార్టుమెంట్ శాఖాధిపతి ఎన్. మోహనరావు పేర్కొన్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం విటిపిఎస్ కాలనీ ఇండోర్ స్టేడియంలో పే అండ్ఎకౌంట్స్ డిపార్టుమెంట్ అధికారుల, సిబ్బంది క్రీడాపోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పే అండ్ ఎకౌంట్స్ డిపార్టుమెంట్ ఉద్యోగులు నిత్యం వత్తిడిలో పనిచేస్తారని ఆ వత్తిడి నుండి ఉపశమనానికి క్రీడలలో కూడా భాగస్వామ్యం కావాలన్నారు. అపడే మానసిక ఉల్లాసంతో మరింత సమర్ధవంతంగా పని చేయగలుగుతారన్నారు. గెలుపోటములు కాకుండా క్రీడలలో పాల్గొనడమే ముఖ్యమని ఆయన తెలిపారు. తొలిరోజు షటిల్ బ్యాట్మింటన్ సింగిల్స్, డబుల్స్ పోటీలను నిర్వహించారు. .ఈ పోటీలను పే అండ్ఎకౌంట్స్ డిపార్టుమెంట్ ఉద్యోగుల సంఘ నాయకులు సి.వి.రమణ, ఎం.వెంకటేశ్వరరెడ్డి, పి.శివప్రసాద్, కె.సత్యనారాయణ, ఎం.వి.చలపతిరావు తదితరుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

ప్రకృతిని కాపాడుకుందాం

విశాఖపట్నం, మేజర్‌న్యూస్ ః కాలుష్య నివారణకు ప్రతీ ఒక్కరూ సహకరించాలని రాజీపడకుండా కృషి చేసినప్పుడే పర్యావరణాన్ని కాపాడకోగలమని రాష్ట్ర మంత్రి శిద్ధా రాఘవరావు తెలిపారు. విశాఖపట్నం స్మార్ట్ సిటిగా కూడా ఎంతో అభివృద్ధి చెందుతోందన్నారు. పచ్చదనానికి ప్రాముఖ్యతనిచ్చి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపైగా ఉందన్నారు. ఈ రోజు ఆధునాతన సాంకేతిక పరిజా నంతో తయారు కాబడిన రూ 20 కోట్ల విలువగల ఆధునిక క్షేత్రీయ ప్రయోగశాలను సమకూర్చుకున్నారన్నారు. ముఖ్యమంత్రి కృషి వల్ల రాష్ట్రంలో ఎన్నో పరిశ్రమలు వస్తున్నాయని, రాబోయే రోజుల్లో కూడా పెరుగుతాయని, కాలుష్యం పెరిగి పలు



● పర్యావరణ పరిక్షణ మనందరి బాధ్యత ● కాలుష్య నియంత్రణ చట్టాలను తప్పని సరిగా పాటించాలి ● రాష్ట్రంలో మూడు ప్రాంతీయ కాలుష్య పరీక్ష కేంద్రాలను ఏర్పాటు ● 'వనం-మనం'తో పెరిగిన పచ్చదనం ● రూ 20 కోట్లతో ఆధునిక క్షేత్రీయ ప్రయోగశాల ● మొబైల్ కాలుష్య పరీక్ష కేంద్రాలను ప్రారంభించిన రాష్ట్ర మంత్రులు శిద్ధా రాఘవరావు, గంటా శ్రీనివాసరావు

రకాల సమస్యలు వస్తాయని, అటువంటి సమస్యలు రాకుండా ఈ రోజు ప్రపంచబ్యాంకు సహకారంతో ఆధునిక ప్రయోగశాలను ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. భారత దేశంలో ఇటువంటివి మూడు ఉండగా అందులో ఏపిలో ఒకటి ఏర్పాటు అయిందన్నారు. గతంలో కాలుష్యాన్ని పరీక్షించాలంటే నమూనాలను బయటకు పంపి రిపోర్టులు వచ్చాక తగు చర్యలు చేపట్టే వాళ్లమని, ఇప్పుడు ఆ సమస్య లేకుండా మెబైల్ టెస్టింగ్ ల్యాబ్‌ను ఏర్పాటు చేసుకున్నామన్నారు. వీటిలో వాటర్ టెస్టింగ్ ల్యాబ్ (రూ 15 కోట్లు) రెండు మెబైల్ టెస్టింగ్ ల్యాబ్‌లు రూ 2.5 కోట్ల విలువగలవి ఉన్నాయని తెలిపారు. వీటిని పంపి సత్వరమే పరీక్షలు నిర్వమించుకోవచ్చన్నారు. రాష్ట్రంలో కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయాలు 9 ఉన్నాయని, మిగతా నాలుగు



జిల్లాలైన శ్రీకాకుంళం, అనంతపూరు, ఒంగోలు, కడపలల్లో కూడా కార్యాలయాలకు అనుమతులిచ్చారని, త్వరలోనే ప్రారంభించుకోబోతున్నామని తెలిపారు. అదే కాక ఎక్కడికక్కడ రూ 50 కోట్లు విలువ గల పనులు నిర్వహించుకుంటామన్నారు. పరిశ్రమల స్థాపన అనుమతులకు కాలయాపన లేకుండా ఉంటుందన్నారు. రాష్ట్రంలో గ్రీనరీ 23.5 శాతం ఉండాలి, 18 శాతం అభివృద్ధి చేయగలిగాం, 2029 నాటికి 50 శాతం గ్రీనరీ రావాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమన్నారు. ఇందుకుగాను అటవీ శాఖ, పరిశ్రమలు, స్కూళ్లు, కాలేజీలు, ఎన్‌జీవోలు సమిష్టిగా కృషి చేయాలన్నారు. వనం-మనం కార్యక్రమంలో కోటి మొక్కలు నాటుకున్నామన్నారు. తుదుపరి మంత్రి వాటర్ టెస్టింగ్ ల్యాబ్, మొబైల్ టెస్టింగ్ ల్యాబ్ లను ప్రారంభించారు. కాలుష్య నియంత్రణ మండలి మెంబర్ సెక్రటరీ వివేక్ యాదవ్, ఛైర్మన్ ఎపి పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బిఎస్ ఎస్ ప్రసాద్, అటవీ శాఖ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్టు పాండే, చీఫ్ ఎన్వీరాన్ మెంటల్ ఇంజనీర్ రామచందర్, జోనల్ అధికారి ఎన్ వి భాస్కరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా



అమరావతి, సూర్య ప్రధాన ప్రతినిధి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైవుణ్యాభివృద్ధి సంస్థ (ఎపిఎస్ ఎస్‌డిసి) ఆధ్వర్యంలో విజయవాడ మాచవరంలోని ఎస్ఆర్ ఆర్ సీవీఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి 1439 మంది నిరుద్యోగ యువత హాజరయ్యారు. 43 కంపెనీల ప్రతినిధులు హాజరై ఇంటర్వ్యూలు నిర్వహించారు. మొత్తం 1439లో 437మంది ఉద్యోగాలకు ఎంపికైనట్టు ఎపిఎస్ఎస్‌డిసి జిల్లా మేనేజర్ ప్రణయ్ తెలిపారు. ఈ జాబ్ మేళాకు ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం, డిప్యూటీ కలెక్టర్ ఖాజావలీ, జిల్లా ఎంప్లాయిమెంట్ ఆఫీసర్ డాక్టర్ రమేష్ బాబు, ఎపిఎస్ఎస్‌డిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ బాలసుబ్రమణ్యంతోపాటు ఎస్ఆర్ఆర్‌సీవీఆర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్. వెలగ జోషి, జెకెసి నోడల్ ఆఫీసర్ వర్లా అరుణకుమారి హాజరయ్యారు. 24న మచిలీపట్నంలోని నోబల్ డిగ్రీకాలేజీలో జాబ్ మేళా నిర్వహిస్తున్నామని.. ఈ జాబ్ మేళాను కూడా నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ప్రణయ్ కోరారు.

నూతన హైకోర్టుకు పటిష్ఠ భద్రత ఏర్పాట్లు



అమరావతి, సూర్యప్రధానప్రతినిధి : వచ్చే నెల 3వ తేదీన నూతన హైకోర్టు భవనాల ప్రారంభోత్సవానికి అవసరమైన ఏర్పాట్లపై ఉన్నతాధికారులు బుధ్వారం వెల్గూడి సచివాలయంలో సమీక్షించారు. హైకోర్టుకు పటిష్ఠ పోలీస్ భద్రత కల్పించడంతో పాటు ఫైర్ సర్వీసులు, ట్రాఫిక్, పార్కింగ్, ప్రముఖుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని జీఏడీ కార్యదర్శి శ్రీకాంత్ ఆదేశించారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి, ఇతర న్యాయమూర్తులకు భద్రత కల్పించడంతోపాటు, వారి రాకపోకలు సజావుగా సాగేలా చూడాలని హోంశాఖ కార్యదర్శి అనూరాధ పోలీస్ అధికారులను ఆదేశించారు. వీఐపీల వాహనాలకు, ఇతరుల వాహనాలకు ప్రత్యేక పార్కింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు. ఎలాంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు అవసరమైన అన్ని రక్షణ ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. భవనాలకు బయోఫెన్సింగ్ వేయడంతో పాటు పోలీస్ అవుట్ పోస్టులు ఏర్పాటు చేయాలని అధికారులు నిర్ణయించారు. హైకోర్టు భవనాల ప్రారంభోత్సవాలకు ప్రముఖులతో పాటు భూములిచ్చిన అనేక మంది రైతులను కూడా ఆహ్వానించనున్నారు. ప్రారంభోత్సవానికి దాదావు 5 వేల మంది హాజరయ్యే అవకాశం ఉండటంతో వారికి కావాల్సిన అన్ని ఏర్పాట్లను అధికారులు సమీక్షించారు. భోజన సదుపాయాలతో పాటు, రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన ఏర్పాటు చేయాలని హోంశాఖ కార్యదర్శి అనూరాధా అధికారులను ఆదేశించారు. న్యాయమూర్తుల ఇంటి వద్ద గార్డులను ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. సమీక్షలో సమాచార శాఖ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్, ఏపీ హైకోర్టు రిజిస్ట్రార్ రాంబాబు పాల్గొన్నారు. సమీక్ష అనంతరం పోలీసు, అగ్నిమాపకశాఖ, సీఆర్డీయే అధికారులు హైకోర్టు భవనాలను పరిశీలించారు.

నూర్‌బాషా కులానికి రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి



చైర్మన్ పి.బాబన్, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ నాగుల్ మీరా

విజయవాడ,సూర్యప్రధానప్రతినిధి ఃనూర్ బాషా/దూకేకుల కులానికి చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాజకీయంగా చేయూతను ఇవ్వాలని ఏపి నూర్ బాషా/దూకేకుల ముస్లిమ్స్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ల చైర్మన్ డా.పి.బాబన్, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ నాగుల్ మీరా లు డిమాండ్ చేశారు.బుధవారం నగరంలోని బందరురోడ్డులో గల ఏపి నూర్ బాషా/దూకేకుల ముస్లిమ్స్ కోఆపరేటివ్ సొసైటీస్ ఫెడరేషన్ లిమిటెడ్ల కార్యాలయంలో వివిధ పథకాలకు సంబంధించిన బ్రోచర్‌ను చైర్మన్ డా.పి.బాబన్, పోలీస్ హౌసింగ్ బోర్డు చైర్మన్ నాగుల్ మీరాలు కలసి ఆవిష్కరించారు. అనంతరం చైర్మన్ డా.పి.బాబన్ మాట్లాడుతూ రాష్ట్రంలో నూర్ బాషా కులస్తులు 20 లక్షల మంది ఉన్నారని దాని ప్రకారం రాజకీయంగా చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. రాష్ట్రంలో ముస్లింల జనాభా కంటే దూకేకుల కులస్తులు ఎక్కువ మంది ఉన్నా ఎమ్మెల్యే ప్రాతినిధ్యం ఇప్పటివరకు లేదన్నారు. మా ప్రధాన డిమాండ్ల నూర్ బాషా ముస్లిం కులానికి రాజకీయ ప్రాధాన్యత ఇవ్వాలని కోరుతున్నానన్నారు. చట్టసభల్లో ఉండాలనేది మా కులం వారి ఆకాంక్షగా ముఖ్యమంత్రికి తెలియచేప్పాల్సిన బాధ్యత నాపై ఉందన్నారు. దీనిపై సంఘ అధ్యక్షుడిగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని కలసి మా ప్రజల మనోభావాలను వివరిస్తానన్నారు.

25, 26న విశ్వబ్రాహ్మణ ధర్మ పోరాట దీక్ష



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మ జాయింట్ యాక్షన్ కమిటీ (జెఎసి) యువజన విభాగం ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్‌లో ఈనెల 25, 26తేదీలలో హక్కుల సాధన కోసం రెండు రోజుల పాటు "విశ్వ బ్రాహ్మణ ధర్మ పోరాట దీక్ష" చేయనున్నట్లు రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ జెఎసి ఛైర్మన్, జాతీయ బిసి, ఓబిసి ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు పావులూరి హనుమంతరావు తెలిపారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హనుమంతరావు మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల ఆర్థికాభివృద్ధి కోసం ఏర్పాటుచేసిన ఫెడరేషన్‌ను కార్పొరేషన్‌గా మార్చి ప్రతిఏడాది 200కోట్ల నిధులు కేటాయించాలని, టి.టి.టి ఛైర్మన్ వుట్టా సూధాకర్ యాదవ్ ప్రకటించిన 50కోట్ల రూపాయలతో బ్రహ్మంగారి మఠం అభివృద్ధిని వెంటనే ప్రారంభించాలని అన్నారు. ఈ దీక్షలో విశ్వబ్రాహ్మణ కుల సంఘాల నాయకులు, రాష్ట్రం, జిల్లా, నియోజకవర్గ, మండలాల నాయకులు వేలాది మంది పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో జెఎసి కోశాధికారి బి. లకీకాంతాచారి, రాష్ట్ర యువజన అధ్యక్షుడు లకణవరవు ఈశ్వర్, రాష్ట్ర యువజన ప్రధానకార్యాదర్శి వుండవల్లి నాగేశ్వరరావు, ప్రకాశంజిల్లా యువజన అధ్యక్షులు సిద్దు బొల్లాపల్లి, అధికార ప్రతినిధి గోకవరవు శ్రీను, గుంటూరుజిల్లా అధ్యక్షుడు నందవీర ప్రసాద్, గుంటూరు కృష్ణాజిల్లాల పట్టభద్రుల అభ్యర్ధి సూరె సాగర్‌బాబు, 13 జిల్లాల విశ్వబ్రాహ్మణ సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దళితులకు రక్షణ కల్పించాలి:దళిత బహుజన పార్టీ

విజయవాడ, సూర్య బ్యూరో : దళిత మహిళా తాహశీల్దార్ బి.ఎల్.రాజకుమారి పై దాడిచేసిన అధికారపార్టీ అగ్రకుల నాయకులను తక్షణం అరెస్ట్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని "దళిత బహుజన పార్టీ" డిమాండ్ల చేసింది. నేడు పార్టీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణస్వరూప్ పాల్గొని మాట్లాడారు. జిల్లాలోని పమిడి ముక్కల మండల తాహశీల్దార్‌గా బి.ఎల్. నాగరాజ కుమారి విధులు నిర్వహిస్తున్నారు. అక్రమ ఇసుక వ్యాపారం చేస్తున్న అధికార పార్టీ నేతలు గంటా సురేష్, మైనేని వెంకటనరేంద్ర, నాదేళ్ళ సుబ్రహ్మణ్యం, జక్కా శ్రీనివాసురావు, కొల్లిపర రాధాకృష్ణ తదితర అగ్రకుల నేతలు బహిరంగంగా 6వ జన్మభూమి కార్యక్రమంలో దాడిచేశారు. ఈ నెల 7,10వ తేదీలలో పమిడి ముక్కల మండలంలో 5,6వ జన్మ భూమి కార్యక్రమంలో దుండగులు బహిరంగ దాడిచేసి భయభ్రాంతులకు గురి చేసినవారిపై ఎస్.సి., ఎస్.టి, కేసుతో 353,354,509,120బి,506 సెక్షన్‌లు చేర్చి తక్షణం అరెస్ట్ చేయాలన్నారు. దోషులను అరెస్ట్ చేయకపోతే



తమ పార్టీ మరియు దళిత ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామన్నారు. వారంరోజులు అనంతరం కార్యాచరణ ప్రకటిస్తామన్నారు. ంంంఈ కార్యక్రమంలో పార్టీ ఎ.పి.రాష్ట్ర ఉపాధ్యక్షులు దేవరపల్లి బాబురావు, రాష్ట్ర కార్యదర్శిలు జె. మనోజ్ కుమార్, ఎం. చిరంజీవి, జిల్లా మహిళా అధ్యక్షురాలు జి. మహాలక్ష్మి, ప్రధాన కార్యదర్శి ఎం. వెంకట లక్ష్మి విజయవాడ నగర కన్వీనర్ బి. గురవమ్మ, నాయకులు ఎన్. రాంమోహనరావు, జె. కిరణ్ కుమార్, బి. రమేష్, కె.ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



ఆంధ్రప్రదేశ్‌కు తీర ప్రాంతం

వరమా? శాపమా?

దక్షిణ భారతంలో అభివృద్ధి అవకాశాలపైనే నీతి అయోగ్ దృష్టి సారించడంతో సాగరమాల లాంటి దీర్ఘకాలిక, భారీ ప్రాజెక్టులతో పాటు కోస్టల్ ఎకనామిక్ జోన్ పట్టాలెక్కుతోంది. తూర్పు తీరంలో చైనాలోని షాన్ జెన్, గోంఝా తరహాలో జెయింట్ గ్రోత్ ఇండికేటర్స్ కనిపించడం ఖాయంగా కనిపిస్తోంది. తీరప్రాంతంలో పరిశ్రమలు, మేనిఫాక్చరింగ్ యూనిట్లు ఎక్స్ పోర్ట్ బేస్డ్ క్లస్టర్స్‌ని కలుపుతూ ఏర్పడే స్పెషల్ డైనమిక్ జోన్ కోస్టల్ ఎకనామిక్ జోన్ అనటంలో సందేహం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఎందరో నిరుద్యోగులకు ఉపాధి కల్పించేందుకు తీరప్రాంతం నుంచి అనేక అవకాశాలు లభిస్తుంటే మరోవైపు సముద్ర తీరంలో జరుగుతున్న ప్రకృతి విలయాలూ బెంబేలెత్తిస్తున్నాయి. హుద్‌హుద్ తుఫానుతో సుందర నగరంగా పేరున్న విశాఖపట్నం కకలా వికలమైపోయింది. అయితే నగర ప్రజలు, ప్రభుత్వం చేసిన ప్రయత్నాలతో నిలదొక్కుకుంది. అలాగే తిత్లి తుఫాను దెబ్బ శ్రీకాకుళం జిల్లా సాగర తీర గ్రామాలను నష్టాలలో ముంచెత్తితే, పెథాయి తుఫానుతో కోస్తా తీరం అతలాకుతలమైంది. దీంతో దేశంలో ఎక్కువ సాగర తీరం ఉన్న రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ ఒకటిగా ఉన్నప్పటికి ముంచుకొస్తున్న తుఫానుల ప్రభావానికి లోనవుతున్న సామాన్య జనం ఆందోళన అంతా ఇంతా కాదు. ఉపాధినిస్తున్న సాగరతీరం వరమైతే... ఊపిరి తీస్తున్న తుఫాన్లన్నీ శాపాలవుతున్నాయని చెప్పాలి.

దుత్కళ్ మైదానం దక్షిణ కొన నుంచి పులికాట్ సరస్సు వరకూ ఆంధ్రా / కోస్తా తీర మైదానం వ్యాపించి ఉంది. ఈ మైదానం ద్వారా గోదావరి, కృష్ణా, పెన్నా నదులు ప్రవహిస్తూ డెల్టాలను ఏర్పరి చాయి. ఈ నదుల మధ్య పశ్చిమ గోదావరి జిల్లాలో కొల్లేరు సరస్సు ఏర్పడింది. ఈ సరస్సులోకి కృష్ణా, పశ్చిమ గోదావరి జిల్లాల నుంచి ఉప్పుటేరు, బుడమేరు, రామిలేరు, తమ్మిలేరు నదులు చేరుతున్నాయి. కోస్తా, కోరమండల్ మైదాన సరిహద్దుల్లో పులికాట్ లాగూన్ విస్తరించి ఉంది. ఇందులో శ్రీహరికోట దీవి ఉంది. పులికాట్ లాగూన్ ఎక్కువగా నెల్లూరు జిల్లాలో విస్తరించి ఉంది. ఇన్నాళ్లూ సుదీర్ఘ తీరం ఉన్నా వాడుకోవాల్సిన కోణంలో మనం వాడుకున్న దాఖలాలు లేవు. మన బలాన్ని గాలికొదిలేసినట్టైంది పరిస్థితి. ఇప్పుడు అలా కాదు. అవకాశాల అన్వేషణలో ఉన్న ఏపీ తీరాన్ని రవాణాని ఓ వనరుగా గుర్తించింది. వర్కవుట్ చేస్తోంది.

నీటమునిగిన సంపద

ప్రపంచవ్యాప్తంగా 30 లక్షలకిపైగా సంపద నిక్షిప్తమైన నౌకలు నీటమునిగాయని యునెస్కో ఇప్పటికే తేల్చింది. మన మూలాలు స్పష్టంగా కనుక్కొనేందుకు.. వారసత్వ జాడ లు పట్టిచూపేందుకు రంగంలోకి దిగిన నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫీ బృందం కూడా ఇదే చెబుతోంది. ఏపీలో 12 షిప్పులు మునిగా యని ఇవన్నీ ఇప్పటికీ సాగర గర్భంలో అలాగే చెక్కుచెదర కుండా ఉన్నాయని ఆధారాలతో సహా తేల్చింది. ఎన్ఐవో రిపోర్ట్ ప్రకారం నెల్లూ రు జిల్లా క్రిష్ణపట్నం, ఇపుడు కాకినాడగా పిలుస్తున్న కొరింగా, మచిలీపట్నం అయిపోయి న ముసలీపట్నం, నర్సపూర్, విశాఖపట్నం, భీమిలి పట్నం, కళింగపట్నం, సోంపేటల్లో ఈ పన్నెండు నౌకలూ వివిధ సందర్భాల్లో మునిగా య్. మరీ ముఖ్యంగా డార్ట్ మౌత్ అనే ఓ బ్రిటిష్ ఓడలో అపార సంపద మోసుకెళ్తూ మచిలీ పట్నంలో 1719లో మునిగిపోయిందట. ఇందులో ఎంత బంగారం, సంపద ఉన్నాయ న్నది లెక్కకందని విషయం అంటున్నారు. అడుగు ముందుకు పడుతున్నకొద్దీ ఇలాంటి విషయాలు చాలానే బైటపడతాయ్. ఇపుడు కావాల్సిందల్లాలోతైన పరిశోధన అంటోంది ఎన్ఐవో !

విశాఖ పోర్టు

కొత్త అవకాశాలకి తలుపులు తెరవడమే కాదు ఉన్న సదుపాయాల్ని వాడుకో వాలనేది ఐడియా. అందులో ఓ అడుగే ఇప్పుడు విశాఖ నుంచి సరుకు రవాణా. ఎంపీఎస్ ఎస్ ఎల్ విశాఖ పట్నం మధ్య తరహా సామర్థ్యం ఉన్న నౌక. ఒకసారికి 1600 కంటైనర్లు మోసుకొని పోగలదు.

ఇతరదేశాలకీ ఆధారంగా

మన విశాఖ పోర్టు మనకి ఆదారం అవ్వడమే కాదు ఇవు డు పొరుగు దేశాలు కూడా ఆధారపడే స్థాయికి చేరింది. మొన్న వరకూ మనమే సింగ పూర్ లాంటి దేశాలపై ఆధార పడ్డాం! అలాంటిదిప్పుడు మన పోర్టు ఇతర దేశాలకి దారి చూపించడం అంటే అషామాషీ వ్యవహారం కాదం డోయ్ !

విశాఖ ఇపుడు నేపాల్‌కి సెకండ్ ఫోర్ట్ ఆప్ కాల్ అవుతోంది. అంటే దిగుమతుల కోసం నేపాల్ ఆధారపడుతున్న రెండో ఓడరేవు విశాఖ అనమాట. మొన్నటి వరకూ నేపాల్ కోల్ కతా పోర్ట్ మీద ఆదారపడేది. అయితే అక్కడ ఉన్న పరిమితులతో దిగుమతులు ఆలస్యం అవుతున్నాయ్. ఏం చేయాలో ఆలోచనలో పడుతున్న సమయంలో విశాఖ ఆశాదీపంలా కనిపించింది. ఇప్పటికే కేంద్రంతో నేపాల్ ఒప్పందం కూడా చేసుకుంది. ఇవుడు ఆ ఒప్పందం అమల్లోకి వస్తోంది. ఇక నేపాల్ సరుకంతా మన విశాఖలోనే దిగుమతి అవుతుంది. పోర్టులో లావాదేవీలు పెర గడంతోపాటు తీరంలో విశాఖ ఇంపార్టెన్స్ స్టెబిలైజ్ కావడానికి కూడా ఇలాంటివి ఉపయోగపడతాయ్.

విశాఖ టు డైరెక్ట్ దుబాయి

బెజవాడ నుంచి ఇంటర్నేషనల్ ఫ్లైట్స్ మొదలవుతున్నట్టే విశాఖ నుంచి అంతర్జాతీయ కంటైనర్లు వచ్చేశాయ్. ఇన్నాళ్లూ అంటే విదేశీ కంటైనెర్లు మన తీరంలోకి వచ్చి లంగరేసి.. అన్ లోడ్ చేసి పోయేవి. లోడింగ్ కూడా అంతే. ఇప్పుడు ట్రెండ్ మారింది. విశాఖ నుంచి దుబాయ్ కి డైరెక్ట్ కంటైనర్ లోడింగ్ మొదలైంది. ఎంపీఎస్ ఎస్ ఎల్ విశాఖ పట్నం కొత్త చరిత్ర సృష్టించిన విషయం విదితమే. ప్రతి శనివారం ఇక దుబాయ్ రేవుకి విశాఖ నుంచి ఈ సర్వీసు నడుస్తుందని చెబుతున్నారు.

లాజిస్టిక్ హబ్‌గా విశాఖ

భవిష్యత్‌లో లాజిస్టిక్ హబ్ గా విశాఖను ట్యూన్ చేసేందుకు మంచి అవకాశాలన్నాయని ఓ సర్వే తేల్చింది. ప్రస్తుతం ఉన్న పోర్టులు, రైల్వే, రోడ్లు ద్వారా సరుకు రవాణా పెంచేందుకు కంటైనర్ల కెపాసిటీని పెంచితే బిజినెస్ రాకెట్ లా దూసుకుపోవడం ఖాయం. పోర్టులో రవాణా అయ్యే సరుకుల ఎగుమతులు, దిగుమతులను అన్ని ప్రాంతాలకు చేరే విధంగా కంటైనర్ సర్వీసులు పెంచాలన్న ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి.



మత్స్యకారులకు ప్రత్యామ్నాయ ఉపాధి సీవీడ్

చేపల వేటకు సముద్రంలోకి పోయి ఆపదల పాలవ్వకుండా మత్స్యకారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సీవీడ్స్ సాగు ఆరంభించారు. దీని ద్వారా 4 మత్స్యకార యువతకు, మహిళలకు ఉపాధి లభిస్తోంది.





కోతకు గురవుతున్న కోస్తా తీరం

తుపానులు, ప్రకృతి వైపరీత్యాల వల్ల దేశం లోని కోస్తా తీరంలో 33 శాతం భూభాగం కోతకు గురవుతోంది. అదే సమయంలో 29 శాతం మేర సముద్ర తీరం, నదులు సముద్రంలో కలిసే ప్రాంతంలో ఇసుక మేటలు వేస్తున్నాయి. సముద్ర తీరం వెంట ఎడాపెడా సాగుతున్న అక్రమ నిర్మా ణాల వల్ల కూడా కోస్తా తీరం వెంట భూభాగం కోతలకు గురవుతోందని. గత 26 సంవత్సరా లుగా కోస్తా తీరంపై సర్వే నిర్వహించిన నేషనల్ సెంటర్ ఫర్ కోస్టర్ రీసెర్చిలో వెల్లడైంది. భారత్‌కు ఉన్న 7517 కి.మీ కోస్తా తీరంలో 6031 కి.మీ మేర సర్వే నిర్వహిస్తే. 33 శాతం మేర కోస్తా తీరం వెంట కోతకు గురైందని సర్వేలో స్పష్టమైంది.

ప్రస్తుతం అరకొరగా ఉన్న కంటైనర్ సర్వీసుతో అనుకున్నంత ఆదాయం రావడం లేదు. ఇందులో లోటు పాట్ల ను సరిచేస్తే వ్యాపార లావాదేవీలు మూడింతలు పెరుగుతాయన్న అంచనాలున్నాయి. అతి తక్కువ సమయంలో లాజిస్టిక్ హబ్‌గా ఎదిగేందుకు అన్ని రకాల అవకాశాలు, అర్హత లు విశాఖకు మాత్రమే ఉన్నాయి. ఇదే జరిగితే ట్రాన్స్ పోర్టు విప్లవాత్మకమైన మార్పులకు నాంది పలికినట్టే. రాష్ట్రానికి ఆదాయం తెచ్చి పెట్టే కంటైనర్ విస్తృతమైతే ఖజానాకు కాసుల గల గలే.!

బందరు పోర్టు చరిత్ర ఇది

క్రీస్తుశకం ఒకటో శతాబ్దంలోనే బందరు పోర్టు రికార్డులకెక్కిన ఘనత ఉందని చరిత్ర చెబుతోంది. ఆంధ్రను పాలించిన శాతావాహనుల హయాంలోనే ఇక్కడ నుంచి గంధకం, కర్పూరం, ఇనుప ఖనిజం, పొగాకు వంటివి ఎగుమతులు, దిగుమతులు జరిగాయంటే పోర్టు ప్రాముఖ్యతను అర్థం చేసుకోవచ్చు.. క్రీశ. 285 ప్రాంతంలో బందరును పాలించిన బృహత్పలాయనరాజు కాలంలో చేప కన్నుతో పోర్టుకు ఎంట్రన్స్ గేట్‌లో ఉండేదట.

గ్రీకులు, రోమన్ వ్యాపారులు ఈ ఓడరేవు నుంచి వ్యాపారాలు చేసినట్టు గ్రీకు చరిత్ర కారులు కడా ప్రస్తావిం చారు. 16వ శతాబ్ధంలోనే అతి పెద్ద నౌకల పోర్టులో లంగరేశాయంటే పోర్టు చరిత్ర ఏపాటిదో చెప్ప క్కర్లేదు. డచ్ , ప్రెంచ్ పాలనలో ఇక్కడ అభివృద్ధి ఎలా ఉండందంటే విజయవాడలో జనాభా రెండు వేలు అయితే బందర్‌లో 40వేలు జనాభా ఉండేది ఒకప్పుడు. 1940ల్లో అయితే బ్రిటీష్ వాళ్లు సౌత్ ఇండియాలోనే బందరు పోర్టును సైనిక స్థావరంగా మార్చు కున్న చరిత్ర ఉంది. ఇంత వెలుగు వెలిగిన బందరును 1864లో వచ్చిన పెను ఉప్పెన తలరాతను మార్చేసింది. బ్రిటిషోళ్లు తన స్థావరాలను చెన్నైకి షిఫ్ట్ చేయడంతో బ్యాడ్ టైమ్ స్టార్ట్ అయింది. బందరు శివారులోని గిల కలదిన్నె ప్రాంతంలో ఉన్న ఈ పోర్టు ప్రస్తుతం యాంకరే జీ పోర్టుగా మిగిలింది. చివరకు మళ్లీ బందరు పోర్టు గతేడాది భూముల నోటిఫికేషన్ తో ఫ్యాష్ బ్యాక్ ను రీకాల్ చేసింది. త్వరలోనే దీని నిర్మాణానికి శ్రీకారం చుట్టబోతోంది ఏపి ప్రభుత్వం.

వ్యూహాత్మకంగా

బందరు పోర్టు వ్యూహాత్మకంగా కూడా చాలా కీలకం. తీరంలో ఇప్పటికే పోర్టులు ఉన్నా ఇటు రాజధాని అమరావతికి అయినా అటు తెలంగాణ కైనా బందరుపోర్టే చాలా దగ్గర. అందుకే మిగతా పోర్టులతో దీన్ని పోల్చలేం. పోర్టు ఎంత త్వరగా అందుబాటులోకి వస్తే అంత వేగంగా కార్యకలాపాలు జోరందుకోబోతున్నాయ్. ఏపీ అభివృద్ధిపై బందరు పోర్టు ముద్ర వేయబోతోందని సరుకు రవాణాతోపాటు ప్రోసెసింగ్ ఇండస్ట్రీ డెవెలప్ మెంట్ కి కూడా ఇదే ముందుముందు ఆధారం అంటున్నారు. బందరు చుట్టుపక్కల 425 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో డెవలప్ మెంట్ అథారిటీని ఇప్పటికే ప్రకటించిన ప్రభుత్వం బందరు చుట్టుపక్కల ప్రాంతాన్ని ఇండస్ట్రియల్ హబ్ గా మార్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. పోర్టుతో సహా మొత్తం 10 వేల ఎకరాల భూ సమీకరణ చేసి బందరు చుట్టుపక్కల పెట్టుబడుల కేరిడార్ ఏర్పాటు చేసే ఆలోచనలు కూడా క్రమంగా పట్టాలెక్కుతున్నాయ్. ఆ యాక్టివిటీ మొదలైతే పోర్టు ప్రాంతం ఏపీ లాజిస్టిక్ హబ్ గా నిలుస్తుందనిపిస్తోంది.

నగరాలకు పెను ప్రమాదం



తీరపాంత నగరాలకు ప్రకృతి విపత్తుల నుంచి పెను ప్రమాదం పొంచి ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దేశంలో పశ్చిమతీరంతో పోల్చితే తూర్పు తీరంలో తుఫాన్లు, భూకంపాలు, సునామీల తీవ్రత ఎక్కు వన్నారు. విశాఖపట్నం,కాకినాడల్లోతీర ప్రాం తం కోత ఎక్కువని, దీని నియంత్రణకు జియోట్యూబ్, జియోగ్రిడ్ వంటి ఆధు నాతన వ్యవస్థల్ని సరైన విధానంలో వినియోగించాలన్నారు. ఆసియా, పశ్చిమదేశాల్లో ఎక్కువగా నిధులు కేటాయిస్తున్నారన్నారు.

– సివిల్ ఇంజనీర్ ఆచార్య ఎ. శ్రీరామారావు, జాతీయ అధ్యక్షుడు, జియోటెక్నికల్ సొసైటీ

అపార అవకాశాలున్నాయి

ఆంధ్రప్రదేశ్‌లో సీవీడ్ సాగుకు అపార అవకాశాలున్నాయి. ఎందుకంటే ఈ రాష్ట్రానికి మొత్తం 973.7 కిలోమీటర్ల సుదీర్ఘ తీర ప్రాంతం ఉంది. ఎక్కడికక్కడ సీవీడ్స్ సాగుచేయడం ద్వారా మత్స్యకార, తీర ప్రాంత గ్రామాల నుంచి యువత వలసబాట పట్ట కుండా చూడొచ్చు. అంతేకాకుండా సముద్రంలో చేపల వేటకు వెళ్లి, అక్కడ ప్రమాదవశాత్తూ చనిపోయే పరిస్థితులకు గురికాకుం డా ఈ సాగుపై అవగాహన పెంచుకోవాలి. ఇది ప్రత్యామ్నాయ ఉపాది మార్గం. చేపల వేటకైతే రకరకాల ఆంక్షలుంటాయి. ఇది వంద శాతం పర్యావరణ హితమైనది. సీవీడ్స్ పెంపకానికి ఆంక్షలూ లేకపోవటం కలసి వచ్చే అంశంగా చెప్పాలి.

తుఫాన్లు మరణశాసనాలు

అభివృద్ధిలో కాలుష్య తగ్గింపు ఓ అంతర్భాగం.మారుతున్న వాతావరణం మానవాళి మనుగడకే మరణశాసనం లిఖిస్తోం దంటూ నివేదికలు ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి. వాతావరణంలో మార్పులు స్వతహాగా వచ్చినవికావని మనిషి తన చే జేతులా కొని తెచ్చుకున్నవేనని 113 దేశాలకు చెందిన శాస్త్రవేత్తల బృందం పదేళ్ల క్రిందటే హెచ్చరించింది. ప్రపంచవ్యాప్తంగా విపరీతంగా పెరిగిన ఇంధన వాడకం 90 శాతం గ్లోబల్ వార్మింగ్‌కు ప్రధాన కారణం. భూగోళం వేడెక్కుతున్న కారణంగానే ఒక వైపు కరవు కాటకాలు, మరోవైపు వరదలు, తుఫానులు ముంచెత్తుతున్నాయి. అనేక ప్రాంతాలు జలమయం అవుతున్నాయి. వ్యవస్థ ఛిద్రమవుతుంది.

వెన్ను విరుస్తున్న ప్రకృతి విలయాలు

గత 39 ఏళ్ళలో 70 వరకు ప్రకృతి వైపరీత్యాలు ఎపివెన్ను విరిచాయి. తుఫానులు, భారీ వర్షాలు అపార నష్టం కలగజేశాయి. 1977లో అర్ధరాత్రి ఉప్పొంగినసముద్రం దివిసీమలో 10వేల మందిని పొట్టన పెట్టుకున్నది. 1990లో మరో తుపాను వెయ్యి మందిని కబళించింది. 1996లో తూర్పు గోదావరి జిల్లాలో హరికేన్ తుపాన్‌కి 1070 మంది ప్రాణాలు కోల్పోయారు. ఒక్కో ఏడాది మూడు, నాలుగు తుపానులు సంభవిస్తూ ఏపీని అతలాకుతలం చేశాయి. లైలా, జల్ వంటి తుపానులు జీవనాన్ని అస్తవ్యస్తం చేశాయి. తరువాత థానే, నీలం, పైలాన్, హెలెన్, లెహర్ వంటి తుపానులు అపార నష్టం కలిగించాయి. రాష్ట్రానికి సముద్ర తీరం ఉండటం ఎంత ప్రయోజనకరమో, తుపానుల వల్ల అంత నష్టం కలుగుతుంది. ఆర్థిక వ్యవస్థకు అంతే నష్టం సంభవిస్తుంది. కోస్తా జిల్లాలకు తుపానులు కొత్త కాకపోయినా భీకరమైన హుద్‌హుద్ తుపాను సృష్టించిన విలయానికి విశాఖ నగరం విలవిలలాడింది. సుందర నగరం తొలిసారి పెద్ద ఎత్తున బీభత్సానికి గురైంది. సమస్త వ్యవస్థలు నేల మట్టం అయ్యాయి. రవాణా, విద్యుత్, సమాచార వ్యవస్థ, నౌకా, విమానాశ్రయాలు, పారిశ్రామిక రంగం, ఐటీ, రైల్వే లైన్లు, ప్రభుత్వ కార్యాలయాలు, వేల ఎకరాల్లో పంటలు నాశనం అయ్యాయి. ప్రకృతి విపత్తులు ఆపలేము. కానీ ముందు జాగ్రత్తగా వారం రోజులు ముందుగానే వాతావరణ శాఖ చేసిన హెచ్చరికలు జారీచేయడంతో, తుపాను మార్గాన్ని గమన వేగాన్ని, తీరాన్ని తాకే ప్రాంతాన్ని ఖచ్చితంగా అంచనా వేసేందుకు ఉపగ్రహ టెక్నాలజీ సహాయంతో ఏపి సీయం చంద్రబాబు అప్రమత్తమై ముందు జాగ్రత్తలు తీసుకొని, ఆగమేఘాల మీద 5 లక్షల మందిని పునరావాస కేంద్రాలకు తరలించి పెద్ద ఎత్తున ప్రాణం నష్టం జరగకుండా చూడగలిగారు. అలాగే తిత్లి, పెథాయ్ ఇలా ఏటా విపత్తులతో ఆంధ్రప్రదేశ్ అతలాకుతలం అవుతుంది. లక్షలాది ప్రజల జీవితాలు చిన్నాభిన్న అవుతున్నాయి.

కేంద్ర సాయం అంతంతే

వేల కోట్ల ఆస్తి నష్టం జరిగినా పదేళ్ళుగా అధికారంలో ఉన్న కాంగ్రె స్ ప్రభుత్వం సాయం చేసి ఆదుకున్న దాఖలాలు లేవు. ఏపీలో పదిహేనేళ్ళుగా జరిగిన వివిధ విపత్తులకు సంబంధించి 70 వేల కోట్ల రూపాయలు సాయం కోరగా కేంద్రం ఇచ్చింది 10వేల కోట్లు కూడా లేదు. హుద్‌హుద్‌కి ప్రధాని వెయ్యకోట్లు సాయం ప్రకటించినా నేటికీ పూర్తిగా అందలేదు, తిత్లి, పెథాయిన సాయం గురించి ఎంత తక్కువ చెప్పుకుంటే అంతమంచిది.

– ఎం.వి.ఎస్.ఎస్. లక్ష్మి , హైదరాబాద్



కృష్ణపట్నం, కాకినాడ పోర్టులు

కృష్ణపట్నం నుంచి మొన్నీమధ్య బంగ్లాదేశ్‌కి ఇంటర్నేషనల్ కంటైనర్ సర్వీస్ మొదలైనా పూర్తిస్థాయి షటిల్ తరహా సర్వీసులు చేయడం ఇదే తొలిసారి. దిగువన క్రిష్ణపట్నం పైన విశాఖ నుంచి యాక్టివిటీ గేర్ మారుతోంది. తీరంలో వ్యాపార అవసరాలకిది స్టార్టింగ్ పాయింట్ లా కనిపిస్తోంది. ఇక కాకినాడ పోర్టు ఇప్పటికే అనేక అవసరాలను తీరుస్తోంది. దీనికి తోడుగా కోన గ్రామంలో జీఎమ్మార్ గ్రూప్ ఓ గ్రీన్‌ఫీల్డ్ కమర్షియల్ పోర్టును అభివృద్ధి చేయనున్నది. కాకినాడ సెజ్ అనుబంధ విభాగమైన కాకినాడ గేట్‌వే పోర్ట్ లిమిటెడ్ (కేజీపీఎల్) ఈ వాణిజ్య నౌకాశ్రయ ప్రాజెక్టును చేపట్టనున్నది. దీంతో మరిన్ని ఉపాధి అవకాశాలు ఈ ప్రాంత నిరుద్యోగ యువతకు లభించడం ఖాయంగా కనిపిస్తోంది.



మజ్ను బ్రాండ్‌కి మచ్చ రాదు

– అఖిల్ అక్కినేని



అఖిల్ అక్కినేని నటించిన మూడో చిత్రం 'మిస్టర్ మజ్ను' రేపు ప్రేక్షకుల ముందుకు రానుంది. 'తొలి ప్రేమ' ఫేమ్ వెంకీ అట్లూరి దర్శకత్వంలో సీనియర్ ప్రొడ్యూసర్ బి.వి.ఎస్.ఎన్.ప్రసాద్ నిర్మించారు. అఖిల్‌తో నిధి అగర్వాల్ అఖిల్‌తో జత కట్టిన ఈ చిత్రానికి తమన్ సంగీతం సమకూర్చారు. ఈ చిత్రం విడుదలను పురస్కరించుకొని అఖిల్ మీడియాతో ముచ్చటించారు. అక్కినేని వారసుడిని కావడం వల్ల నాపై ఏర్పడిన అంచనాలే నా పాలిట శాపాలుగా మారాయని పేర్కొన్న అఖిల్.. ఈ చిత్రం గురించి మరిన్ని విషయాలు వెల్లడించారు

ఇప్పుడే కాదు అప్పుడే చెప్పాడు

నేను నా తొలి చిత్రం 'అఖిల్' సినిమా ఒప్పుకోవడానికి ముందే వెంకీ అట్లూరి ఈ కథ చెప్పాడు. కానీ అప్పుడు ఊగిసలాడాను. వెంకీ తీసిన 'తొలిప్రేమ' చూశాక అతనిపై నమ్మకం కలిగింది.

సవ్యసాచి చూడగానే ఫిక్స్ అయ్యాం

చందు మొండేటి దర్శకత్వంలో అన్నయ్య నటించిన 'సవ్యసాచి' షూటింగ్ జరుగుతున్నప్పుడే రషెస్ చూసి నిధి అగర్వాల్‌ని సెలెక్ట్ చేశాం. తాను చాలా బాగా చేసింది. తాను కన్నడ అమ్మాయి కావడం మాకు మరింత ప్లస్ అయ్యింది. ఆమెను తెలుగమ్మాయిలా చూపించడానికి మేము మరీ ఎక్కువ కష్టపడాల్సిన అవసరం లేకపోయింది.

తమన్ గురించి మళ్లీ మాట్లాడుకుంటారు

వెంకీకి తమన్‌కి మధ్య మంచి అవగాహన ఉంది. తొలిప్రేమలో దాన్ని మనం చూడొచ్చు. 'మిస్టర్ మజ్ను'కి అది మరింత వర్క్ అవుట్ అయ్యింది. మంచి ట్యూన్స్ ఇవ్వడం మాత్రమే కాదు.. బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా అదరగొట్టాడు. సినిమా రిలీజ్ అయ్యాక అందరూ మాట్లాడుకొనే అంశాల్లో తమన్ మ్యూజిక్ కూడా ఉంటుంది.

క్రియేటివ్ డిఫరెన్సెస్ అనేవి కట్టుకథలు

'మిస్టర్ మజ్ను' సినిమా స్టార్ట్ అయ్యేటప్పటికి.. వెంకీ జస్ట్ నాకు బాగా తెలుసు. అయితే ఈ సినిమా పూర్తి అయ్యేసరికి తను నాకు బెస్ట్ ఫ్రెండ్ అయిపోయాడు. షూటింగ్ మధ్యలో మా మధ్య కొన్నిసార్లు ఆర్గ్యుమెంట్స్ జరిగిన మాట నిజం. కానీ వాటిని క్రియేటివ్ డిఫరెన్సెస్ అనడం కరెక్ట్ కాదు.

ఆ సినిమాలకు తీసిపోదు

'మజ్ను' పేరుతో తాత, నాన్న ఇద్దరూ సినిమాలు చేశారు. రెండూ హిట్టయ్యాయి. ఇది కూడా హిట్ అవుతుందని గట్టిగా చెప్పగలను. కొంచెం మోడరన్‌గా ఉండాలని 'మిస్టర్' అని తగిలించాము. కథ కూడా అంతే.. పాత కథే.. కొత్తగా చూపించాం.

ప్రసాద్‌గారు మోస్ట్ ఫ్రెండ్లీ ప్రొడ్యూసర్

మా ప్రొడ్యూసర్ ప్రసాద్‌గారు (బి.వి.యస్.ఎన్.ప్రసాద్) వయసులో మా అందరి కంటే చాలా పెద్ద అయినప్పటికీ.. అందరితో బాగా కలిసిపోతారు. ఎంతో ఫ్రెండ్లీగా ఉంటారు. ఆయన ఎక్కడుంటే అక్కడ సంతోషం వెల్లివిరుస్తూ ఉంటుంది. ఆయన నిర్మించిన అత్తారింటికి దారేది నా పేవరెట్ మూవీస్‌లో ఒకటి. ఆయన మా తాతగారితోనూ సినిమా తీశారని తెలిసి సర్‌ప్రైజ్ అయ్యాను. తొలిప్రేమ తర్వాత వెంకీ అట్లూరితో ప్రసాద్‌గారు తీసిన మిస్టర్ మజ్ను.. తొలిప్రేమ కంటే పెద్ద హిట్ అవుతుందని కచ్చితంగా చెప్పగలను.

రెండు కమిటయ్యాను


మిస్టర్ మజ్ను తర్వాత నేను రెండు సినిమాలకు కమిట్ అయ్యాను. అందులో ఒకటి ఫిబ్రవరిలో మొదలవుతుంది. ఆ వివరాలు త్వరలో వెల్లడిస్తాను. మల్టీస్టారర్స్ చేయడానికి నేను రెడీనే. కాకపోతే మంచి స్టోరీ కుదరాలి.

ఇద్దరూ ఇద్దరే

ఎన్టీఆర్, రామ్‌చరణ్ ఇద్దరితో నాకు మంచి స్నేహముంది. వాళ్లిద్దరూ మిస్టర్ మజ్ను మంచి హిట్ అవ్వాలని నాకంటే ఎక్కువ కోరుకుంటున్నారు. నేను భవిష్యత్‌లో చాలా పెద్ద స్టార్ అవుతానని చెప్పడం ఎన్టీఆర్ పెద్ద మనసుకి తార్కాణం!!



బయోపిక్ అంటే భయపడుతున్నాడు



జీరో తరువాత షారుక్ ఖాన్ తను చేసే సినిమాల విషయంలో మరిన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాడు. ఈ చిత్రం తర్వాత వ్యోమగామి బయోపిక్‌కి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన షారుక్ ఇప్పుడు మనసు మార్చుకున్నాడు. రాకేష్‌శర్మ బయోపిక్ షారుక్ చేయడం లేదని, షారుక్ సొంత సంస్థ రెడ్ చిల్లీస్ ఓ ప్రకటన జారీ చేసింది.

అయితే ఈ ప్రకటన వెలువడిన వెంటనే.. ఫరాన్ అక్తర్ దర్శకత్వంలో షారుక్ డాన్-3 చేయనున్నాటంటూ వార్తలు వెలువడ్డాయి. అయితే ఈ వార్త కూడా వట్టి పుకారు మాత్రమేనని షారుక్‌ఖాన్ తరపున మరో ప్రకటన వెలువడింది. మరి షారుక్ చేసే తదుపరి చిత్రం ఏమిటన్నది తెలియాలంటే కొద్ది రోజులు వేచి చూడాల్సిందే!!

కింగ్ మేకర్ కానున్నాడా?



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్.రాజశేఖర్‌రెడ్డితో కింగ్ నాగార్జున అక్కినేనికి గల అనుబంధం అందరికీ తెలిసిందే. వైయస్ మరణానంతరం ఆయన తనయుడు జగన్‌తోనూ నాగ్‌కి అంతే అనుబంధం ఉంది. అంతేకాదు.. రాజకీయాల పట్ల నాగార్జునకు ప్రత్యేకమైన ఆసక్తి ఉందని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. ఈ నేపథ్యంలో రానున్న ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున నాగార్జున పోటీ చేసే అవకాశముందనే ప్రచారం ఒక్కసారిగా ఉధృతమైంది. నాగార్జున కూడా ఇందుకోసమే సినిమాలు చేయకుండా ఉన్నారా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. ప్రస్తుతం తన కుమారుల కెరీర్స్ చక్కదిద్దే పనిలో తలమునకలై ఉన్న కింగ్ నాగార్జున మరి నిజంగానే రాజకీయ రంగ ప్రవేశం చేసి, కింగ్ మేకర్ అవుతారా అన్నది వేచి చూడాలి!!

కడప దాటి గడప గడపకు



నీళ్ళుంటే కరెంటు వుండదు.. కరెంటు వుంటే నీళ్ళుండవు..రెండూ వుండి పంట చేతికొస్తే సరైన ధర వుండదు. అందరూ రైతే రాజంటారు. సరైన కూడు గూడు గుడ్డ నీడ లేని ఈ రాచరికం మాకొద్దయ.. మమ్మల్ని రాజులుగా కాదు కనీసం రైతులుగా బ్రతకనివ్వండి చాలు.. అని ప్రతి రైతు గొంతెత్తి అరుస్తున్న సమయం అది.. ఎవరైనా ఆదుకుంటారా అని రైతన్న ఎదురుచూసిన సమయంలో ఒక గొంతుక వినిపించింది.."నేను విన్నాను నేను వున్నాను.. అంటూ ఓ పిలువు పేద ప్రజలవైపు నిలుచుంది.. నాయకుడిగా మనకు ఏం కావాలో తెలుసుకున్నాము కాని జనానికి ఏం కావాలో తెలుసుకొలేకపోయాము అంటూ అదిష్టానాన్ని సైతం లెక్కచేయక పేద ప్రజల కష్టాల్ని వినటానికి కడప గడప దాటి ప్రజాయాత్రని పాదయాత్రగా ప్రారంభించిన జననేతగా, మహనేతగా పేద ప్రజల గుండె చప్పుడుగా ఎప్పటికి పదిలమైన చోటు సుస్థిరపరుచుకున్న మహనాయకుడు దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్. రాజశేఖర్ రెడ్డి పాదయాత్రలో ముఖ్య ఘట్టాలన్ని తీసుకుని రూపోందించిన చిత్రం యాత్ర.

వై ఎస్ ఆర్ రాజకీయ జీవితంలో పాదయాత్ర కీలక ఘట్టం. ఆ సమయంలో జరిగిన ముఖ్య సంఘటనల సమాహారమే యాత్ర. మలయాళ సూపర్‌స్టార్ మమ్ముట్టి వై ఎస్ ఆర్ పాత్రలో జీవిస్తున్నారు. మహి వి రాఘవ్ నిర్మాతగా.. భలే మంచి రోజు, ఆనందో బ్రహ్మ వంటి సూపర్ హిట్ చిత్రాలతో మంచి పేరు సంపాదించుకున్న 70 ఎం ఎం ఎంటర్‌టైన్‌మెంట్స్ అత్యంత భారీ వ్యయంతో, ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. ఈ చిత్రానికి శివ మేక సమర్పకుడు. ఆంధ్ర ప్రదేశ్ ఎన్నికులు సమీపిస్తున్న నేపథ్యంలో ఫిబ్రవరి 8న యాత్ర చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. తెలుగుతో పాటు తమిళం, మళయాలంలో కూడా యాత్ర చిత్రాన్ని ఫిబ్రవరి 8న రిలీజ్ చేస్తున్నారు. తెలుగు పార్ట్ సెన్సారు కార్యక్రమాలు పూర్తిచేసుకుంది. క్లీన్ యు సర్టిఫికెట్ లభించింది!!

ఇస్మార్ట్ శంకర్ ఇస్టార్ట్ అయ్యింది



ఎనర్జిటిక్ హీరో రామ్ పోతినేని-డాషింగ్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ కలయికలో వస్తున్న తొలి చిత్రం బుధవారం రోజు అధికారికంగా ప్రారంభమయ్యింది.. 'ఇస్మార్ట్ శంకర్' అనే టైటిల్ తో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రానికి హీరోయిన్ చార్మీ కౌర్ క్లాప్ కొట్టగా, చిత్ర తొలి షాట్ ని హీరోపై తెరకెక్కించారు. స్రవంతి రవికిశోర్ కెమెరా స్విచాన్ చేశారు. ఈ సినిమాలో రామ్ సరికొత్త లుక్‌లో కనిపించనుండగా, నేటి నుంచి రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది. యాక్షన్ ఎంటర్ టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ సినిమాకి మణిశర్మ సంగీతం సమకూరుస్తుండగా, రాజ్ తోట సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. ఈ సినిమాలో పునీత్ ఇస్సార్, సత్య దేవ్, మిలింద్ గునాజి, ఆశిష్ విద్యార్థి మరియు గెటప్ శ్రీను ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. పూరీ జగన్నాథ్ టూరింగ్ టాకీస్, పూరీ కనెక్ట్స్ పతాకాలపై పూరీ జగన్నాథ్ , ఛార్మి సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాని మేలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు!!

ఎఫ్-2 చేస్తున్న రచ్చలో
నాకూ పిసరంత భాగముండడం గర్వంగా ఉంది

–రచ్చ రవి



వెంకీ-వరుణ్ తేజ్-తమన్నా-మెహెరీన్ హీరోహీరోయిన్స్‌గా అనిల్ రావిపూడి దర్శకత్వంలో దిల్ రాజు నిర్మించిన 'ఎఫ్-2' వసూళ్ల వర్షం కురిపిస్తోంది. ఇప్పటికే 50 కోట్ల క్లబ్బులో చేరిన ఈ చిత్రం 100 కోట్ల క్లబ్బులో స్థానం కోసం పరుగులు తీస్తోంది. ఇంత పెద్ద హిట్‌లో తనకు కూడా రవ్వంత భాగం దక్కడం సంతోషంగానూ, గర్వంగానూ ఉందంటున్నాడు రచ్చ రవి.

విక్టరీ వెంకటేష్, మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్‌లతో కలిసి నటించే అవకాశాన్నిచ్చిన దర్శకుడు అనిల్ రావిపూడి, నిర్మాత దిల్ రాజు, శిరీష్, లక్ష్మణ్‌లకు ఎప్పటికీ రుణపడి ఉంటానని రవి చెబుతున్నాడు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో ఇంతకుముందు 'రాజా ది గ్రేట్'లోనూ నటించానని, దిల్ రాజు గారి బ్యానర్ లో 'ఎం.సి.ఏ' కూడా చేశానని, ఆ రెండూ కూడా హిట్లేనని రవి తెలిపాడు.

'జబర్దస్త్' ప్రోగ్రామ్ తో 'రచ్చ రవి'గా మారిన వరంగల్‌కు చెందిన 'రవికుమార్ దొడ్డిపాటి' గత పదిహేనేళ్లుగా పరిశ్రమలో పడరాని పాట్లన్నీ పడి.. మెల్లగా తనకంటూ ఒక ప్రత్యేకమైన పేరు సంపాదించుకొని.. ఇప్పటికి సుమారుగా 50 సినిమాల్లో నటించాడు.

తేజ '1000 అబద్ధాలు' రవి పరిచయ చిత్రం. 'ఖైదీ నంబర్ 150, శతమానం భవతి, నేనే రాజు నేనే మంత్రి' వంటి సూపర్ హిట్ చిత్రాల్లో నటించే అవకాశం లభించడం తన అదృష్టం అని చెప్పే రవి.. పూర్వాశ్రమంలో రేడియో జాకీ కావడం గమనార్హం. అది కూడా.. రవి ఆర్జేగా పని చేసింది దుబాయిలో కావడం మరింత విశేషం. 'నవ్వుల నల్లబాలు'గా ఇప్పటికీ రవి అక్కడి వారికి సుపరిచితుడే.

తాను ఎక్కడుంటే అక్కడ తనదైన మాటల చమత్కారంతో కడుపుబ్బ నవ్వించే రవికి సరైన క్యారక్టర్ పడితే ఏ రేంజ్‌లో రచ్చ చేస్తాడో చెప్పాల్సిన పని లేదు.

ప్రస్తుతం రవి.. పోసాని దర్శకత్వంలో ఒక సినిమా, శివాజీ రాజా తనయుడు హీరోగా పరిచయమవుతున్న 'ఏదైనా జరగొచ్చు'తోపాటు.. రెజీనా హీరోయిన్‌గా నటిస్తున్న ఇంకా పేరు పెట్టని సినిమాలోనూ నటిస్తున్నాడు!!

తొలి తొలిగా గిలిగిలిగా



ప్రేమకథలు ఎన్నిసార్లు చెప్పినా బోర్ కొట్టదు. ట్రెండ్‌కు తగ్గట్టుగా అప్డేట్ అవుతూ దర్శకులు కూడా ఈ కథలను నవతరానికి నచ్చేలా రాస్తున్నారు.. తీస్తున్నారు. అలా న్యూ ఏజ్ లవ్ స్టోరీగా తెరకెక్కుతోన్న చిత్రం 'నీ కోసం'. రెండు జంటల మధ్య ప్రేమకథను ఈ తరానికి నచ్చేలా తెరకెక్కుతోన్న సినిమా ఇది. ఎంటర్టైన్మెంట్ తగ్గకుండానే ప్రేమకథలో ఓ కొత్త కోణాన్ని ఆవిష్కరించబోతోన్న ఈ చిత్ర టీజర్‌కు అద్భుతమైన స్పందన వచ్చింది. ఇక తాజాగా నీకోసం చిత్రంలోని తొలి పాటను ప్రముఖ దర్శక నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ చేతుల మీదుగా విడుదల చేశారు. 'తొలితొలిగా' అంటూ సాగే ఈ పాట విన్న వెంటనే భరద్వాజ చాలా బావుందని మెచ్చుకున్నారు. సినిమా మంచి విజయం సాధించాలని ఆకాక్షించారు!!

గాయాన్ని లెక్క చేయని హన్సిక

హీరోయిన్ హన్సిక తన 50 వ చిత్రం మహ షూటింగ్‌లో గాయపడింది. ఈ సినిమా షూటింగ్ లో భాగంగా యాక్షన్ సన్నివేశాలను తెరకెక్కిస్తున్న సందర్భంలో హన్సిక స్లిప్ అయ్యి జారీ పడింది. దాంతో ఆమె చెయ్యికి గాయం అయ్యిందని సమాచారం. అయితే గాయం తరువాత కూడా హన్సిక షూటింగ్‌ను కొనసాగించి యూనిట్ మెంబర్స్ ప్రశంసలు పొందడం గమనార్హం. జమీల్ అనే కొత్త దర్శకుడు తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి గిబ్రాన్ సంగీతం అందిస్తున్నారు. తెలుగులోనూ ఈ చిత్రానికి టైటిల్ ఖరారు చేయాల్సి ఉంది!!





హేమమాలిని లైవ్ పెర్ఫార్మెన్స్‌కు సుష్మా స్వరాజ్ ఫిదా

వారణాసి : వారణాసిలో మంగళవారం ప్రారంభమైన ప్రవాస భారతీయ దివస్ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నేత, ప్రము ఖ బాలీవుడ్ నటి హేమమాలినిచేసిన నృత్యానికి కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్ ఫిదా అయ్యారు. 'మా గంగా' థీమ్‌పై హేమమాలిని నృత్యం చేయగా, 90 నిమిషాల పాటు సాగిన కార్యక్రమాన్ని ఆసాంతం తిలకించిన సుష్మా ఆమెపై ప్రశంసల వర్షం కురిపించారు. గంగా నది చరిత్రను ఆమె తన కళ్ల ముందు ఉంచారని, నది ఎలా కలుషితం అవుతున్నదో చక్కగా చూపించారని కొనియాడారు. ఆమె లైవ్ పెర్ఫా ర్మెన్స్ చూసిన తరువాత తన కు మాటలు రావడం లేదని, ఇంత అద్భుత ప్రదర్శనను తాను తొలిసారిగా చూస్తున్నానని అన్నారు. ఊహించలేనంత అద్భుత ప్రదర్శనను ఆమె ఇచ్చారని అన్నారు. కాగా, ఈ నృత్యాన్ని అసిత్ దేశాయ్, ఆయన కుమారుడు అలాప్ దేశాయ్ కంపోజ్ చేయగా, పాటలను సురేష్ వాడేకర్, కవితా కృష్ణమూర్తి, శంకర్ మహదేవన్, మీకా సింగ్ పాడారు. నీతా లుల్లా డిజైన్ చేసిన దుస్తులతో హేమమాలిని మెరిసిపోగా, విభోరీ ఖండేల్వాల్ స్పెషల్ ఎఫోక్ట్స్ ఆహూతులను అలరించాయి.

సింధియా- చౌహాన్ భేటీ వెనుక ఆంతర్యం ఏమిటి?

- సిఎం పదవికోసం సింధియా యత్నాలు?
- 40 నిమిషాల మంతనాల రాజకీయం
- అధిష్ఠానంపై అసంతృప్తిలో జ్యోతిరాదిత్య
- చౌహాన్ మద్దతు కోరినట్టు కథనాలు
- ఎంపిలో కర్నాటకమని శౌరి హెచ్చరికలు



న్యూఢిల్లీ : కాంగ్రెస్‌పై జ్యోతిరాదిత్య సింధియా అసంతృప్తితో ఉన్నారా? మధ్య ప్రదేశ్ ముఖ్యమంత్రి పదవి దక్కలేదన్న బాధ వెంటాడుతోందా? భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత శివరాజ్ సింగ్ చౌహాన్‌తో సింధియా భేటీ ఆంతర్యం ఏమిటి? మర్యాదపూర్వకంగా కలిశామని నేతలు చెబుతున్నా రాజకీయ కారణం ఉందన్న ప్రచారం రాష్ట్రంలో జోరుగా సాగుతోంది. మధ్య ప్రదేశ్ రాజకీయాలు ఒక్కసారిగా వేడెక్కాయి. కాంగ్రెస్ యువ నేత, ఎంపీ జ్యోతిరాదిత్య సింధియా మాజీ సీఎం, భారతీయ జనతా పార్టీ నేత శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కలవడం చర్చనీయంగా మారింది. సాధారణంగా భోపాల్‌కు దూరంగా ఉండే సింధియా సోమవారం నగరానికి వచ్చారు. తన సన్నిహితులను కలిసిన తరువాత చౌహాన్ ఇంటికి వెళ్లారు. దాదాపు 40 నిమిషాల పాటు వీరిద్దరూ చర్చలు జరిపారు. తరువాత బయటకు వచ్చిన చౌహాన్, సింధియా మర్యాదపూర్వకంగానే కలిశామని చెప్పారు. అనంతరం కారు వరకు వెళ్లి సింధియాకు వీడ్కోలు పలికారు శివరాజ్ సింగ్ చౌహాన్. మధ్య ప్రదేశ్ సీఎం కమల్‌నాథ్ ప్రస్తుతం దావోస్‌లో ఉన్నారు. ఆయన రాష్ట్రంలో లేని సమయంలో సింధియా.. చౌహాన్‌ను కలవడం హాట్ టాపిక్‌గా మారింది. మర్యాదపూర్వకంగానే కలిశామని ఇద్దరు నేతలూ చెబుతున్నా రాజకీయ నేపథ్యం ఉండే ఉంటుందనే ఊహాగానాలు మొదలయ్యాయి. 15 ఏళ్ల బీజేపీ పాలనకు తెర దించి ఇటీవలే మధ్య ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో కమల్‌నాథ్, జ్యోతిరాదిత్య సింధియా కీలకంగా వ్యవహరించారు. సీఎం పదవి కోసం ఇద్దరూ పోటీ పడ్డారు. చివరికి సీనియర్ అయిన కమల్‌నాథ్ వైపే పార్టీ అధిష్ఠానం మొగ్గు చూపింది. ఇది సింధియా వర్గీయులను ఒకింత అసంతృప్తికి గురి చేసింది. కాంగ్రెస్ చీఫ్ రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడైన సింధియా అధిష్ఠానం నిర్ణయానికి కట్టుబడాలని అనుచరులకు సర్దిచెప్పుకున్నారు. తాజాగా ఆయన చౌహాన్‌తో భేటీ అవడంతో ఈ విషయం మళ్లీ తెర మీదికి వచ్చింది. కాంగ్రెస్ అధిష్ఠానంపై అసంతృప్తి కారణంగానే సింధియా.. చౌహాన్‌ను కలిశారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఇతర పార్టీలు పాలిస్తున్న రాష్ట్రాలను అస్థిరపరచాలని బీజేపీ ప్రయత్నిస్తోందని, ప్రస్తుతం కర్నాటకలో జరుగుతున్నదే త్వరలో మధ్య ప్రదేశ్‌లోనూ జరిగే అవకాశం ఉందని కోల్‌కతాలో జరిగిన యునైటెడ్ ఇండియా ర్యాలీలో కేంద్ర మాజీ మంత్రి అరుణ్ శౌరి హెచ్చరించారు. ఒక్క సీటే తేడా అయినా, మధ్య ప్రదేశ్‌లోని కాంగ్రెస్ సర్కార్ సంకీర్ణ ప్రభుత్వమే. ఎస్పీ, బీఎస్పీ సహకారంతో కమల్‌నాథ్ ప్రభుత్వం నడుస్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో సింధియా ఎర్ర జెండా చూపిస్తే, ప్రభుత్వం పడిపోవడం ఖాయం. అందుకే, సింధియా- చౌహాన్ భేటీ ఆసక్తికరంగా మారింది. అయితే, అభివృద్ధి కార్యక్రమాల్లో చౌహాన్ మద్దతు కోరేందుకే సింధియా ఆయనను కలిశారని కాంగ్రెస్ చెబుతే, వదంతులు నమ్మవద్దని కోరుతోంది.

ఇండోనేషియాలో భారీ వర్షాలు పొంగిన డ్యామ్ : 8 మంది మృతి



జకార్తా : దక్షిణ ఇండోనేషియాలో కుండపోత వర్షాలు కురిశాయి. భారీ వర్షంతో కొన్ని ప్రాంతాల్లో నీటిమట్టం తార స్థాయికి చేరింది. దక్షిణ సులవేసి, మకస్సార్ ప్రాంతంలో వర్షం ధాటికి ఓ డ్యామ్ ఉప్పొంగింది. వరద ప్రవాహానికి 8 మంది ప్రాణాలు కోల్పోగా సుమారు 2 వేల మందికి పైగా నిరాశ్రయులయ్యారు. మృతులలో ఇద్దరు చిన్నారులు ఉండగా, మరో వ్యక్తి వరదల సమయంలో కరెంట్ షాక్ తగిలి మృతి చెందాడు. నిరాశ్రయులైన బాధితులను సహాయక సిబ్బంది స్థానిక ప్రభుత్వ కార్యాలయాలు, ప్రార్థనస్థలాల్లోకి తరలించారని మకస్సార్ ప్రాంత ఉన్నతాధికారి అద్నాన్ ఇచ్సన్ తెలిపారు. వరదల్లో నలుగురు గల్లంతయ్యారని, వారి కోసం గాలింపు కొనసాగిస్తున్నామని ఆయన తెలియజేశారు. సహాయక సిబ్బంది బోట్లలో వెళ్లి ముంపు ప్రాంత ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారని చెప్పారు. ప్రధాని అభ్యర్థిగా నరేంద్ర మోడీ ఉంటే మద్దతు ఇచ్చేది లేదు.

గడ్కరీ ప్రధాని అభ్యర్థి అయితేనే మద్దతు

కమలనాథులకు తేల్చిచెప్పిన శివసేన



ముంబయి : మరికొన్ని నెలల్లో లోక్ సభ ఎన్నికలు జరగనున్న నేపథ్యం లో అధికార భారతీయ జనతా పార్టీకి మిత్ర పక్షం శివసేన షాక్ ఇచ్చింది. బీజేపీ తరఫున ప్రధాని అభ్యర్థిగా మోడీఉంటే మద్దతు ఇవ్వ బోమని తేల్చిచెప్పింది. ఒకవేళ మోడీకి బదులుగా ఆరెస్సెస్ మూలాలు ఉన్న కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని ప్రధాని అభ్యర్థిగా ప్రకటిస్తే మద్ద తు ఇస్తామని తెలిపింది. ఈ విషయమై శివసేన సీనియర్ నేత సంజయ్ రౌత్ మీడియాతో మాట్లాడుతూ, బీజేపీ కేవలం తన గురించే ఆలోచిస్తుందని విమర్శించారు. అందువల్లే తమ దారి తాము చూసుకుంటున్నామని వ్యాఖ్యానించారు. రాబోయే ఎన్నికల్లో ఏ పక్షానికి పూర్తి మెజారిటీ రాబోదనీ, హంగ్ ఏర్పడటం ఖాయమని జోస్యం చెప్పారు. ఇది ఇలా ఉంచితే, ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో బీజేపీని మళ్లీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు, మోడీని మళ్లీ ప్రధానిని చేసేందుకు కార్య కర్తలంతా కృషి చేయాలని నితిన్ గడ్కరీ పిలుపు ఇచ్చిన సంగతి తెలిసిందే.

గుజరాత్ అల్లర్ల కేసులో దోషులకు సుప్రీం బెయిలు

తీర్పుపై చర్చించాలన్న సర్వోన్నత న్యాయస్థానం



న్యూఢిల్లీ : గుజరాత్‌లో 2002లో జరిగిన అల్లర్లకు సంబంధించిన నరోడా పటియా ఊచకోత కేసులోని నలుగురు దోషులకు సుప్రీం కోర్టు బెయిలు మంజూరు చేసింది. కోర్టు ఈ నలుగురి శిక్షలపై సందేహం వ్యక్తం చేసింది. తీర్పుపై చర్చించాల్సిన అవసరం ఉందని పేర్కొంది. ఉమేశ్‌భాయ్ భర్వాద్, రాజ్‌కుమార్, హర్షద్, ప్రకాశ్‌భాయ్ రాథోడ్ అనే నలుగురికి గుజరాత్ హైకోర్టు పదేళ్ల జైలు శిక్షను విధించింది. కాగా, తాజాగా జస్టిస్ ఏఎం ఖాన్‌విల్కర్ నేతృత్వంలోని సుప్రీం కోర్టు ధర్మాసనం వారికి బెయిలు మంజూరు చేసింది. శిక్షకు సంబంధించిన తీర్పును చర్చించాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించింది. ట్రయల్ కోర్టు 29 మంది నిందితుల్లో 12 మందిని దోషులుగా తేల్చి శిక్ష విధించగా ఆ తీర్పును గత ఏడాది ఏప్రిల్ 20న గుజరాత్ హైకోర్టు సమర్థించింది. మరి 17 మందిని నిర్దోషులుగా విడుదల చేసింది. నిర్దోషుల్లో భారతీయ జనతా పార్టీ మాజీ మంత్రి మాయా కొద్నానీ కూడా ఉన్నారు. 2002 ఫిబ్రవరి 28న అహ్మదాబాద్‌లోని నరోడా పటియా ప్రాంతంలో జరిగిన ఊచకోతలో 97 మంది ప్రాణాలు కోల్పోయారు. వారిలో ఎక్కువ మైనారిటీ వర్గానికి చెందిన వారు. గోద్రాలో సబర్మతి ఎక్స్‌ప్రెస్‌ను దహనం చేసిన మరుసటి రోజు నరోడో పటియాలో అలర్లు చెలరేగాయి.

రిపబ్లిక్ డే పరేడ్‌లో ఈసారి సీఐఎస్ఎఫ్ లేనట్టే



న్యూఢిల్లీ : సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్ (సీఐఎస్ఎఫ్) ఈసారి గణతంత్ర దినోత్సవ వేడుకల పరేడ్‌లో పాల్గొనే అవకాశం చేజార్చుకుంది. సీఐఎస్ఎఫ్ ఈ ఏడాది యాభై వసంతాలు పూర్తి చేసుకోగా, ఇటు పరేడ్‌లో చోటు దక్కలేదు. రాజ్‌పథ్‌లో నిర్వహించే రిపబ్లిక్ డే పరేడ్‌లో పాల్గొనేందుకు రక్షణ మంత్రిత్వశాఖను సంప్రదించడం ఆలస్యం కావడంతో ఈసారి సీఐఎస్ఎఫ్ అవకాశాన్ని కోల్పోయింది. దీనిపై హోమ్, రక్షణ శాఖల మధ్య వివాదం తలెత్తింది. పరేడ్‌లో కేవలం మూడు పారా మిలిటరీ బలగాలకు అవకాశం ఉంటుందని, ఈ ఏడాది ఢిల్లీ పోలీసులు, అసోం రైఫిల్స్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ పాల్గొంటున్నాయని రక్షణ శాఖ వెల్లడించింది. ఈ ఒక్కసారికి నాలుగు ఫోర్స్‌లకు అవకాశం ఇవ్వాలని, సీఐఎస్ఎఫ్‌ను కూడా అనుమతించాలని హోమ్ శాఖ రక్షణ శాఖను కోరుతోంది. పరేడ్‌లో పాల్గొనేందుకు అందరికీ అవకాశం వచ్చేందుకు ఏటా పారా మిలిటరీ ఫోర్స్‌లను మారుస్తుంటారు. 2017లో సీఐఎస్ఎఫ్‌కు అవకాశం దక్కింది. అప్పుడు దానికి మార్చ్ చేసిన ఉత్తమ బృందంగా పేరు లభించింది. పరేడ్‌లో సీఐఎస్ఎఫ్‌కు అవకాశం ఇవ్వాలని రక్షణ శాఖకు లేఖ రాశామని, కానీ దానికి నెల తరువాత రక్షణ శాఖ సమాధానం ఇచ్చిందని హోమ్ శాఖ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. 'సీఐఎస్ఎఫ్‌కు ఇది గోల్డెన్ జూబ్లీ సంవత్సరం అని తెలుసు కదా ! వారు ఇంకా ముందే సంప్రదించాల్సింది' అని రక్షణ శాఖ సీఐఎస్ఎఫ్‌ను నిందిస్తోంది. పరేడ్‌కు సంబంధించిన వ్యవహారాలు రక్షణ శాఖ పర్యవేక్షిస్తుంది. ఈ గణతంత్ర దినోత్సవం రోజున సైన్యం, నావికాదళం, వాయు సేన, పారా మిలిటరీ, విశ్రాంత సైనికులు సహా 17 బృందాలు కవాతులో పాల్గొననున్నాయి. బీఎస్ఎఫ్ ఒంటెల బృందం, క్యామెల్-మౌంటెడ్ బ్యాండ్, పూర్తి మహిళల బృందం పాల్గొననున్నాయి.

కోటా కోసం 16 వేల సీట్ల పెంపు



న్యూఢిల్లీ : అగ్ర వర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా కోటా అమలు కోసం ఢిల్లీ యూనివర్సిటీ కసరత్తు చేపట్టింది. ఈబీసీ కోటాను వర్తింపచేసేందుకు 2019-20 విద్యా సంవత్సరంలో వివిధ కోర్సుల్లో అదనంగా 16 వేల సీట్లను చేర్చాలని ఢిల్లీ యూనివర్సిటీ నిర్ణయించింది. ఆర్థికంగా వెనుకబడిన అగ్ర వర్ణ పేదలకు 10 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు మొత్తం సీట్లలో 25 శాతం పెరుగుదల ఉండాలని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ స్పష్టం చేసింది. కాగా, ఢిల్లీ యూనివర్సిటీలో ప్రస్తుతం గ్రాడ్యుయేట్ అడ్మిషన్లు 56 వేలు కాగా, పీజీ అడ్మిషన్ల కింద 9500 సీట్లు అందుబాటులో ఉన్నాయి. పది శాతం కోటాను ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే ప్రారంభించాలని మానవ వనరుల మంత్రిత్వశాఖ నిర్దేశించడంతో ఆయా విద్యా సంస్థలు మౌలిక వసతులను మెరుగుపరచకుండానే సీట్ల సంఖ్యను పెంచాల్సిన పరిస్థితి ఎదురవుతోంది. ఇక ఐఐటీ ఢిల్లీ, జేఎన్‌యూ ఇప్పటికే తమ సీట్ల సంఖ్యను వరుసగా 590, 346 సీట్లకు పెంచాయి. ఈ విద్యా సంస్థల్లో హాస్టల్ వసతి పరిమితంగా ఉండడంతో పెరిగే విద్యార్థులకు వసతి కల్పించడంపై ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. దేశవ్యాప్తంగా ఉన్నత విద్యా సంస్థల్లో ఈ విద్యా సంవత్సరం నుంచే జనరల్ కేటగరీలో అగ్ర వర్ణ పేదలకు పది శాతం రిజర్వేషన్‌ను అమలు చేస్తామని హెచ్‌ఆర్‌డీ మంత్రిత్వశాఖ గత వారం ప్రకటించిన సంగతి తెలిసిందే.

ప్రధానిని ఫాలో అవుతున్న పట్నాయక్



భువనేశ్వర్ : రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సత్తా చాటేందుకు పాలక బిజూ జనతా దళ్ చీఫ్, ఒడిషా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ పావులు కదుపుతున్నారు. భారతీయ జనతా పార్టీ, కాంగ్రెస్‌లకు సమ దూరం పాటిస్తామని ఇప్పటికే ప్రకటించిన పట్నాయక్ ఆ దిశగా ప్రచార పర్వాన్ని పరుగులెత్తించేందుకు సన్నద్ధమయ్యారు. ప్రధాని నరేంద్ర మోడీ ఇటీవల ఒడిషాలో ర్యాలీలు నిర్వహించిన ప్రాంతాలు అన్నింటిలో భారీ బహిరంగ సభలకు ఒడిషా సీఎం శ్రీకారం చుట్టారు. గత ఏడాది డిసెంబర్ 24 నుంచి జనవరి 15 మధ్య ప్రధాని మోడీ ఒడిషాలోని ఖుర్దా, బరిపద, బొలన్‌గిర్‌లలో భారీ ర్యాలీలను ఉద్దేశించి ప్రసంగించగా, ఇప్పుడు ఆయా ప్రాంతాల్లో భారీ సభలకు హాజరు కావాలని నవీన్ పట్నాయక్ నిర్ణయించారు. గత ఏడాది సెప్టెంబర్‌లో ప్రధాని మోడీ పశ్చిమ ఒడిషాలోని జర్సు గుడలో బహిరంగ సభలో పాల్గొనగా గురువారం అదే ప్రాంతంలో నవీన్ పట్నాయక్ భారీ బహిరంగ సభలో పాల్గొంటారని బీజేడీ సీనియర్ నేత వెల్లడించారు. ఇక బొలన్‌గిరిలో గురువారం జరిగే బహిరంగ సభకు సీఎం హాజరు కానున్నారు. మరో వైపు భువనేశ్వర్‌కు కొద్ది దూరంలోనే ఉన్నా ఖుర్దాలోనూ త్వరలో సీఎం బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు పార్టీ శ్రేణులు సన్నాహాలు చేస్తున్నాయి. ఒడిషాలో మెరుగైన విజయాలు సాధించేందుకు ఉవ్విళ్లూరు తున్న బీజేపీకి చెక్ పెట్టేందుకే సీఎం నవీన్ పట్నాయక్ ఈ తరహా వ్యూహంతో ముందుకు వెళుతున్నారని బీజేడీ వర్గాలు పేర్కొన్నాయి.

వచ్చే నెలలో రజనీ కూతురు సౌందర్య పెళ్లి



చెన్నై : రజనీకాంత్ కూతురు సౌందర్య వివాహం 2010లో అశ్విన్ అనే వ్యాపార వేత్తతో జరిగింది. ఒక కుమారుడు కలిగిన తరువాత ఈ ఇద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. దాంతో 2017లో ఇద్దరూ విడాకులు తీసుకున్నారు. ఆ తరు వాత కొంత కాలానికి విషగన్ వనగ మూడితో ఇరు కుటుంబాల పెద్దల సమక్షంలో సౌందర్యకి నిశ్చితార్థం జరిగింది. ఓ ఫార్మా కంపెనీ యజమాని అయిన విషగన్ కొన్ని తమిళ చిత్రాల్లోనూ నటించాడు. ఫిబ్రవరి 11న చెన్నైలోని ఒక ఫైవ్ స్టార్ హోటల్‌లో వీరి వివాహం జరగనున్నది. మెహెందీ, సంగీత్ కార్యక్రమాలను కలుపుకుని ఇది మూడు రోజుల పాటు జరిగే వివాహ వేడుక అని తెలుస్తోంది. పలువురు సినీ ప్రముఖులు ఈ వేడుకకు హాజరు కానున్నట్టు సమాచారం.

ముస్లిం భర్త ఆస్తిపై భార్యకు హక్కు ఉండదు

హిందూ - ముస్లిం వివాహాలపై కీలక తీర్పు ఇచ్చిన సుప్రీం కోర్టు

- కానీ భరణం పొందవచ్చు
- కుమారుడు తండ్రి ఆస్తికి వారసుడవుతాడు

న్యూఢిల్లీ : ఓ మతాంతర వివాహం విషయంలో సుప్రీం కోర్టు కీలక తీర్పు వెలువరించింది. హిందూ- ముస్లిం వివాహ బంధంలో అమ్మాయికి భర్త ఆస్తిపై ఎలాంటి హక్కూ ఉండదని జస్టిస్ ఎన్వీ రమణ, జస్టిస్ శాంతనగౌడర్‌తో కూడిన ధర్మాసనం వ్యాఖ్యానించింది. అయితే, ఆమె భరణం పొందేందుకు మాత్రం అర్హురాలని తెలిపింది. ఈ దంపతులకు పుట్టిన కుమారుడికి తండ్రి ఆస్తిపై అందరిలా పూర్తి హక్కులు ఉంటాయని పేర్కొంది. ఈ కేసులో కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును అత్యున్నత ధర్మాసనం సమర్థించింది. కేరళకు చెందిన ఇలియాజ్ అనే వ్యక్తి ఓ హిందూ మహిళను వివాహం చేసుకున్నారు. వీరికి షంషుద్దీన్ అనే కుమారుడు ఉన్నాడు. తండ్రి చనిపోవడంతో అత్త ఇంటివారు వీరిని పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో షంషుద్దీన్ కేరళ హైకోర్టును ఆశ్రయించారు. తన తండ్రి ఆస్తిని తమకు ఇప్పించాలని కోరారు. ఈ కేసును విచారించిన హైకోర్టు తల్లికి ఆస్తిపై ఎలాంటి హక్కూ లేకపోయినా భరణం పొందవచ్చని తెలిపింది. సాధారణ పెళ్లిలాగానే ఇలాంటి అరుదైన మతాంతర వివాహాల ద్వారా జన్మించిన పిల్లలకు కూడా తండ్రి ఆస్తిపై సంపూర్ణ హక్కులు ఉంటాయని స్పష్టం చేసింది. దీంతో ఇలియాజ్ తండ్రి తరఫు బంధువులు సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఇలియాజ్ భార్య హిందువు కాబట్టి ఆస్తి దక్కదని వాదించారు. వీరి వాదనలను తిరస్కరించిన ధర్మాసనం కేరళ హైకోర్టు ఇచ్చిన తీర్పును సమర్థించింది.

మాకు మంత్రి పదవులు ఇస్తారా.. చస్తారా?

సీఎం కమల్‌నాథ్‌కు బీఎస్పీ హెచ్చరిక



భోపాల్ : మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్న బహుజన్ సమాజ్ పార్టీ ముఖ్యమంత్రి కమల్‌నాథ్‌ను బెదరిస్తోంది. తమ ఇద్దరు ఎమ్మెల్యేలకు మంత్రి పదవులు ఇవ్వకుంటే కర్నాటక వంటి పరిస్థితులు ఎదు ర్కోవాల్సి వస్తుందని హెచ్చరించింది. కర్నాటకలోని ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు కాంగ్రెస్- జేడీఎస్ ప్రభుత్వానికి మద్దతు ఉపసంహరించుకున్న సంగతి తెలిసిందే. దీంతో హై డ్రామా నడిచింది. ఒకానొక దశలో ప్రభుత్వం కూలిపో యి భారతీయ జనతా పార్టీ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతోందన్న వార్తలు కూడా వచ్చాయి. అయితే, ఆ తరువాత పరిస్థితులు చక్కబడ్డాయి. తాజాగా మధ్య ప్రదేశ్ బీఎస్పీ ఎమ్మెల్యే రమాబాయి అహిర్వార్ మాట్లాడుతూ, బీఎస్పీ ఎమ్మెల్యేలు ఇద్దరికీ మంత్రి పదవులు ఇవ్వాల్సిందేనన్నారు. తమకు పదవులు ఇవ్వకుంటే మిగతా వారు కూడా ప్రభుత్వాన్ని వ్యతిరేకిస్తారని అన్నారు. అందరినీ సంతోషపెట్టాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ బలంగా ఉండాలని సీఎం కమల్‌నాథ్ కనుక కోరుకుంటే తొలుత తాము బలంగా ఉండాలని, అందు కోసం తమకు మంత్రి పదవులు ఇవ్వాలని రమాబాయి తేల్చిచెప్పారు. మంత్రి పదవులు ఇవ్వకుంటే కనుక కర్నాటక వంటి పరిస్థితిని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

అమిత్ షా ర్యాలీకి మళ్లీ మమత అడ్డంకులు

- హెలికాప్టర్ దిగేందుకు ఆలస్యంగా అనుమతులు
- పునర్నిర్మాణ పనులే కారణమంటున్న అధికారులు
- ఉద్దేశపూర్వకంగానే అడ్డంకులంటున్న కమలనాథులు
- మమతపై భగ్గుమంటున్న బిజెపి నాయకులు
- ర్యాలీలు, రథయాత్రలపై దీదీ సర్కార్ నిషేధాలు



కోల్‌కతా : పశ్చిమ బెంగాల్‌లో భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా ర్యాలీకి ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ప్రభుత్వం నుంచి మరోసారి అడ్డంకులు ఎదురయ్యాయి. ఆ రాష్ట్రంలోని మాల్దాలో మంగళవారం భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా పర్యటించాల్సి ఉండగా ఆయన హెలికాప్టర్ అక్కడి విమానాశ్రయంలో దిగేందుకు మొదట అనుమతి నిరాకరించిన ఆ జిల్లా అధికారులు ఆ తరువాత అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. దీంతో మంగళవారం ఆయన ర్యాలీలో పాల్గొని ప్రసంగించారు. అయితే, బుధవారం అమిత్ షా ఝాడ్‌గ్రామ్ జిల్లాలో పర్యటించాల్సి ఉండగా మరోసారి అదే సీన్ రిపీట్ అయింది. ఆయన హెలికాప్టర్ దిగేందుకు అధికారులు అనుమతి నిరాకరించారు. దీంతో ఆయన మంగళవారం రాత్రి ఢిల్లీకి వెళ్లినట్లు సమాచారం. మరో వైపు, బుధవారం ఆయన హెలికాప్టర్ దిగేందుకు అధికారులు ఆలస్యంగా అనుమతి ఇచ్చారు. టీఎంసీ తీరుపై బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఝాడ్‌గ్రామ్‌లో అమిత్ షా ర్యాలీ నిర్వహించాల్సి ఉండగా మమతా బెనర్జీ మరోసారి అడ్డంకులు సృష్టించారు అని బిజెపి కార్యదర్శి కైలాశ్ విజయ్‌వార్గియా ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయన హెలికాప్టర్ ల్యాండ్ అయ్యేందుకు అనుమతి ఇవ్వాలని తమ పార్టీ కోరిందని, కానీ ఇందుకు అధికారులు నిరాకరించారని ఆ జిల్లా బిజెపి నేత తుషర్ కె. ఘోష్ తెలిపారు. మంగళవారం రాత్రి వరకు ఎదురుచూసినా తమకు నిరాశే ఎదురైందని అన్నారు. ర్యాలీ కోసం మాత్రమే అనుమతి లభించిందని తెలిపారు. ముందుగా నిర్ణయించుకున్న షెడ్యూల్ ప్రకారం అమిత్ షా హెలికాప్టర్ బుధవారం ఉదయమే ఝాడ్‌గ్రామ్‌లో దిగాల్సి ఉంది. ఈ ర్యాలీలో కేంద్ర మంత్రి స్మృతీ ఇరానీ కూడా పాల్గొనే అవకాశం ఉందని భాజపా నేతలు తెలిపారు. కాగా, మంగళవారం మాల్దాలో అమిత్ షా ర్యాలీ నిర్వహించిన విషయం తెలిసిందే. ఆయన హెలికాప్టర్ అక్కడి విమానాశ్రయంలో దిగేందుకు సోమవారం కూడా ఆ జిల్లా అధికారులు అనుమతి నిరాకరించారు. విమానాశ్రయ పునర్నిర్మాణ పనులు జరుగుతున్నాయని, హెలికాప్టర్ దిగేందుకు వీలు కాదని చెప్పుకొచ్చారు. మళ్లీ తమ నిర్ణయంపై సోమవారం ఉదయం సంబంధిత అధికారులు వెనక్కి తగ్గి మాల్దాలోని హోటల్ గోల్డెన్ పార్క్ వద్ద ఉన్న మైదానంలో ఆయన హెలికాప్టర్ దిగవచ్చని సూచించారు. దీంతో అమిత్ షా పర్యటన కొనసాగింది. తమ రాష్ట్రంలో బిజెపి ర్యాలీలు, రథయాత్రలు జరగకుండా ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అడ్డంకులు సృష్టిస్తున్నారని బిజెపి నేతలు విమర్శిస్తున్నారు.

ఫ్యాంటు బదులు చీర కట్టుకోవచ్చుగా

యాంకర్‌కి బీజేపీ నేత, నటి మౌషుమీ హితవు



సూరత్ : ఇటీవలే భారతీయ జనతా పార్టీలో చేరిన సీనియర్ నటి మౌషుమి చటర్జీ ఓ మహిళా యాంకర్‌కు షాక్ ఇచ్చా రు. సూరత్‌లోని నిర్వహించిన కార్యక్ర మానికి ఓ మహిళా యాంకర్ ప్యాంటు ధరించి వచ్చి చటర్జీని అందరికీ పరిచయం చేశారు. ఆమె ఇచ్చిన మైక్‌ను తీసుకున్న చటర్జీ ఒకసారి యాంకర్‌ను ఎగాదిగా చూసి విచారం వ్యక్తం చేశారు. 'చూడమ్మాయి.. నువ్వు ధరించిన దుస్తులు ఏమంత బాగోలేవు. వీటి కంటే నువ్వు చీరనో, కుర్తా- చుడీదారో ధరించడం మంచిది' అని చెప్పడంతో యాంకర్ బిత్తరపోయింది. ఆ తరువాత మళ్లీ చటర్జీ మాట్లాడుతూ, ఇంకోలా అనుకోవద్దని, ఓ తల్లిలా చెప్పానని పేర్కొన్నారు. చటర్జీ మాటలతో కొంత అసహానికి గురైన యాంకర్ ఆ తరువాత కార్యక్రమాన్ని నిర్వహించేందుకు నిరాకరించింది.

సూర్య స్పోర్ట్స్

మరో మైలురాయి చేరుకున్న ధావన్

నేపియర్ : టీమిండియా క్రికెటర్ శిఖర్ ధావన్ వన్డే కెరీర్ మరో కీలక మైలురాయిని చేరుకున్నాడు. దీంతో దిగ్గజాల సరసన చోటు దక్కించుకున్నాడు. అతి తక్కువ వన్డే ఇన్నింగ్స్‌ల్లో 5000 పరుగుల మైలురాయిని చేరుకున్న టీమిండియా రెండో క్రికెటర్‌గా నిలిచాడు. కివీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఆది నుంచి దూకుడుగా ఆడిన గబ్బర్ తన కెరీర్ కీలక్ మైలురాయిని చేరుకోవడం విశేషం. అతి కొద్ది ఇన్నింగ్స్‌లో ఐదు వేల పరుగుల మైలురాయిని చేరుకున్న వారిలో దక్షిణాఫ్రికా ఆటగాడు హషీమ్ ఆమ్లా (101 ఇన్నింగ్స్) తొలి స్థానంలో ఉన్నాడు. తరువాత ఈ ఘనతను 114 ఇన్నింగ్స్‌లోనే విండీస్ లెజెండరీ క్రికెటర్ వివ్ రిచర్డ్స్, టీమిండియా సారథి విరాట్ కోహ్లీ సాధించారు. ఇక శిఖర్ ధావన్ కూడా 118 ఇన్నింగ్స్‌లో ఐదు వేల పరుగులు మైలు రాయిని చేరుకున్నాడు. దీంతో క్రికెట్ దిగ్గజం బ్రియాన్ లారా రికార్డును ధావన్ సమం చేశాడు. ధావన్ తరువాతి స్థానంలో కివీస్ కెప్టెన్ కేన్ విలియమ్‌సన్ (119 ఇన్నింగ్స్), విండీస్ మాజీ ఓపెనర్ గార్డన్ గ్రీనిడ్జ్ (121 ఇన్నింగ్స్), దక్షిణాఫ్రికా మాజీ క్రికెటర్ ఏబీ డివిలియర్స్ (124 ఇన్నింగ్స్) ఉన్నారు.



తొలి వన్డేలో న్యూజిలాండ్‌పై

భారత్ ఘనవిజయం

- న్యూజిలాండ్‌లో బోణీ కొట్టిన టీమిండియా
- కివీస్ చిత్తు
- 157 పరుగులకు ఆలౌట్ అయిన న్యూజిలాండ్
- 4 వికెట్లు కూల్చిన కుల్దీప్ యాదవ్
- 75 పరుగులతో నాటౌట్‌గా నిలిచిన ధావన్



నేపియర్ : న్యూజిలాండ్ టూర్‌ను టీమిండియా ఘనంగా ప్రారంభించింది. ఐదు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా నేపియర్‌లో బుధవారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో కివీస్‌ను కోహ్లీ సేన చిత్తు చేసింది. న్యూజిలాండ్ నిర్దేశించిన 156 పరుగుల లక్ష్యాన్ని మరి 14.5 ఓవర్లు ఉండగానే టీమిండియా ఛేదించింది. అంతకు ముందు టాస్ గెలిచిన న్యూజిలాండ్ బ్యాటింగ్ ఎంచుకుంది. అయితే, టీమిండియా పేసర్ మహ్మద్ షమీ ధాటికి 18 పరుగులకే కివీస్ ఓపెనర్లు ఇద్దరూ పెవిలియన్ చేరారు. ఆ తరువాత స్పిన్నర్ యుజువేంద్ర చాహల్ దెబ్బకు మరి రెండు వికెట్లు నేలకూలాయి. దీనితో 76 పరుగులకే కివీస్ టాప్ ఆర్డర్ కుప్పకూలింది. వన్ డౌన్‌లో వచ్చిన విలియమ్‌సన్ మాత్రం ఒంటరి పోరాటం (64 పరుగులు) చేసి స్కోరు బోర్డును కొంచెం ముందుకు కదిలించాడు. జట్టులో మరెవరూ భారత బౌలర్ల ముందు నిలబడలేక పోయారు. ఈ నేపథ్యంలో కేవలం 38 ఓవర్లలో 157 పరుగుల స్కోర్‌కు కివీస్ ఆలౌట్ అయింది. కివీస్ బ్యాట్స్‌మన్‌లలో మార్టిన్ గుప్టిల్ 5, థామస్ మన్రో 8, కేన్ విలియమ్‌సన్ 64, రాస్ టేలర్ 24, టామ్ లాథమ్ 11, నికోల్స్ 12, శాంట్నర్ 14, బ్రేస్‌వెల్ 7, సోథీ 9, ఫెర్యూసన్ డకౌట్, బౌల్ట్ 1 పరుగు చేశారు. సౌథీ నాటౌట్‌గా నిలిచాడు. భారత బౌలర్లలో కుల్దీప్ యాదవ్ 4, షమీ 3, చాహల్ 2 వికెట్లు తీయగా, కేదార్ జాధవ్ ఒక వికెట్ సాధించాడు. అనంతరం 158 పరుగుల విజయ లక్ష్యంతో టీమిండియా బ్యాటింగ్ ప్రారంభించింది. డ్యాషింగ్ బ్యాట్స్‌మన్ రోహిత్ శర్మ మరోసారి నిరాశపరిచాడు. 11 పరుగుల వ్యక్తిగత స్కోరు వద్ద బ్రేస్‌వెల్ బౌలింగ్‌లో గుప్టిల్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన కోహ్లీ 45 పరుగులు చేసి ఫెర్యూసన్ బౌలింగ్‌లో కీపర్ లాథమ్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్ చేరాడు. మరో వైపు, ఓపెనర్ ధావన్ సమయోచితంగా ఆడుతూ 103 బంతుల్లో 6 ఫోర్ల సాయంతో 75 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. ఈ క్రమంలో వన్డేల్లో ధావన్ 26వ హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్నాడు. ధావన్‌కు తోడుగా మరో వికెట్ పడకుండా అంబటి రాయుడు 13 పరుగులతో నాటౌట్‌గా నిలబడ్డాడు. మరో వైపు భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు వెలుతురు కారణంగా కాసేపు ఆటకు అంతరాయం కలిగింది. దీంతో భారత్ విజయలక్ష్యాన్ని 49 ఓవర్లలో 156 పరుగులుగా నిర్ణయించారు. ఈ లక్ష్యాన్ని 34.5 ఓవర్లలో 2 వికెట్ల నష్టానికి భారత్ ఛేదించింది. 6 ఓవర్లలో 2 మెయిడెన్లు వేసి 19 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీసిన షమీ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికయ్యాడు.

బౌల్ట్ కూడా ధోని చెప్పినట్లే చేశాడు: న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించిన సంగతి తెలిసిందే. బౌలర్ల అద్భుత ప్రదర్శన, బ్యాట్స్‌మెన్ సమయోచిత ఇన్నింగ్స్‌తో ఐదు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌ను భారత్ గెలుపుతో ప్రారంభించింది. బౌలర్లు కుల్దీప్ యాదవ్ (4/39), మహ్మద్ షమీ (3/19), యుజువేంద్ర చాహల్ (2/43), కేదార్ జాదవ్ (1/17) చెలరేగి ఆతిథ్య జట్టును 157 పరుగుల స్కోర్‌కే ఆలౌట్ చేశారు. ఓపెనర్లు మార్టిన్ గుప్టిల్ (5), థామస్ మున్రో (8)లను వరుస ఓవర్లలో మహ్మద్ షమీ క్లీన్ బౌల్డ్ చేయగా కుల్దీప్ యాదవ్ ట్రెంట్ బౌల్ట్ వికెట్‌తో కివీస్ ఇన్నింగ్స్‌కు ముగింపు పలికాడు. అయితే, టెయిలెండర్ ట్రెంట్ బౌల్ట్‌కు కుల్దీప్ బౌలింగ్ చేస్తున్న క్రమంలో మిస్టర్ కూల్ ధోని 'అతడు గుడ్డిగా వెనుకకు వెళతాడు. నువ్వు గూగ్లీ వెయ్' అని సూచించాడు. ధోని చెప్పినట్లుగానే కుల్దీప్ బంతి సంధించగానే స్లిప్‌లో ఉన్న రోహిత్ శర్మకు క్యాచ్ ఇచ్చి బౌల్ట్ పెవిలియన్‌కు చేరాడు. కాగా ధోని.. కుల్దీప్‌తో జరిపిన సంభాషణకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ధోని చెప్పినట్లుగానే కుల్దీప్ బౌల్ చేశాడు. బౌల్ట్ కూడా ధోని చెప్పినట్లే చేశాడు. శర్మకు క్యాచ్ ఇచ్చాడు. ధోని మెదడు చాచా చౌదరీ కంటే కూడా చురుగ్గా పని చేస్తుంది అని అభిమానులు తమదైన శైలిలో కామెంట్లు చేస్తున్నారు.

సూర్యుడి ఎఫెక్ట్ : మ్యాచ్ నిలిపివేత

భారత్, న్యూజిలాండ్ మధ్య బుధవారం జరిగిన తొలి వన్డే మ్యాచ్‌లో మధ్యలో కొంత సేపు వాతావరణం సహకరించ లేదు. భోజన విరామం తరువాత మైదానంలోకి వచ్చిన భారత బ్యాట్స్‌మెన్ అస్తమిస్తున్న సూర్యుడి కిరణాలను తట్టుకోలేకపోయారు. సూర్యరశ్మి నేరుగా కళ్లకు తగులుతుండడతో ఆటగాళ్లు బంతులను ఎదుర్కోలేకపోయారు. దీనితో మ్యాచ్‌ను తాత్కాలికంగా నిలిపివేశారు. సూర్యుడి కారణంగా మ్యాచ్‌ను నిలిపివేయాల్సి రావడం క్రికెట్ చరిత్రలో ఇదే తొలిసారి కావచ్చని అంపైర్లు అంటున్నారు.

విరాట్‌కోహ్లీకి విశ్రాంతి

రోహిత్‌కు చివరి 2 వన్డేలు, టీ-20 పగ్గాలు




న్యూఢిల్లీ : న్యూజిలాండ్‌తో జరుగుతున్న ఐదు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా కెప్టెన్ విరాట్ కోహ్లీ తుది రెండు వన్డే మ్యాచ్‌లకు దూరం కానున్నాడు. అదే విధంగా టీ20 మ్యాచ్‌ల సీరీస్‌కు కోహ్లీ అందుబాటులో ఉండడని భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తెలిపింది. కోహ్లీ స్థానంలో వైస్ కెప్టెన్ రోహిత్ శర్మకు సారథ్య బాధ్యతలు అప్పగించినట్లు పేర్కొంది. 'గత కొన్ని నెలలుగా కోహ్లీపై పని ఒత్తిడి పెరిగింది. ప్రస్తుతం అతడికి విశ్రాంతి అవసరం. అదే విధంగా భారత్‌లో ఆస్ట్రేలియాతో జరిగే సీరీస్‌కు కోహ్లీ సన్నద్ధం కావాలి. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకుని సీనియర్ సెలక్షన్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది' అని బీసీసీఐ మీడియాకు వెల్లడించింది. ఈ నేపథ్యంలో హామిల్టన్, వెల్లింగ్‌టన్ వన్డే మ్యాచ్‌లతో పాటు ఫిబ్రవరి 6న మొదలయ్యే టీ20 సీరీస్‌కు కూడా రోహిత్ శర్మ సారథ్యం వహించనున్నాడు. ఇక నేపియర్‌లో జరిగిన తొలి వన్డేలో టీమిండియా 8 వికెట్ల తేడాతో గెలుపొందిన సంగతి తెలిసిందే.

ఇంత దృఢంగా జట్టును ఎప్పుడూ చూడలేదు: కోహ్లీ



నేపియర్ : అత్యంత వేగంగా వన్డేల్లో 100 వికెట్ల ఘనత అందుకున్న పేసర్ మహ్మద్ షమీని టీమిండియా సారథి విరాట్ కోహ్లీ ప్రశంసించాడు. అతడు ఇంతకుముందు ఎన్నడూ లేనంత దారుఢ్యంతో కనిపిస్తున్నాడని వెల్లడించాడు. న్యూజిలాండ్‌తో జరిగిన తొలి వన్డేలో షమి 19 పరుగులు ఇచ్చి 3 వికెట్లు తీశాడు. ప్రస్తుతం అద్భుత ప్రదర్శనలు చేస్తున్న షమీ గత ఏడాది యోయో పరీక్ష విఫలమైన సంగతి తెలిసిందే. దానితో పాటు గృహహింస కేసులతో మానసికంగా ఇబ్బంది పడ్డాడు. 'ప్రపంచంలోని ఏ జట్టునైనా కుప్పకూల్చగలమని బౌలింగ్ విభాగం విశ్వసిస్తోంది. తన సామర్థ్యం, ఫిట్‌నెస్‌పై షమీకి ఎంతో నమ్మకం ఉన్నది. అతడి కెరీర్‌లో ఇంతకు ముందు ఎన్నడూ లేనంత దారుఢ్యంతో కనిపిస్తున్నాడు. టెస్ట్ ఫామ్ వన్డే క్రికెట్‌లోకి పనికి వచ్చింది. ఈ మధ్యే ఆడిన మ్యాచుల్లో ఇది ఆకట్టుకున్న ప్రదర్శన. టాస్ ఓడినప్పుడు ప్రత్యర్థి స్కోరు 300 దాటుతుందని అనుకున్నా. ఇలాంటి వికెట్‌పై 157 పరుగులకే ఆలౌట్ చేయడం అద్భుతం. రెండో ఇన్నింగ్స్‌లో పిచ్ కాస్త మందకొడిగా ఉంది. తొలి ఇన్నింగ్స్‌లో మాత్రం స్పిన్నర్లు బ్యాట్స్‌మెన్‌కు చుక్కలు చూపించారు. మైదానంలో పరుగులు చేయడం కష్టంగా మార్చారు. శిఖర్ లయ అందుకున్నాడంటే ప్రమాదకరంగా మారతాడు. సూర్యుడి వల్ల మ్యాచ్ ఆగినప్పుడు అతడికి మ్యాచ్ ముగించాలని చెప్పా' అని కోహ్లీ అన్నాడు.

ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో సెరెనా ఓటమి



మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియన్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్ లో మరో సంచలనం నమోదైంది. అమెరికాకు చెందిన దిగ్గజ క్రీడాకారిణి సెరెనా విలియమ్స్ బుధవారం క్వార్టర్ ఫైనల్స్‌లో ఓటమి పాలైంది. టైటిల్ ఫేవరైట్‌గా బరిలోకి దిగిన సెరెనా చెక్ రిపబ్లిక్ క్రీడాకారిణి కరోలినా ప్లిస్కోవా చేతిలో ఓడిపోయింది. సెరెనాపై 4–6, 6–4, 5–7 తేడాతో ప్లిస్కోవా విజయం సాధించింది.

పాక్ క్రికెటర్ జాతి వివక్ష వ్యాఖ్యలు



దర్బన్ : పాకిస్తాన్ కెప్టెన్ సర్ఫరాజ్ అహ్మద్ మైదానంలో క్రీడా స్ఫూర్తి మరచి జాతి వివక్ష వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ క్రికెటర్‌నని, ఓ జట్టు కెప్టెన్ అనే సోయి లేకుండా దక్షిణాఫ్రికా ఆల్‌రౌండర్ ఆండిల్ పెహ్లువాకియా పట్ల అత్యంత దురుసుగా ప్రవర్తించి వివాదంలో చిక్కుకున్నాడు. ఐదు వన్డే మ్యాచ్‌ల సీరీస్‌లో భాగంగా మంగళవారం జరిగిన రెండో వన్డే మ్యాచ్‌లో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ పెహ్లువాకియా దాటికి 203 పరుగులకే కుప్పకూలింది. అనంతరం లక్ష్య ఛేదనకు దిగిన సఫారి జట్టు మళ్లీ పెహ్లువాకియా (69 నాటౌట్)నే ఆదుకొని విజయాన్ని అందించాడు. అయితే, సఫారీ ఇన్నింగ్స్ 37 ఓవర్‌లో పెహ్లువాకియా బ్యాటింగ్‌తో తీవ్ర అసహనానికి గురైన సర్ఫరాజ్ అహ్మద్ నోటికి పని చెబుతూ స్లెడ్జింగ్‌కు పాల్పడ్డాడు. పెహ్లువికియా బ్యాటింగ్ చేస్తుండగా వికెట్ల వెనుక ఉర్దూలో అత్యంత జుగుప్సాకరంగా కామెంట్ చేశాడు. 'ఏ నల్లోడా ! మీ అమ్మ ఎక్కడ కూర్చుంది. నీకు ఏం కావాలని ఆమెను ప్రార్థించమన్నావ్?' అంటూ ఒళ్లు మరచి మాట్లాడాడు. ఈ మాటలు స్టంప్స్ మైక్‌లో స్పష్టంగా రికార్డ్ కావడంతో ఈ వ్యవహారం వెలుగు చూసింది. ఈ తరహా వ్యాఖ్యలపై క్రీడా అభిమానులు మండిపడుతున్నారు. సర్ఫరాజ్‌పై ఐసీసీ కూడా కఠిన చర్యలు తీసుకునే అవకాశం ఉంది. ఇక ఈ మ్యాచ్‌లో దక్షిణాఫ్రికా 5 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది.

పాండ్యా, కే ఎల్ రాహుల్ విషయంలో నన్ను క్షమించండి: కరణ్ జోహార్



ముంబయి : ప్రముఖ బాలీవుడ్ దర్శక నిర్మాత కరణ్ జోహార్ కార్యక్రమం టీమిండియా యువ ఆటగాళ్లు హార్దిక్ పాండ్యా, కే ఎల్ రాహుల్‌లకు చిక్కులు తెచ్చిపెట్టిన సంగతి తెలిసిందే. కరణ్ జోహార్ కార్యక్రమం 'కాఫీ విత్ కరణ్'లో అమ్మాయిలపై క్రికెటర్లు ఇద్దరూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. దీనికి వారు భారీ మూల్యాన్నే చెల్లించుకున్నారు. బీసీసీఐ వారిద్దరినీ సస్పెండ్ చేసింది. మరో వైపు ఈ కేసును విచారించేందుకు ప్రత్యేక కమిటీని సుప్రీం కోర్టు నియమించింది. హార్దిక్ పాండ్యా అయితే కనీసం ఇంటి నుంచి బయటకు కూడా రావడం లేదు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై కరణ్ జోహార్ ఆవేదన వ్యక్తం చేశాడు. 'నా షోకు పాండ్యా, రాహుల్‌లను నేను ఆహ్వానించాను. కాబట్టి నా కార్యక్రమానికి సంబంధించి నేనే బాధ్యత వహించాలి. జరిగిన ఘటనతో నేను ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపాను. నా వల్ల వీరికి తీరని నష్టం జరిగిందని బాధ పడ్డాను. ఇప్పుడు పరిస్థితి చేయి దాటి పోయింది. నేను చెప్పే మాటను ఎవరు వింటారు? నన్ను క్షమించండి' అంటూ తన బాధను వ్యక్తీకరించాడు. మరో వైపు 'కాఫీ విత్ కరణ్' షో నిర్వాహకులు ఈ షోకు సంబంధించిన వీడియోలను వారి అఫీషియల్ వెబ్‌సైట్ నుంచి తొలగించారు.

ప్రియాంకా గాంధీ వచ్చేశారు



● యూపీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక గాంధీ ● జోరు పెంచిన కాంగ్రెస్ పార్టీ ● ప్రియాంకా గాంధీకి యూపీ బాధ్యతలు ● ప్రధాన కార్యదర్శిగా నియమించిన రాహుల్ ● వచ్చే నెల బాధ్యతల స్వీకరణ ● సింధియా, వేణుగోపాల్‌కూ పదవులు ● ప్రతి దశలో తోడుగా ఉంటా ● అభినందించిన భర్త రాబర్ట్ వాద్రా ● భారత రాజకీయాల్లో ఎంతగానో ఎదురు చూసిన ఘడియ వచ్చేసింది ● ప్రియాంక పొలిటికల్ ఎంట్రీపై ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకునే అవకాశం ఉంది ● 'ప్రియాంక' ఆగమనంపై ప్రశాంత్ కిషోర్

న్యూఢిల్లీ : సార్వత్రిక ఎన్నికలకు ముందు కాంగ్రెస్ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రియాంక గాంధీని ప్రత్యక్ష రాజకీయాల్లోకి తీసుకురావాలని నిర్ణయించింది. ప్రియాంక గాంధీని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా నియమించింది. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి పదవితో పాటు తూర్పు యూపీ ప్రచార ఇన్‌చార్జ్ బాధ్యతలను అప్పగించింది. కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక నియామకంతో హిందీ రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా స్టార్ క్యాంపెయినర్‌గా ఆమె సేవలను వాడుకోవాలని ఆ పార్టీ యోచిస్తోంది. ప్రధాని నరేంద్ర మోడీని రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దీటుగా ఎదుర్కొనే క్రమంలో ప్రియాంకను తెరపైకి తీసుకువచ్చింది. ఇక ఉత్తర ప్రదేశ్ తూర్పు ఇన్‌చార్జిగా ఫిబ్రవరి మొదటి వారం నుంచి ప్రియాంక గాంధీ బాధ్యతలు చేపడతారని ఏఐసీసీ వర్గాలు తెలియజేశాయి. కాగా, ప్రియాంకను పార్టీ ప్రధాన కార్యదర్శిగా పార్టీ చీఫ్ రాహుల్ గాంధీ నియమించారని ఏఐసీసీ వర్గాలు వెల్లడించాయి. ఇక జ్యోతిరాదిత్య సింధియాకు పశ్చిమ యూపీ బాధ్యతలు అప్పగించారు. గులాం నబీ ఆజాద్‌ను యూపీ ఇన్‌చార్జ్‌గా తప్పించి ఆయనకు హర్యానా బాధ్యతలు కట్టబెట్టారు. కేసీ వేణుగోపాల్‌ను ఏఐసీసీ సంస్థాగత వ్యవహారాల ప్రధాన కార్యదర్శిగా నియమించారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా జ్యోతిరాదిత్య సింధియాను నియమించారు. ఉత్తర ప్రదేశ్ పశ్చిమ ఇన్‌చార్జి బాధ్యతలను జ్యోతిరాదిత్య సింధియా తక్షణమే చేపడతారని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.

ప్రియాంకా గాంధీకి సీఎం కుమారస్వామి శుభాకాంక్షలు: ప్రియాంకా గాంధీ ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడాన్ని కర్నాటక ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి స్వాగతించారు. తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంకా గాంధీ నియుక్తురాలైన సందర్భంగా ఆమెకు సీఎం కుమారస్వామిశుభాకాంక్షలు తెలియజేశారు. 'ప్రియాంక నిర్ణయాన్ని స్వాగతిస్తున్నాను. యూపీలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శిగా ప్రియాంక గాంధీ కాంగ్రెస్ పార్టీలో సరికొత్త ఒరవడి సృష్టించాలని ఆకాంక్షిస్తున్నా' అని కుమారస్వామి ట్వీట్ చేశారు. కర్నాటక మాజీ సీఎం సిద్ధరామయ్య, డిప్యూటీ సీఎం జీ పరమేశ్వర కూడా ప్రియాంకా గాంధీకి శుభాకాంక్షలు తెలిపారు.

ప్రియాంక నియామకంపై ఎవరేమన్నారు?: ప్రియాంక గాంధీని ఉత్తర్ ప్రదేశ్ తూర్పు ప్రాంతం ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా నియమించడంపై కాంగ్రెస్ పార్టీలో సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగు పెట్టబోతున్న ఆమెకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి. ప్రియాంక నియామకంతో దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీకి పునర్వైభవం వస్తుందన్న ఆశాభావాన్ని సీనియర్ నాయకులు వ్యక్తం చేశారు. 'ఏఐసీసీ జనరల్ సెక్రటరీగా ప్రియాంక గాంధీని నియమించడాన్ని స్వాగతిస్తున్నాం. ప్రత్యక్ష రాజకీయాల్లోకి ఆమె ప్రవేశం పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపనుంది. భవిష్యత్‌లో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి ఉత్ప్రేరకంగా పని చేయనుంది' అని సీనియర్ నేత కపిల్ సిబల్ పేర్కొన్నారు. ప్రియాంక గాంధీ నియామకం పార్టీకి కొత్త ఉత్సాహం తీసుకువస్తుందన్న నమ్మకాన్ని మరో సీనియర్ నేత వీరప్ప మొయిలీ వ్యక్తం చేశారు. ప్రియాంక నియామకాన్ని కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీ చేసిన పెద్ద శస్త్రచికిత్సగా అభివర్ణించారు. 'ప్రియాంకకు బాధ్యతలు అప్పగించడం అత్యంత ముఖ్యమైన విషయం. ప్రియాంక ఎంట్రీ ప్రభావం ఉత్తర్ ప్రదేశ్‌కే పరిమితం కాదని మిగతా ప్రాంతాల్లోనూ ఉంటుంది' అని మోతిలాల్ వోరా అభిప్రాయపడ్డారు. ప్రియాంక నియామకాన్ని గేమ్ చేంజర్‌గా యూపీ పీసీసీ అధ్యక్షుడు పియూష్ మిశ్రా వర్ణించారు. 'ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ప్రియాంక గాంధీని ఎంతో కాలంగా కోరుతున్నాం. యూపీ ఈస్ట్ ఇన్‌చార్జిగా ఆమె నియామకం మాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చింది. పార్టీ శ్రేణులు పండగ చేసుకుంటున్నాయి' అని తెలిపారు. అమేథి, రాయబరేలి నియోజకవర్గాలను పర్యవేక్షిస్తున్న ప్రియాంక గాంధీకి పార్టీలోని కార్యకర్తలు అందరితో పరిచయాలు ఉన్నాయని రాజస్థాన్ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ తెలిపారు. విదేశాల నుంచి తిరిగి రాగానే ఫిబ్రవరి 1న ప్రియాంక బాధ్యతలు చేపడతారని రాజీవ్ శుక్లా వెల్లడించారు. కాగా, ప్రియాంక ప్రత్యక్ష రాజకీయ ప్రవేశంపై కాంగ్రెస్ కార్యకర్తలు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఇందిరా గాంధీ మళ్లీ వచ్చారంటూ పోస్టర్లు ప్రదర్శించారు.

ప్రతి దశలో తోడుగా ఉంటా: లోక్ సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో తూర్పు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా ప్రియాంక గాంధీని నియమించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తన భార్య గురించి రాబర్ట్ వాద్రా సోషల్ మీడియా ద్వారా స్పందించారు. 'నీ జీవితంలో ప్రతి దశలో నీకు తోడై ఉంటా. నీ కార్య నిర్వహణలో సాధ్యమైనంత గొప్పగా పని చేయి' అని ఫేస్‌బుక్‌లో పోస్ట్ చేశారు. మరో వైపు ప్రత్యక్ష రాజకీయాలలోకి వచ్చిన ప్రియాంకపై కాంగ్రెస్ నేతలు అభినందనల జల్లులు కురిపిస్తున్నారు. ప్రియాంక శక్తిమంతమైన నాయకురాలని, పార్టీ సిద్ధాంతాలను మరింత ముందుకు తీసుకువెళ్లగలరని రాహుల్ గాంధీ అన్నారు. రాజీవ్ శుక్లా మాట్లాడుతూ, ఫిబ్రవరి 1న విదేశాల నుంచి తిరిగి వచ్చిన తరువాత తనకు కేటాయించిన బాధ్యతలను ప్రియాంక చేపడతారని తెలిపారు.

భారత రాజకీయాల్లో ఎంతగానో ఎదురు చూసిన ఘడియ వచ్చేసింది: తూర్పు ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్‌గా ప్రియాంక గాంధీని నియమించడంపై ఎన్నికల వ్యూహకర్త, జేడీయూలో నంబర్ టూ అయిన ప్రశాంత్ కిషోర్ ట్విట్టర్ ద్వారా హర్షం వ్యక్తం చేశారు. రాజకీయంగా వ్యతిరేక కూటమిలో ఉన్నప్పటికీ ప్రియాంకకు అభినందనలు తెలియజేశారు. 'భారత రాజకీయాల్లో ఎంతగానో ఎదురు చూసిన ఘడియ చివరకు వచ్చేసింది. ప్రియాంక రాజకీయాల్లోకి వస్తున్న సమయం, ఆమె చేపట్టనున్న బాధ్యతలు, ఆమె స్థాయిపై ప్రజలు పెద్ద ఎత్తున చర్చించుకునే అవకాశం ఉంది. రాజకీయాల్లో ఎదిగేందుకు ఆమె నిర్ణయించుకున్నారు. కంగ్రాట్స్ ప్రియాంక గాంధీ' అంటూ ట్వీట్ చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ, బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్, పంజాబ్ ముఖ్యమంత్రి అమరీందర్ సింగ్ లకు గతంలో ఎన్నికల వ్యూహకర్తగా ప్రశాంత్ కిషోర్ పని చేసిన సంగతి తెలిసిందే. ప్రియాంక గురించి పీకే స్పందన ఆయన బాస్ నితీష్ కుమార్‌కు రుచించకపోవచ్చు. ఎందుకంటే గత ఏడాదే ఆర్జేడీ, కాంగ్రెస్‌లతో తెగతెంపులు చేసుకుని బీజేపీతో నితీష్ పొత్తు పెట్టుకున్నారు. మరో వైపు, ప్రియాంక బాధ్యతలు స్వీకరించనున్న తూర్పు ఉత్తర ప్రదేశ్‌లోనే మోడీ నియోజకవర్గం వారణాసి కూడా ఉంది. గతంలో ప్రియాంకతో కలసి ప్రశాంత్ కిషోర్ పని చేశారు. సమాజ్‌వాది పార్టీ చీఫ్ అఖిలేష్ యాదవ్‌తో పొత్తు విషయంలో ఇద్దరూ కలిసే వ్యూహాలను రచించారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·